జ్యోతి - ఏప్రిల్ - 1985



దర్శకత్వం: సి.వి.రాజేంద్రన్ నిర్మాతలు: కె.లక్ష్మీనారాయణ・కె.వి.రామారావు

LAKSHMI PUBS



సంపాదకుడు

రామయ్య

మేనేజింగ్ ఎడిటర్

గ్రంథపతి రామయ్య

సంపుటి 22　　8వ ఏప్రిల్　　సంచిక 3

అన్నా! ఇదీ వరస!


ఈ నెల నవలానుబంధం

పెళ్ళికి వెళ్ళి చూడు

వసుంధర

జ్యోతి : పి. బి. నెం.: 1824, హైదరాబాదు-20, ఫోన్ : 61180

ముఖచిత్రం : 'చిరంజీవి'లో చిరంజీవి



ఉత్తరాలు

మార్చి నెల జ్యోతిలో రాక్షసుడు సీరియల్ రక్తి కట్టింది. రైల్వే జంక్షన్ సీరియల్లో భవానీశంకర్ పెనుతుఫాన్‌లో పిల్లలను రక్షించేందుకు చేసే ప్రయత్నం చదువుతూంటే ఒళ్ళు గగుర్పాటు చెందుతుంది. రచయితకు ధన్యవాదాలు.

-వేదుల భీమ శంకర్,
విశాఖపట్టణం-5

మేటిరచయిత యండమూరి 'రాక్షసుడు' ఆసక్తికరంగా సాగుతోంది. భయపెట్టే రాత్రులు, చేతన కథలుకూడా చాలా బాగున్నాయ్.

ఎస్. కె. హుస్సేన్-తెనాలి

జయప్రద ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. యండమూరి రాక్షసుడు ఉత్కంఠ కలిగిస్తోంది. యర్రంశెట్టి శాయి రైల్వేజంక్షన్ సూపర్బ్. వయసువెల్లువ, చేతన కథలు కూడా బాగున్నాయ్.

S. H. N సాగర్, తెనాలి.

ఎమ్వీయల్ గారి 'తాగుడుమూతలు' సూపర్బ్. చదువుతూంటే పాఠకులకు మందుపుచ్చుకున్న అనుభూతి కలుగుతోంది. యర్రంశెట్టిశాయిగారి హాస్యము రాలజీ ఈ సంచికకే హైలైట్.

రఘు వాగ్దేవు, రాజు వాగ్దేవు
బొంబాయి-89

డిశెంబరునెల ఇచ్చిన ఆరుద్రగళ్ళనుడికట్టు వివరాలతో [illegible] పంపాను. కానీ బహుమతి ఏమీ [illegible].

రమేశ్, హైదరాబాద్.

బహుమతులు అందరికీ పంపడం జరిగింది ఇప్పటికీ అందక పోయినట్లయితే తెలియజేయండి.

—ఎడిటర్

మార్చిసంచికలోని 'ఒకే గూటిలో' బాగానే వుంది గానీ తెలుగులో వ్రాసే వాళ్ళు లేరనా కన్నడంలో నుంచి అనువదించారు? అనువాదాలు మన భారతీ సంస్కృతికి కాస్త దూరంగా ఉన్నట్లనిపిస్తోంది.

కొల్లిపల్లి ఈశ్వరావు

'ఒకే గూటిలో' నవల చాలాబాగుంది మన భాషనుంచే కాక ఇతర భాషల నుంచి కూడా ఇంత చక్కని నవలలందిస్తున్న మీకు నా అభినందనలు! కన్నడ నవల అయినా అది చదువుతూంటే మన మధ్యే జరుగుతున్నట్లనిపించింది,

వి. జనార్థన్, బి.హెచ్.ఇ.యల్,
హైద్రాబాద్.

'ఒకే గూటిలో' సరికొత్త కథను వెలికి తెచ్చింది. రచయిత ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌గారికి అనువాదకులు శర్వాణి గారికి హృదయ పూర్వక అభినందనలు

యర్రంశెట్టి శాయి,
సికింద్రాబాద్



తెలుగు జర్నలిజానికో విశిష్టతనూ, గౌరవాన్ని చేకూర్చిన ప్రముఖ పాత్రికేయులు శ్రీ నార్ల వెంకటేశ్వర్రావ్. ఆయన సంపాదకత్వంలో పదిహేడు సంవత్సరాల పాటు వెలువడిన ఆంధ్రప్రభ దినపత్రిక పాఠకులందరికీ ఆయన ఆత్మీయుడు.

ఆంధ్రజ్యోతి దినపత్రికను తీర్చిదిద్దిన గౌరవం కూడా శ్రీ నార్లకే దక్కుతుంది. మూఢ నమ్మకాలనూ, మూఢాచారాలను ఖచ్చితమయిన గొంతుతో విమర్శించిన అతి తక్కువ మందిలో శ్రీ నార్ల ఒకరు.

జ్యోతి మాసపత్రిక ఆవిష్కరణ సందర్భంలో శ్రీ నార్ల వెంకటేశ్వర్రావ్ జ్యోతి మొదటి సంచికను స్వీకరించారు. ఈ విధంగా 'జ్యోతి' మాసపత్రికకు కూడా ఆయన దగ్గర బంధువే. ఈ రోజు దినపత్రికలూ, రాజకీయ పత్రికలూ, జర్నలిస్టులూ శ్రీ నార్ల వెంకటేశ్వర్రావ్ నుంచి నేర్చుకోవలసింది ఎంతో ఉంది. నిర్భయంగా నిజాలు రాయటం, ప్రలోభాలకు లొంగక పోవటం- ప్రజలను మరింత అజ్ఞానంలోకీ, మూఢనమ్మకాల్లోకి నెట్టేవార్తలను ప్రచురించక పోవటం- ఇలా ఎన్నో -

తెలుగు దినపత్రికలలో సంపాదకీయాలు వ్రాయడంలో నార్లను మించిన దిట్ట మరొకరు లేరని చెప్పవచ్చు.

గొప్ప మేధావి, కవి, విమర్శకుడు, రచయిత అయిన శ్రీ నార్లకు జ్యోతి నీరాజనాలర్పిస్తోంది. శ్రీ నార్ల మృతి తెలుగు పత్రికా రంగానికే కాదు, తెలుగుతనానికే తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు జ్యోతి తీవ్ర సంతాపం తెలియజేస్తోంది.


మాట


ఎన్నికల్లో ఎవరి పార్టీకి వారు ప్రచారం చేసుకోవటం మంచిదే! అయితే ఆ సందర్భంలో విచక్షణా జ్ఞానాన్నీ, వివేకాన్ని పోగొట్టుకున్నట్లు ఉపన్యాసాలివ్వటం చాలా శోచనీయమయిన పరిస్థితి.
కేంద్రంలో ఉన్న పార్టీయే రాష్ట్రంలో కూడా ఉంటేనే రాష్ట్రానికి నిధులు సమకూరి, రాష్ట్రాభివృద్ధి జరుగుతుందంటూ శ్రీ రాజీవ్ గాంధీ వేదిక మీద ప్రజలను బ్లాక్‌మెయిల్ చేయటం-
కేంద్రం రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేస్తే వీధులలో రక్తపాతం జరుగుతుందని ఉన్మాదిలా సినిమా డైలాగ్స్ ధోరణిలో- హెచ్చరికలు చేయటం-


ఇదంతా చూస్తుంటే నవ్వాలో ఏడవాలో తెలీటం లేదు. తెల్లారిలేస్తే "ఒకే దేశం - ఒకే ప్రజ" అనే నినాదాన్ని టి.వి, రేడియో ఇతర ప్రచారంలోనూ ప్రభుత్వమే విరివిగా వాడుతోంది. బాధ్యతాయుతమయిన నాయకులకు 'దేశ ఐకమత్యత' అనే పదం మీద ఎంత అవగాహన, ఎంత గౌరవం ఉందో ఈ ఎన్నికల ప్రచారాలు చూస్తే అర్థమవుతుంది.
ఇది నిజంగా భారత ప్రజల దౌర్భాగ్య పరిస్థితి!

○ ○ ○


రాయలసీమ విమోచన సమితి కోర్కెలను ప్రభుత్వం అంగీకరించిందని శ్రీ ఎన్టీఆర్, కాదు ఎన్టీఆరే అంగీకరించారని సమితివారూ వాదించుకోవడం ఇప్పుడిక అనవసరం! ఎవరంగీకరించినా ఆ కోర్కెలన్నిటినీ సత్వరమే పరిష్కరించటం ప్రభుత్వ బాధ్యత!



15¢
ICE CREAM


BAR
1
BAR
2
BAR
3






Colean's



యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

"అతడి తల్లెవరో నాకు సరిగ్గా తెలీదు"

"సరిగ్గా- అంటే"

"వర్కింగ్ వుమెన్స్ హాస్టల్ నుంచి ఒక పసిగుడ్డు విసిరివేయబడ్డట్టు నాకు తెలుసు. ఆ చెత్తకుండీకి సరిగ్గా పైన ఉన్న గదిలో ఆ సంవత్సరం ఎవరున్నారో వాళ్ళ వివరాలు నా దగ్గరున్నాయి. అదొక్కటే ఆధారం. ఆ గదిలో ముగ్గురుండే-వారు. వాళ్ళు ఇప్పుడెక్కడున్నారో పట్టుకోవాలి. బహుశ వాళ్ళు పెళ్ళి చేసుకుని స్థిరపడి ఉండాలి జీవితంలో. అందులో ఒకరిద్దరు ఈపాటికే చచ్చిపోయినా ఆశ్చర్యపడనవసరం లేదు...."

"హార్డెను-?"

"ఆవిడ ఈ దేశంలో లేదనుకుంటాను"

"ఇంకొక చిక్కు కూడా ఉంది ఆ ముగ్గురిలో నిజంగా అతడి తల్లి వున్నా ఆవిద ఈ పరిస్థితుల్లో ఇతడిని కొడుకుగా వప్పుకుంటుందని నమ్మకం ఏమిటి? ఆమె ఇప్పుడు సుఖంగా సంసారం చేసుకుంటూ ఉండవచ్చు ఏ ఆడదైనా తన సంసారంలో కలతలు రావడానికి చూస్తూ చూస్తూ ఎందుకు అంగీకరిస్తుంది?"

"అది నా సమస్య కాదు.... అతడి సమస్య! మా అగ్రిమెంటు ప్రకారం అతడి తల్లిని అతడికి చూపించాలి. అంతే. దాంతో నా బాధ్యత తీరిపోతుంది." అన్నాడు జి.కే.

రామ్మూర్తి నవ్వేడు. "ఎంతో తెలివైనవాడు, ఎన్నో పెద్దపెద్ద సమస్యల్ని చిటికెలో పరిష్కరించగలవాడు, ఇంత చిన్న విషయం కోసం నీ దగ్గర పది సంవత్సరాలు పని చేసేడంటే, అతడికి తన తల్లి మీద చాలా ప్రేమ వుండి వుండాలి."

"అవును. ఇప్పుడు నా భయం అదే! ఇన్ని సంవత్సరాలు అతడిని ఇలా ఉపయోగించుకున్నాక ఇప్పుడు తెలీదంటే నిలువునా షూట్ చేసేస్తాడు."

"అంతవరకూ రాదులే. ఆ ముగ్గురు ఆడవాళ్ళ వివరాలూ ఇవ్వు. నేను వెతికిస్తాను"

"ఇంకెంతో టైమ్ లేదు. వారం, పది రోజులే వుంది"

"చాలు"

జి.కే. రామ్మూర్తి వైపు చూసాడు. అవును. చాలు. రామ్మూర్తి తాలూకు మనుష్యులు తల్చుకుంటే అఖాతంలో వున్నా వెతికి పట్టుకోగలరు.

జి.కే. మనసు తేలికైంది. ఇన్నేళ్ళుగా ఈ సమస్యని ఎలా పరిష్కరించాలా అని మథనపడుతూ వచ్చాడు. ఇప్పుడిక బాధ్యత అంతా రామ్మూర్తి మీద వదిలి నిశ్చింతగా వుండొచ్చు. ఒక వేళ అతడి తల్లిని కనుక్కోలేకపోయినా, అతడు ఆ విషయం గ్రహించి రెచ్చిపోకముందే అతడిని చంపే ఏర్పాట్లు కూడా రామ్మూర్తి చేయగలడు.

అదే సమయానికి రామ్మూర్తి కుర్చీ వెనక్కి వాలి, పైకప్పు కేసి చూస్తూ దీర్ఘంగా ఆలోచిస్తున్నాడు. రామ్మూర్తి అలా ఆలోచిస్తున్నాడంటే-

అతడి మనసులో ఏదో ఆలోచన అస్పష్టంగా కదలాడుతూంది అన్నమాట! అది నిశ్చయంగా దుష్టాలోచనే.


13

"ఒకమ్మాయిని ప్రేమిస్తే ఆ విషయం ఆమెకి ఎలా చెప్పాలి?"


వాణి పడిపడీ నవ్వింది. ఆ అమ్మాయి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అతడు ఉడుక్కుంటున్నట్టు "తెలియకపోతే చెప్పరాదా ఏమిటి?" అన్నాడు.

ఆమె అంది- "చాలా కాలం క్రితం రామ్మూర్తి గ్రూపు మన మనుషుల్ని నలుగుర్ని పట్టుకున్నారు గుర్తుందా. దానికి ప్రతిఫలంగా రామ్మూర్తి కూతురు శైలజ ఏదో పని మీద నీ దగ్గరికి వస్తే ఆమెని కిడ్నాప్ చేసినట్టు ప్రకటించావు."

ఎన్నికలముందు:-



-ఎన్నికల తర్వాత-



"అవును. శైలజ చాలా గొడవ చేసింది. ఆ కిడ్నాపింగు శాశ్వతం చేయమని..."

"నీకూ రామ్మూర్తికీ శిఖరాగ్ర సమావేశం జరిగింది! మన మనుష్యుల్ని వాళ్ళు వదిలితేనే, శైలజని మనం వదిలేసేట్టు ....-

"అవును. ఇప్పుడు అవన్నీ ఎందుకు?"

"జ్ఞాపకం తెచ్చుకో ఆ రోజుని! రామ్మూర్తికి బాగా తెలుసు. తన కూతుర్ని నువ్వేమీ చేయ(లే)వని. అయినా బింకంగా చర్చలు మొదలుపెట్టావు. మొత్తానికి బార్టర్ సిస్టమ్‌లోలా మన మనుష్యుల్ని తిరిగి వెనక్కి తెచ్చుకున్నాం-"

"అవును"

"మై డియర్ యంగ్ ఫెలో... ఆ క్షణం అంత డిప్లమాటిక్‌గా వ్యవహారం నిర్వహించినవాడివి, ఈరోజు ఇంత చిన్న విషయంలో ఎలా ముందుకు సాగాలా, ఎలా సంభాషణ కొనసాగించాలా అని ఆలోచిస్తావేమిటి?"

"అది వేరు. ఇది వేరు"

"కాదు. దానికన్నా ఇది చాలా చిన్నది. ప్రేమ గురించి చెప్పటమే కదా"

"ఏం చెయ్యను? ఉత్తరం వ్రాయనా?"

వాణి కళ్ళు పెద్దవి చేసి "అమ్మో నీకూ ఆలోచన్లు వస్తున్నాయే" అంది. "వ్రాయి. కానీ ఇచ్చే ముందు నాకొకసారి చూపించు.

అరగంటలో అతడు ఉత్తరం వ్రాయటం పూర్తి చేసి చూపించాడు. ఆమె చదవటం మొదలుపెట్టి మొదటి నాలుగు వాక్యాలు చదవగానే కొంగు నోట్లో పెట్టుకుని నవ్వు ఆపుకోలేక కష్టపడసాగింది. ఎర్రబడ్డ మొహంతో అతడు "తెలియకపోతే చెప్పరాదా ఏమిటి?" అన్నాడు. "ఆగాగు చదవటం పూర్తి చేయనీ" ఆమె అతడి నుంచి దూరంగా పరుగెత్తి చదవటం కొనసాగించింది. అందులో ఇలా ఉంది.

సుమతిగారికి,

నమస్తే. ఇది నేను వ్రాయు మొదటి ప్రేమలేఖ. తప్పులున్న క్షమించగలరు. నాకేం వ్రాయాలో తోచటం లేదు. మిమ్మల్ని చూసిన మొదటి క్షణంలోనే మీరంటే ఎంతో బావున్నారని అనిపించింది. పాయింట్ 38 రివాల్వర్‌లా ఉన్నారు. అది కూడా నిగనిగలాడుతుంది. నాకు చాలా ఇష్టం. నేను చాలా దూరం నుంచి కూడా పిస్టలు కాల్చగలను. నేను మొట్టమొదటిసారి నవ్వింది మీ దగ్గరే. మీరు నాతో ఉంటే ఇంకా నవ్వగలను. అన్నట్టు మీకు వంటొచ్చా. మనం వివాహం చేసుకుంటే వంటమనిషిని పెట్టుకుందాంలెండి. మీరు నా గురించి ఏమైనా తెలుసుకోదల్చుకుంటే వాణిని అడగండి. అన్నీ చెపుతుంది.

వాణి ఇక చదవలేక ఉత్తరం వదేసి మళ్ళీ నవ్వసాగింది. అతడు దగ్గరకి వెళ్ళి కోపంగా "ఎందుకు నవ్వుతున్నావు?" అని అరిచాడు. ఆమె నవ్వాపి, "బొంబాయిలో ఇరవై మంది స్మగ్లర్లని అరెస్టు చేయగానే బంగారం ధర ఎంత పెరిగింది? అని అడిగింది. అతడికి ఆమె ఆ ప్రశ్న ఎందుకు అడిగిందో అర్థం కాలేదు. "పన్నెండు శాతం" అన్నాడు.


"అండర్‌వరల్డ్ ద్వారా అరేబియా దేశాల్నుంచి గత సంవత్సరం మనకి స్మగుల్ అయిన ఎలక్ట్రానిక్ పరికరాలు విలువ ఎంత?"

"దాదాపు పన్నెండు కోట్లు."

వాణి నవ్వి "ఇన్ని విషయాలు తెలిసినవాడివి, ప్రేమ గురించి ఉత్తరం వ్రాయటమే తెలీదేమిటి నీకు!" అంది. అతడు బిక్కమొహం వేసి, "బావో లేదా" అన్నాడు. అంతలో ఏదో స్ఫురించినట్టు అతడే, "అన్నట్టు సింహం మొదటిసారి తన ప్రేమ గురించి ఎలా చెప్పాడు నీకు?" అని అడిగాడు.

అది సిగ్గో, మరేదైనా భావమో తెలీదు కానీ, ఆమె తల వంచుకుని, "ఇప్పుడవన్నీ ఎందుకులే" అంటూ అతడి ఉత్తరాన్ని తిరిగి చదవసాగింది-

ఎన్నికలముందు-




''అన్నట్టు మీకు వంటొచ్చా?... మీరు నా గురించి ఏమైనా తెలుసుకో దల్చుకుంటే వాణిని అడగండి. అన్నీ చెపుతుంది. అన్నట్టు మరో విషయం చెప్పటం మర్చిపోయాను. ఇంకో వారం రోజుల్లో మా అమ్మెవరో నాకు తెలుస్తుంది. తనెక్కడున్నా సరే తెచ్చేస్తాను. మీరూ నేనూ కలిసి మనం అయితే, దానికి మరో ఇద్దరు మన వాళ్ళు కలిస్తే, అమ్మతో కలిసి అయిదుగురం? చూసారా. ఇంత మంచి భవిష్యత్తు కోసమైనా మీరు నన్ను ప్రేమించాలి. అమ్మ కూడా చాలా మంచిది. ....'నీకు తెలియని అమ్మ గురించి మంచిదని నీకెలా తెలుసు' అని అడక్కండి. అమ్మలంతా మంచి వాళ్ళే అయి ఉంటారు. అవునా? నా కాంట్రాక్ట్ కూడా అయిపోవచ్చింది? మనం అప్పుడు ఈ ప్రపంచం నుంచి దూరంగా వెళ్ళిపోవచ్చు. అన్నట్టు మా ప్రపంచం గురించి మీకు తెలీదుకదూ. మా యీ మాఫియా ప్రపంచంలో మనిషి ఖరీదు ఒక బుల్లెట్టు. నా కాంట్రాక్టు అయిపోయాక మనం కట్టుకునే చిన్న ఇల్లు ఈ బుల్లెట్లకి దూరంగా ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఉంటాను మరి. నమస్తే. పి.యస్: మీకు ఒకవేళ ఈ ప్రేమ ఇష్టం లేకపోతే వెంటనే చెప్పకండి. ఒక వారం రోజులు ఆగండి. అప్పుడు నేను బాధపడితే ఓదార్చటానికి అమ్మ వుంటుంది.''

ఆమె చదవటం పూర్తి చేయగానే అతడు ఆత్రంగా "ఎలా వుంది? బావో లేదా!" నవ్వుతుందా?" అని ప్రశ్నల వర్షం కురిపించాడు."

ఆమె నెమ్మదిగా కళ్ళెత్తింది. అవి తడిగా ఉన్నాయి.

"ఈ లేఖ తాలూకు అందం గురించి కాదు. నిజాయితీ గురించి మాట్లాడతాను. నువ్వు అడిగావు జ్ఞాపకం వుందా సింహం తన ప్రేమ గురించి మొదటిసారి ఎలా చెప్పాడు అని. ఎవరు ప్రేమ గురించి చెప్పవలసివచ్చినా, అవతలి వాళ్ళని పొగడటం, అవతలి వారి నుంచి దూరంగా వుంటంవల్ల తను పడే బాధ-పీటినే వర్ణిస్తారు తప్ప ఇంత సిన్సియర్‌గా, ప్రాక్టికల్‌గా, భవిష్యత్తు గురించి ఆలోచించరు. ప్రేమలో ఇంత ప్రాక్టికాలిటీ వుందని ఇప్పుడే మొదటిసారి నాకు తెలి

-ఎన్నికల తర్వాత-



సింది. మన బలహీనతలూ, మన కోపతాపాలు, మన అల్టిమేట్ కోరికలూ అన్నీ నొక్కిపట్టి కేవలం మన మంచితనాన్నీ, నెమ్మది గుణాన్నీ ప్రకటించటమే ప్రేమ అనుకునేదాన్ని. వెళ్ళు! గో ఎహెడ్!! తీసుకువెళ్ళి ఈ ఉత్తరాన్ని ఆమెకివ్వు. సుమతి తప్పక ఒప్పుకుంటుందని నా వుద్దేశ్యం. ఒకవేళ ఆమె ఈ ఉత్తరంలోని నిజాయితీని అర్థం చేసుకోలేకపోతే, నేను ముందు నవ్వినట్టు నవ్వేస్తే- అలాటి అమ్మాయిని వదిలేయటం మంచిది. సుమతి అంత తెలివితక్కువగా నీ ప్రేమని నిరాకరిస్తుందని నేననుకోను. వెళ్ళు.

ం ం ం ం ం

ఆ సాయంత్రం అతడా వుత్తరాన్ని పట్టుకుని సుమతి వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. అతడి గుండె వేగంగా కొట్టుకోసాగింది. పిస్టల్ పట్టుకున్నప్పుడు, ప్రాణం పోయే పరిస్థితులు వచ్చినప్పుడు కూడా అతడు అంత టెన్షన్ అనుభవించలేదు.

సుమతికిదేం తెలీదు. మామూలుగా లోపలకు ఆహ్వానించింది. కేదారేశ్వరి కూడా వుంది. "ఏం బాబూ, ఎంతవరకూ వచ్చినయ్ నీ ఎలక్షన్ పన్లు" అని అడిగింది.

"బాగానే సాగుతున్నాయండీ" అన్నాడు.

సుమతి నవ్వుతూ, "చిన్న అసెంబ్లీ ఎలక్షన్లలోనే అభ్యర్థులు నియోజకవర్గం అంతా తిరుగుతారు కదా? మీవాడు దేశానికే నిలబడి, అసలీ పల్లె కదలటం లేదే. మిటి? ఎలక్షన్లు ఇంకెన్నో రోజులు కూడా లేవు. ఇలా అయితే అసలు డిపాజిట్టన్నా దక్కుతుందా" అని అడిగింది.

అతడు కూడా నవ్వుతూ, "మా అభ్యర్థి వెళ్ళనవసరం లేదు, జనమే ఇతడి దగ్గరకి వస్తారు. మీరే చూస్తారు కదా" అన్నాడు. ఈలోపులో ఏదో పని మీద కేదారేశ్వరి లోపలికి వెళ్ళింది. అతడి మొహంలో నవ్వు మాయమైంది. చెయ్యి జేబు దగ్గరికి వెళ్ళింది. వేళ్ళు వణకటం స్పష్టంగా తెలుస్తూంది. "నేను...." అన్నాడు. మళ్ళీ ఆగి, "నేనూ" అన్నాడు. ఆమె అతడి వైపు చూసింది. అతడి

పెదవులు సహకరించ లేదు. ఉత్తరం ఇచ్చేసి మౌనంగా వూరుకోవటమే మార్గ మనుకున్నాడు, వేళ్ళు కదులుతున్నాయి తప్ప జేబు దగ్గరికి వెళ్ళటం లేదు. అసలు తను తనేనా అన్న అనుమానం కలిగింది. రౌండు టేబిల్ కాన్ఫరెన్సుల్లూ, కారు ఛేసులూ గుర్తొచ్చాయి. ఇలా అయితే లాభం లేదు. అపమానం అనుకున్నాడు. చివరికి ఎలా అయితేనేం జేబులోంచి కాగితాన్ని బయటకు తీయగలిగాడు.

అంతలో బయట ఎవరో పిలిచిన చప్పుడయింది. ఆమె బయటకు తొంగి చూసి విప్పారిన మొహంతో "రా శేఖరం రా" అని, అతడి వైపు తిరిగి, నాకు వరసకి తమ్ముడవుతాడు. పక్కన పట్నంలో వుంటాడు. అప్పుడప్పుడు ఇలా వచ్చిచూసిపోతూ వుంటాడు" అంది. ఈ లోపులో ఆ కుర్రవాడు లోపలికి వచ్చాడు. ఆ కుర్రవాడిని చూడగానే ఎక్కడో చూసినట్టు అనిపించింది.

ఆమె అతడిని పరిచయం చేస్తూ "శేఖరమని, యూనివర్శిటీలో రిసెర్చి చేస్తున్నాడు" అంది. అప్పుడు గుర్తొచ్చింది అతడికి. ఈ కుర్రవాడు వ్రాసిన పి.హెచ్.డి. రిసెర్చి పేపర్లనే తను తీసుకుని డాక్టరేట్ పొందింది.

అతడు చెయ్యి సాచి ముందుకు వచ్చాడు. అప్పటి వరకూ గోడ దగ్గరున్న వాడు చీకట్లోంచి బయటకు రావటంతో, గుమ్మం తాలూకు వెలుతురు అతడి మొహం మీద పడింది.

నువ్వు ఉప్పుతిన్న యింటి వాసాలు ఎన్నో

శేఖరం అతడిని చూసి అప్రయత్నంగా అడుగు వెనక్కి వేసి, "నువ్వా" అన్నాడు. ఒక అసహ్యమైన భావం అతడి మొహంలో కదలాడింది.

సుమతి ఆశ్చర్యంగా "ఈయన తెలుసా నీకు?" అని అడిగింది.

"తెలియకపోవడమేమిటి! ఈ మహానుభావుడేగా నా పేపర్లని తీసుకుంది. నా ఆకలికి ఖర్చు కట్టి నా విద్యను కొనుక్కుంది" అన్నాడు.

"ఏమిటి శేఖర్ నువ్వు మాట్లాడుతున్నది?"

"అసలితడికీ నీకూ ఏమిటి పరిచయమక్కా. ఇటువంటి వాళ్ళని లోపలికి కూడా రానివ్వకూడదు. 'వీళ్ళు హంతకులు. కిరాతకులు. డబ్బుతో దేన్నైనా సాధించగలమనే అహంభావులు" శేఖరం కంఠం జీరబోయింది. "డాక్టరేట్ సంపాదించినా నువ్వు ఏం సుఖపడగలవన్నారు? మా ప్రొఫెసర్‌ని మంచి చేసుకున్నారు. ఇంకో పేపరు వ్రాస్తే మరో డాక్టరేట్ వస్తుందన్నారు. అప్పటి వరకూ పడిన కష్టమంతా తాము కొనుక్కుంటామన్నారు. లక్షలిస్తామన్నారు. నా బలహీనతని కనుక్కొన్నారు. డబ్బుకి నేను కట కటలాడి పోతున్నానన్న విషయం తెలుసుకున్నారు. చివరికి అంతా కలిసి నన్ను మోసం చేసారు. నా విద్యని లాక్కొని నాకు దబ్బివ్వకుండానే మోసం చేసారు."

"కానీ .... కానీ" అతడేదో చెప్పబోయాడు.

శేఖరం సుమతి వైపు తిరిగి, "అతడిని వెళ్ళి పొమ్మను అక్కా! వెళ్ళి.

వొమ్మను" అని అరిచాడు, "అతడి సాన్నిహిత్యంలో నువ్వు శలభంలో మాడి మ. అయిపోతావు, ముందే హెచ్చరిస్తున్నాను. తరువాత చెప్పలేదనకు."

అతడి మొహం జేవురించింది ఇంత ఘోరమైన అవమానం అతడు ఎప్పుడూ పొందివుండలేదు. ముందు కడుగేసి, "నేను చెప్పేది కూడా కాస్త ఆగి, వింటావా" అన్నాడు.

"ఆగివినాలా? ఏం- ఈలోపులో రౌడీల్ని పిలిచి మళ్ళీ కొట్టిస్తావా? వాళ్ళు వచ్చే వరకూ ఆగాలా?"

"........మైగాడ్" మనసులోనే గొణుక్కున్నాడు అతడు.

ఈ లోపులోసుమతి తటపటాయింపు చూసి శేఖరం" ఒక్కే. అక్కయ్యా. నాకన్న నీ ఈ కొత్త స్నేహితుడి మీదే ఎక్కువ నమ్మకం వున్న పక్షంలో........ గుడ్‌బై చెడిపోయేవాళ్ళని ఎవరూ రక్షించరు."

సుమతి ఇంకా దిగ్భ్రమనుంచి తేరుకోలేదు. ఏమి అర్థంకాని పరిస్థితిలో స్థాణువులా అలాగే నిలబడి పోయివుంది. శేఖరం గుమ్మం వైపు అడుగువేసాడు. ఈ లోపులో చప్పున ముందుకు వచ్చి శేఖరాన్ని ఆపాడు. "ఆగు నువ్వెళ్ళకు" అన్నాడు తరువాత సుమతి వైపు తిరిగి "ఈ పరిస్థితుల్లో నేనేం చెప్పినా బాగోదు.వెళ్ళోస్తాను సుమతీ" అని గుమ్మం దగ్గిరికి నడచి, ఆగి, ఎవరివైపూ చూడకుండా తనలో తను

అనుకున్నట్టు అన్నాడు." ..... ప్రతిపనికీఎక్కడో ఒకచోట దాని తాలూకుపరిణామం ప్రతిబింబిస్తుందనటానికి ఇదే మంచి వుదాహరణ! చాలా మామూలైన వ్యాపార పరమైన లావాదేవీ అనుకున్నాను. కానీ ఇంత దారుణంగా ఒకరి జీవితాన్ని నాశనం చేస్తుందనుకోలేదు. ఇక్కడ తప్పెవరిది అన్నదికాదు ప్రశ్న. జరిగిన దానికంతా బాధ్యుణ్ణి నేను. నా తప్పు వప్పుకుంటున్నాను." అని అక్కణ్ణుంచికదిలాడు.

ఒక తుఫానులోంచి గాఢమైన నిశ్శబ్దం లోకి వచ్చిన అనుభూతి చల్లటిగాలి వీస్తూంది. అతడి మనసంతా స్తబ్ధంగా వుంది. ఏమీ ఆలోచించటం లేదు. ఆలోచించటానికి మనసు నిరాకరిస్తూంది.

మలుపుతిరుగుతూ జేబులో చెయ్యి పెట్టుకున్నాడు.

కాగితం తగిలింది తీసిచూసాడు.

ప్రేమలేఖ

బయటికి తీసి, ఒకటి రెండు చేసి, రెండునినాలుగు. నాలుగుని ఎనిమిదిచేసి, ఎనిమిదిపదహారు చేయలేక- దారి పక్కకు విసిరేసాడు.

o o o o o o o

"ఏమైంది" ఆత్రంగా వాణి అతడు రాగానే.

"ఏమీ కాలేదు"

"అంటే"

"ప్రతీకథా మనం వూహించిన మలుపు తిరగదు వాణీ! అలాంటి వాటిలో నా జీవితం ఒకటి."

ఆమె అతడి దగ్గిరగా వచ్చి "అసలేం జరిగింది" అని అడిగింది. అతడేదో చెప్పబోతూ వుండే బయట అలికిడి వినిపించింది. ఇద్దరూ అటు చూసారు. గుమ్మం దగ్గిర సుమతి నిలబడి వుంది. ఆమె మొహంలో ఏదో చెప్పాలనుకుని, చెప్పలేని భావం కదలాడుతూంది. అతడి పరిస్థితీ అలాగే వుంది.

ముందు తేరుకున్నది వాణి, లేచి ముందుకు వస్తూ "రండి" అని ఆహ్వానించింది. కానీ సుమతి కదల్లేదు. అతడు వాణివైపు తిరిగి, "మేము అలా బయటకు వెళ్లొస్తాం" అని సుమతి వైపు చూసి రమ్మన్నట్టు తలూపాడు.

ఇద్దరూ చాలాసేపు మౌనంగా నడక సాగించారు. ఊరి చివరకు వచ్చారు. పచ్చటి పొలాలు గాలికి పైర్ల చివర్లు నెమ్మదిగా తలలూపుతున్నాయి. వాతావరణం అంతా ప్రశాంతంగా వుంది.

అతడు కొద్దిగా తల తిప్పి ఆమె వైపు చూసాడు. ఆమె తల దించుకుని నడుస్తూంది. ఆ మసక చీకట్లో ఆమె మొహంలో ఏ భావముందో సరిగ్గా తెలియటం లేదు. ఆ నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ "శేఖరం అంతా చెప్పాడా సుమతీ" అని అడిగాడు.

రాబందుల పండక్కి రెండు కేంద్రాలు.

రెండూ రాజధానులే!

"చెప్పాడు. కానీ నాకేమీ అర్థం కాలేదు. అసలిదంతా ఏమిటి? రీసెర్చి పేపర్లు కొనటం ఏమిటి? డబ్బు ఇవ్వటం ఏమిటి?"


చెప్తే అర్థమవుతుందా? అసలు ఎక్కణ్నుంచి చెప్పాలి? తను చీకటి ప్రపంచం గురించీ, ఆ ప్రపంచంలో తాము వేసే ఎత్తుల గురించీ- ఇదంతా చెప్తే ఆమె భీతిల్లిపోదా? కానీ చెప్పటమే మంచిది. అంతా విని ఆమెకి తన మీదా, తాను గడుపుతున్న జీవితం మీదా విరక్తి కలగవచ్చు. కానీ చెప్పక తప్పదు. చెప్పాలని తనకీ వుంది. కానీ మంచి సమయం చూసి నెమ్మదిగా ఆమెకి అర్థమయ్యేలా చెప్పాలనుకున్నాడు. ఎంత దురదృష్టకరమైన స్థితి ఇది ఇటువంటి పరిస్థితుల్లో చెప్పవలసి రావటం!

అతడు చెప్పటం ప్రారంభించాడు.

-నీటిలో కలప వలసిన డి-ఆలమ్ గురించి ప్రొఫెసర్ ఫాస్టన్‌ని ప్రభుత్వం పిలిపించటం, అతడి పరిచయం పెంచుకోవటం కోసం తను ఒక రీసెర్చి స్కాలర్‌గా డాక్టరేట్ సంపాదించటం, దానికోసం ఒక ప్రొఫెసర్ని పట్టుకోవటం, అతడి ద్వారా శేఖరం వ్రాసిన రిసెర్చి కాగితాలు కొనుక్కోవటం అంతా చెప్పాడు. చెప్పి చివరికి అన్నాడు "అందులో నా తప్పేమీ లేదనను. నైతికంగా నేను చేసినది తప్పే! కానీ వ్యాపారంలో నైతిక విలువల అర్థాలు మారిపోతూ వుంటాయి.



కత్తుల రత్తయ్య



మూర్తిగారూ, వాళ్ళావిడ ఎగ్జిబిషన్‌లో కత్తులు విసిరే ప్రదర్శన చూడ్డానికెళ్ళారు.

కత్తులు విసిరేవాడు తనభార్యను ఎదురుగ్గా గోడ దగ్గర నిలబెట్టి తను దూరంగా, వెళ్ళి కళ్ళకు గంతలు కట్టుకుని ఆమె మీదకు కత్తులు విసర సాగాడు. ఆమె శరీరం చుట్టూ పావు అంగుళం దూరంలో కత్తులు వరుసగా గుచ్చుకోవటం చూచి మూర్తిగారి భార్య "అబ్బ! ఎంత బాగా విసురుతున్నాడో!" అంది మెచ్చుకోలుగా.

"ఆ వాడి మొఖం గురి! ఒక్కటయినా వాడి భార్యకు గుచ్చుకోందే......" చిరాకుగా అన్నారు మూర్తిగారు.

నేనిది ఇస్తాను. నువ్వేమి ఇవ్వగలవు' అన్నదే ఇక్కడ జరుగుతూ వుంటుంది. ఇప్పుడూ అదే జరిగింది. ఆ ప్రొఫెసరు మీ శేఖరాన్ని మోసం చేశాడు మేము ప్రొఫెసర్ దగ్గర్నుంచి మా డబ్బును తిరిగి తీసుకున్నాము. ముందు అనుకున్న ప్రకారం శేఖరానికి డబ్బు అందించాలని చూశాము. కానీ అప్పటికే అతడు ఏమైపోయాడో మాకు తెలియలేదు. నా వుద్దేశ్యంలో, ముందు మేము చూపించిన ధరకి శేఖరం తన థీసెస్ పేపర్లు ఇద్దామని అనుకుని వుంటాడు. తరువాత అతడిలో మానసిక ఘర్షణ మొదలై వుంటుంది. దానికి తోడు చివరి క్షణంలో ప్రొఫెసరు తనని మోసం చేశాడని తెలుసుకుని, ఇటు ఇన్నాళ్ళ కష్టాన్ని పోగొట్టుకుని, అటు డబ్బురాక- పిచ్చివాడై- మాకు తెలియకుండా ఎటో వెళ్ళిపోయాడు. మేమెంత ప్రయత్నించినా...."

ఆమె వినటం లేదని గ్రహించి ఆపుచేసాడు అతడు. ఆ చీకటిలో కూడా ఆమె మొహం రక్తంలేనట్టూ పాలిపోవటాన్ని గమనించాడు అతడు. ఆమె గొణుగుతున్నట్టూ నెమ్మదిగా అంది- "ఇది... ఇదంతా.... ఏమిటి.... చదువుని కొనుక్కోవటం.... బుల్లెట్లూ.... చంపుకోవటాలూ.... అసలు నాకేమీ అర్థం కావటం లేదు. ఇదంతా నిజంగా జరుగుతుందా.... మనుష్యులు.... మనుష్యులు రాక్షసుల్లా ప్రవర్తిస్తారా?"

అతడు గుండెల్నిండా ఊపిరి పీల్చుకున్నాడు.

మొత్తమంతా చెప్పవలసిన సమయం వచ్చేసింది.

★ ★ ★



ప్రపంచంలోకి రాగానే జీవితంతో ఆ శిశువు యుద్ధం మొదలైంది. గట్టిగా ఏడవటం ద్వారా ముక్కుకున్న అడ్డు తొలగించుకుంది.
అంత ఎత్తునుంచి పడ్డా, క్రింద ఎంగిలి ఆకులుండటంవల్ల దెబ్బ తగల్లేదు. కుడి కాలు, మోకాలి క్రింద చీరుకు పోయుందంతే.
క్రిస్టమస్ రోజులవి. చలి దట్టంగా పేరుకుని వుంది. పైన ఏ ఆచ్ఛాదనా లేకుండా పది నిముషాలు అలాగే పడివుంది ఆ శిశువు.
ఆ తరువాత వచ్చిందో కుక్క.
రక్తం అంటుకునివున్న మాంసపు ముద్దలాటి ఆ శరీరాన్ని చూసి, చొంగలు కారుస్తూ దగ్గరకు చేరింది. పళ్ళతో పట్టుకోబోతూంటే ఆ శరీరం కొద్దిగా కదిలింది. దాంతో బెదిరి వెనక్కి తప్పుకుని పరీక్షగా చూసింది. మళ్ళీ ఆ ముద్ద కదలక పోవటంతో ధైర్యం తెచ్చుకుని మూతిముందుకు చాపి, ఆ వంటిని స్పృశించింది. దాంతో మళ్ళీ కదిలింది ఆ శరీరం.
ఇలా పది నిముషాలపాటూ కుక్కకీ ఆ పసికందుకీ మధ్య యుద్ధం జరిగింది. బ్రతకటానికి ఆ పిండం చేస్తున్న మూడో ప్రయత్నం అది.
అంతలో సెకండ్‌షో వదిలారు. మొదట ఎవరో ఒకరు చూసారు. ఆయిదు నిముషాల్లో పదిమంది పోగడ్డారు. కొంత మంది ఆడాళ్ళని తిట్టారు. కొంతమంది మొత్తం మానవ జాతినే తిట్టారు. మొత్తానికి ఎవరూ దగ్గరికి వెళ్ళలేదు.
ఆ సమయంలోనే అక్కడికి చేరారు ఇద్దరూ. విషయం తెలియగానే మరి ఆలస్యం చేయకుండా గంగులు 'అరెరె' అనుకుంటూ కుంతి దగ్గరకు నడిచి పిల్లాణ్ణి చేతుల్లోకి తీసుకున్నాడు.
"ఇంత సలిలో మనమే ఇట్ట వణికి పోతున్నామే, అట్టాటిది పైగుడ్డ కూడా లేకుండా ఈ పసిగుడ్డు ఇట్ట పడివుంటే ఇంత సేపట్నుంచి చూస్తావుండటానికి మనసెట్ట ఒప్పిందయ్యా మీకు?" అని అక్కడున్న జనాన్ని ప్రశ్నించాడు. ఎవరూ మాట్లాడలేదు. తమనికాదు ఆ ప్రశ్న అన్నట్టు చూపు మరల్చుకున్నారు.
"పదరా పోదాం"
"ఈ పిల్లాణ్ణి..." అర్థోక్తిలోనే ఆపుచేసాడు దేవదాసు.
"మనం తీసుకెళ్తున్నాం. కల్లోగంజో మనతో పాటే తాగుతాడు. పాలిచ్చే తల్లి పొత్తిళ్ళలోనే గెంటేసింది కదరా. పాలియ్య లేకపోయినా నీళ్ళోసి పెంచుదాం."
తమలో లేనిది ఇంకొకడిలో చూసి, మనుషుల్లో మానవత్వం ఇంకా నశించనందుకు తమ జాతిపట్ల మిగతా మనుష్యులు సంతృప్తి పడి అక్కడనించి కదిలారు.
రెండు నిముషాల్లో ఒంటరి చెత్తకుండీ మిగిలింది. ఇంకో నిముషం తరువాత మళ్ళీ ధైర్యం తెచ్చుకుని కీచురాయి తిరిగి అరవటం ప్రారంభించింది.

○ ○ ○


చిన్న పాకలావుందది. పాకంటే పాక కాదు; ఒక పెద్ద సిమెంటు పైపు పక్కనుంచి కర్రలు పాతికట్టిన కాన్వాసు గుడ్డ. దాన్నించి క్రిందికి గోనెసంచులు వేలాడు

తున్నాయి అంతే.
దేవదాసు ఆ శిశువు శరీరాన్ని తుడవటానికి గుడ్డ తడుపుతూ "మనకే తినటానికి లేదంటే మళ్ళీ ఈడేమిట్రా" అన్నాడు ఎసుగ్గా.
"మనం ప్రతిరోజూ పాడతాం కదరా - 'రామనామము రామనామము రమ్యమైనది రామనామము' అని. ఆ ఉత్తి ఆ రాముడే మన కోసం పంపిండు. ఇక మనకి ఈ నాత్రోజులూ పండగే అనుకో. అరెరె. అదేటా లేలే- తుడవకు ఆ పళ్ళు. వంటికి ఆ రక్తం అట్ట అంటుకుని వుంటేనే మంచిది. ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ- తల్లి పురిట్లోనే సచ్చిపోయింది బాబూ అనొచ్చు. ఇంకా రక్తం కూడా ఆరలేదు సూడండి బాబూ అని సూపించొచ్చు." అంటూ దగ్గరకు వెళ్ళి బొడు దగ్గర నేలాడుతున్న ప్రేగు పైకి లాగాడు.
"ఈ బొడ్డు కోసినోళ్ళు ఎవరో మనకి భలే సాయం సేసార్రా దాసూ మరీ మొదట్లోకే కోసెయ్యకుండా రెండంగుళాలు వదిలి పెట్టిపోసారు. ఇదంతా పూర్తిగా ఎండటానికి ఎంతలేదన్నా నెల రోజులు పడుతుంది. ఈ నెల రోజులు మనకి పండగే. ప్రతి రోజూ పొద్దున్నే ఈ బొడ్డుసివర కాసింత రక్తం పులిమితే సరి. ఇంకా బొడ్డూడని బిడ్డ బాబూ అని అరవొచ్చు. ఒరేయ్ ఈ పేగు కోసిన ముడి కాస్త ఇప్పరా. మరీ ఇంత గట్టిగా కట్టేస్తే పేగు తొందరగా ఎండిపోయి గాయం మానిపోద్ది. కాస్త కస్త రక్తం వచ్చేలా సులబంగ కట్టు. అట్ట సూత్తవేట్రా. రాములోరే ఈడ్ని పంపిండు. నే సెప్పలే. భగవంతుడి దయ వుండాలేగానీ మన అదృష్టం తిరిగిపొద్దీ అని..."
–సరిగ్గా నాలుగు గంటల తరువాత- సూర్యుడు ఇంకా పైకి ఇంకా రాకముందే ఫుట్‌పాత్ మీద ఆ పసిగుడ్డుని పడుకోబెట్టి జీవితం మొదలు పెట్టాడు దేవదాసు.
"ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ"
"తల్లి సచ్చిపోయింది బాబూ"
మార్నింగ్ వాక్‌కి వచ్చిన వాళ్ళు, పాలకి బయల్దేరిన వాళ్ళ కూడా ఆగి, డబ్బులు వేస్తున్నారు.
"ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ"
"పేగూడా ఎండలేదు బాబూ"
"సేతులు కూడా తెరుసుకోలే..." అనబోతూ ఆగి, ఆశ్చర్యంగా చూసేడు. వాడంత హఠాత్తుగా అరుపులు ఆపు చేసేసరికి దేవదాసు కూడా ఆ శిశువు వైపు దృష్టి తిప్పాడు.
తల్లి కడుపునుంచి బైటకొచ్చిన రెండు మూడు నెలల వరకూ ఎవరికీ తెరుచుకోని లేత గుప్పిళ్ళు ఆ శిశువుకు మాత్రం అప్పుడే తెరుచుకుని వున్నాయ్
ఈ ప్రపంచం మీద కసి తీర్చుకోవటం కోసమా అన్నట్టు.

(ఇంకావుంది)



సిరిమంట కథల సంపుటి ఆవిష్కరణ సభలో రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు. కృతి స్వీకర్త శ్రీ టి. సుబ్బరామిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం. ఫోటోలో ప్రక్కన వున్నవారు సభాధ్యక్షులు శ్రీ గణపతిరాజు అచ్యుతరామరాజు.



ఇటీవల హైదరాబాదులో 24 గంటలు పాటు కూచిపూడి నృత్యం చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పిన కుమారి సరళా కుమారిని ఉస్మానియా జేసీస్ వారు సత్కరించారు. వేదికపై జేసీస్ అధ్యక్షుడు అశోక్ కుమార్, కుమారి సరళా కుమారి, ప్రాజెక్టు మేనేజర్ శ్రీ టి. ఎల్. ఆర్. మోహన్.

కంప్యూటర్ టీజింగ్

కె. శ్రీధర్ రెడ్డి, హైద్రాబాదు

ప్ర. కొందరు మగాళ్ళు మీసం పెంచుతారు. ఎందుచేత?

జ. తమకీ, ఆడవాళ్ళకీ తేడా తెలియటానికి.

బి. రాంబాబు, తాడేపల్లిగూడెం.

ప్ర. చేతులు కట్టుకుని ప్రజల ముందు నిల్చుని 'పదవి' కోసం కుమ్ములాడు కొనే వాళ్ళనేమనాలి?

జ. 'ఆయా'రాం', 'గయా'రాం' బాబులనాలి.

జి. పద్మజారాణి, కడప.

ప్ర. కులాలు మతాలు లేవంటూనే, కులతత్వాలను విడనాడాలంటూనే. రిజర్వేషన్స్ కల్పించే ప్రభుత్వాన్ని ఏమనాలి?

జ. భారత ప్రభుత్వం.

శ్రీ అనంతశర్మ కంఠంరాజు
కొండూరు.

ప్ర. ఏదో అద్భుతం జరిగి మన ఇండియా ఏ అమెరికానో దాటేసిందనుకో. నీ పోస్టు కాస్తా ఉండిపోతుందేమో?

జ. కంప్యూటర్లు కలలు కనవ్.

M. గోవినందన, వరంగల్.

ప్ర. కుల విభేదాలు పోయినా, చివరికి మాంసాహారులు, శాకాహారులు అనే రెండు వర్గాలు మిగులుతాయని నేనంటాను?

జ. మనిషాహారులు (రాజకీయ నాయకులు) అన్న మూడో వర్గం కూడా మిగులుతుంది.

ఈశ్వరచంద్ర, హైద్రాబాద్.

ప్ర. మగాడు ఆడదాన్ని ఆడది మగాడిని పూర్తిగా అర్థం చేసుకుందుకి ఎంత కాలం పడుతుంది!

జ. ఇద్దరి మధ్యా దూరం మైనస్ రేంజిలో కొచ్చినపుడు.

రత్న, విశాఖపట్నం.

ప్ర. 8—15—18—16—22—2—0—6—?

జ. $(14+2) \div 8 - 8 \times 0 =$

ఎన్. వి. సుబ్బారావ్, మచిలీపట్నం.
ప్ర. నీ దృష్టిలో ఇంతవరకూ ప్రపంచంలో ప్రముఖులెవరు?
జ. నేనే,

ఎమ్. శ్యామల, రాజీవపూరం.
ప్ర. 36—20—36
జ. నాది 76—108—32

ఎం. రాజశేఖరరావు, అనంతపూర్.
ప్ర. మార్క్సిజాన్ని అనుసరించే కాంగ్రెస్ (ఐ) ను C.P.I. దూషించటమెందుకు?
జ. ఎందుకంటే C.P.I.ని అనుసరించే జనతాను, కాంగ్రెస్ (S), ను అనుసరించడంతో, కాంగ్రెస్ (S]ను అనుసరించే బి జె.పి. ని, D.M.K.P. అనుసరిస్తూనే AIA DMKని కాంగ్రెస్ (I) అనుకరిస్తుంటే, దానిని DMKP అనుసరిస్తూ కేరళ కాంగ్రెసుని అనుసరించింది....

వి.వి.జి. శర్మ, మండపేట.
ప్ర. మన దేశ రహస్యాల్ని అమ్మివేసిన ద్రోహులకు ఎటువంటి శిక్ష విధించాలి?
జ. వారి ఆఖరిశ్వాస వరకూ భారత దేశంలోనే ఉంచాలి.


యల్. కల్యాణరామిరెడ్డి, వంత్ నగర్.
ప్ర. మతాతీతమైన మన రాజ్యాంగం ప్రకారం, సభల్లో ఉపన్యాసానంతరం 'జైహింద్' అనటంలో ఉద్దేశ్యమేమిటి?
జ. హింద్ అనే పదం సింధ్ అనే పదం నుంచి పుట్టింది. సింధు నదీ తీరంలో నాగరికత ప్రపంచ ప్రసిద్ధి చెందింది. క్రీ.శ. 603 లో "మజబానో" నాగరికతను చరిత్రకారులు కనుగొనినప్పటికీ సింధు నాగరికత ఎంతయో ఔన్నత్యాన్ని పొందియున్నట్లు 'జూనిజిక్ ఫేడ్' అనే గ్రీకు రచయిత తన రచనలో పేర్కొన్నాడు. ఆయన కుమార్తె గ్రీక్ లో కూడా నైలు నదీనాగరికత యొక్క విశిష్టతను తన 'త్రికీనాటీ'

యం. కృష్ణప్రసాద్, శ్రీకాళహస్తి.
ప్ర. చదువు గొప్పా? సంస్కారం గొప్పా? గుణము గొప్పా? ధనం గొప్పా? మగువ గొప్పా?....
జ. చచ్చు ప్రశ్నలు వేయకపోవటం గొప్ప.

ఎన్. వి. సుబ్బారావు, బందరు.
ప్ర. తెలుగులో ఎన్ని మాస, పక్ష, వార దిన పత్రికలున్నాయో చెప్పు చూద్దాం?
జ. మీరు ప్రశ్నించినప్పుడా, ఈ సమాధానం చెప్పినప్పుడా? తేదీని బట్టి సంఖ్య మారుతూ ఉంటుంది.

లింగరాజు మాధవరావు, కనిగిరి.
ప్ర. సిగరెట్ తాగడం హానికరం అనే మన ప్రభుత్వం వాటిని తయారు చేసే బదులు పండిన పొగాకునంతా ఎగుమతి చేసేస్తే?
జ. సిగరెట్లు దిగుమతి చేసుకోవాలి.

కె. సురేంద్రనాథ్, కదిరి.
ప్ర. మనిషికీ నీకూ ఒకే మేధస్సు అయితే, మనిషిలో వున్నది, నీలో



లేనిదీ ఏమిటి?

జ. రేతస్సు.

కె. వి. చందర్, వరంగల్..

ప్ర. రాజకీయాల్లో సినిమా నటీనటులు రంగప్రవేశం చేశారు కదా! అయితే రచయితలు, రచయిత్రులు ఎప్పుడు చేరుతారు?

జ. చేరక్కర్లేదు. రచయిత (త్రు)ల మధ్య ఉన్న రాజకీయాలు చాలు.

ఎస్. సరస్వతి, నర్సీపట్నం.

ప్ర. ప్రతి మగవాడి వెనుక ఒక స్త్రీ హస్తం ఉందంటారు! మరి నీ వెనుక?

జ. అడ మెకానిక్ ది.

వి.వి.యస్.యస్. ప్రసాద్, భీమునిపట్నం.

ప్ర. ఎన్నికలు, ప్రచారాలు. అఖండ విజయాలు, అసెంబ్లీ రద్దులు, మళ్ళీ ఎన్నికలు, ఇదేనా ఆంధ్రప్రదేశ్ ప్రగతి?

జ. ఇంకా ఉంది. గవర్నర్ల బదిలీలు, ఎన్టీవోల సమ్మెలు వగైరా.

ఎన్. సాయిసుధాకర్, హైదరాబాదు.

ప్ర. మన ప్రధాని పాటుపడవలసింది దేశాభివృద్ధికా లేక విదేశీ పలుకుబడికా?

జ. స్వదేశీ పలుకుబడికి.

వై. సాంబశివరావు, గుంటూరు.

ప్ర. ఈ ఉత్తరం బట్టి నా మానసిక ప్రవృత్తిని చెప్పు చూద్దాం?

జ. మీ మానసిక ప్రవృత్తి గురించి వ్రాస్తే ఎడిటర్ అసభ్యంగా ఉందని ప్రచురించడు సాంబశివ రావ్!

ఎ.ఎస్. నరసింహారావు, విశాఖపట్నం

ప్ర. కన్ఫ్యూజన్, పాలిటిక్స్, సినీ స్క్రిప్ట్, డైలాగ్, పార్టీ టికెట్, యాక్షన్, అసెంబ్లీ ఎలక్షన్.... అప్పో .... వాటీజ్ గోయింగ్ ఆన్?

జ. రామ్‌లాల్ స్క్రిప్ట్— యాక్షన్, ఎలక్షన్, నాదెండ్ల సిటింగ్, సెటింగ్, అప్పో, గుర్తైడు నీళ్ళు, గ్లాసుడు సారా! అప్పో.



యత్రంకెట్టి సామి

హ్యూమరాలజీ 27.

మోపెడ్ రేస్-అను జి.వి.యస్.50 కథ

ఆఖరి భాగము

వాళ్ళ సంభాషణ విని మేమంతా బరువెక్కిన గుండెలతో వెనక్కు తిరిగివచ్చాం! శాయీరామ్ కష్టాలుచూసి మా అందరికీ విపరీతమయిన జాలివేసింది. మర్నాడు ఉదయం శాయీరామ్‌కి జ్వరం వచ్చిందని తెలిసింది. అందరం వెళ్ళి కాసేపు అతనితో మాట్లాడి జ్వరానికిటాబ్‌లెట్స్ తెప్పించాం.

అయితే అది జ్వరం కాదనీ, కేవలం ఆమోపెడ్‌ని ఏమిచెయ్యాలో తెలీకవచ్చిన మనోవ్యధ అనీ తేల్చిందతని భార్య.


అందరం మళ్ళీ శాయీరామ్ దగ్గర కెళ్ళి ధైర్యం చెప్పాము.

"ఆ మోపెడ్ గురించి దిగులు పడుతున్నావా ఏమిటి?" అని అడిగాడు గోపాల్రావ్.

"ఏంఫర్లేదు బ్రదర్! ఆ బండి విషయం మర్చిపో! దానిసంగతి మేము చూసుకుంటాం." అన్నాడు జనార్థన్.

"ఇప్పుడు దాన్నింక ఎవరుమాత్రం ఏం చెయ్యగలం?" విచారంగా అన్నాడు శాయీరామ్ రంగారెడ్డి గలగల నవ్వాడు

"పిచ్చివాడా! ఈమాత్రానికే బెంబేలు పడిపోతే ఎలా? ప్రతి సమస్యకూ ఓ పరిష్కారం ఉంటుంది అని ఎక్కడో చదివాం కదా! అంచేత మోపెడ్‌లు కొన్నవారు కూడా ఏదో బయటపడే మార్గం ఉండే ఉంటుంది..." అన్నాడు అప్యా



యంగా.

"ఈ బండిగురించి సోంచాయించేదేమున్నదయ్యా! మా చిన్నమ్మకొడుకు గిట్లనే మోపెడ్ కొన్నంక పరేషాన్ పరేషాన్ అయి- రెండునెలల్ల అమ్మేసిండు మళ్ళీ-" అన్నాడు యాదగిరి.

అందరూ యాదగిరిసలహాకు తప్పట్లు కొట్టారు.

"ఒండర్‌ఫుల్ అయిడియా! మన మోపెడ్‌నికూడా అమ్మేస్తే- చాప్టర్ క్లోజ్! శాయీరామ్‌ఇంట్లో మళ్ళీ సుఖశాంతులు" అన్నాడు జనార్థన్.

శాయీరామ్‌కూడా కొద్దిక్షణాలు ఆనందపడిపోయాడుగానీ వెంటనే అతని మొఖంలో మళ్ళీ మబ్బులు క్రమ్ముకొచ్చేసినయ్.

"కానీ- ఫస్ట్‌హాండ్‌కే నమ్మకంలేదు ఈ సెకండ్‌హాండ్‌నెవరు కొంటార్రా? మనకాలనీ చుట్టుపక్క వాళ్ళందరికీ దీని విషయం తెలిసిపోయిందికదా!"

"దానికీ ఓ ఉపాయం ఉంది బ్రదర్! మన గోపాల్రావ్ న్యూస్‌పేపర్లో ఎడ్వర్టయిజ్‌మెంటుచేస్తే జనం విరగబడిపోరూ?" అన్నాడు జనార్థన్.

"ఒండర్‌ఫుల్ ఆ యి డి యా" అన్నాడు రంగారెడ్డి.

అప్పటికప్పుడే అందరం కూర్చుని ప్రకటన తయారు చేయటం మొదలు పెట్టాము.

"నెలరోజులు మాత్రమే ఉపయోగించిన అద్భుతమైన మోపెడ్ అమ్మకానికి కలదు-" అన్నాడు జనార్థన్.

"అలా పొడిగారాస్తే చాలదోయ్! మనబండిని బాగా పొగిడి ఎట్రాక్షన్ కలుగజేయాలి-" అన్నాడు రంగారెడ్డి ఆలోచిస్తూ. కొద్దిక్షణాల తర్వాత గట్టిగా అరిచాడు.

"ఆ! దొరికింది! చూడండి చెప్తాను.

ఒక్క నెల మాత్రమే- ఒకే ఒక్క ఓనర్ వాడిన- సుకొత్త మోపెడ్ (టి.వి.యస్....50)అమ్మకానికి సిద్ధంగా ఉంది. అద్భుతమైన పికప్! లీటర్ పెట్రోల్‌కి డెభ్భై కిలోమీటర్ల దూరం (త్వరలో ఎనభై కూడా ఇస్తుందని కంపెనీవారి గ్యారంటీ) కావల్సినవారు వెంటనే శాయీరామ్, (నిర్భయ్‌నగర్ కాలనీ)ని కలుసుకోండి! ఇది సువర్ణావకాశం! ఆలసిస్తే ఆశాభంగం! నేడే మీ

అభిమానమోపెడ్‌ని సందర్శించి సొంతం చేసుకోండి!"

యూసుపుద్దీన్ నిసార్‌కది అంతగా నచ్చలేదు.

"యే లాస్ నహీ హోతాయార్!" అన్నాడు తనూ ఆలోచిస్తూ.

"ఎందుకు? ఏంతక్కువయింది?" అడిగాడు జనార్థన్.

అది మంచిమోపెడ్ ఉంటె ఈ శాయీరామ్ ఎందుకు అమ్ముతుయ్? కొంచెం బ్రెయిన్ ఉండే ఎవ్వరూకొనయ్?' అన్నాడు వాడు.

"నీ తెలుగు తగలెయ్యా!" అన్నాడు గోపా।లావ్.

నిసార్‌గాడు నవ్వాడు.

"ఈ తెలుగు సాలు భాయ్ ఆంధ్ర ప్రదేశ్‌కో!"

నిసార్‌గాడు చెప్పిన పాయింట్ మా కందరికీ అర్థమయింది. నిజమే ఆ మోపెడ్ అంత అద్భుత మయినదయితే శాయీరామ్ ఎందుకమ్ముతున్నట్లు అని ఎవరికయినా అనుమానం వస్తుంది.

"అంచేత మనం అది ఎందుకమ్ము తున్నట్లుకూడా తెలియ జేయాలి!" అన్నాడు రంగారెడ్డి.

'కారు కొంటున్నందువల్ల ఈమోపెడ్ అమ్ముతున్నాము' అనిరాస్తే? అని అడి గాను నేను అందరూ నావంక పిచ్చోడిని చూసినట్లు చూశారు. అందులో డిఫెక్ట్ ఏమిటో నాకేమాత్రం అర్థం కాలేదు.

"డాక్టర్ సలహామీద (ఆరోగ్య కార ణాలవల్ల) అమ్మాల్సివస్తోంది." అనిరాస్తే అని అడిగాడు రంగారెడ్డి.

"అంటే ఈ బండి వాడినవాళ్ళందరికీ ఆరోగ్యం చెడిపోతుంది అన్న అర్థం వస్తుంది." అన్నాడు గోపాల్రావ్.

"అవునవును" అన్నాడు శాయీరామ్

"ఓ తమామ్ కైకుభాయ్! మై ఏక్ బాత్ బోలూం? అడిగాడు నిసార్

"బోలో భాయ్-బోలో!" అన్నాడు యాదగిరి.

"ఓనర్‌కో అండమాన్ ట్రాన్స్‌ఫర్ హోగయా ఔర్ కే లియే..."

అందరూ తప్పట్లు కొట్టారు.

సూపర్బ్ అయిడియా!'' అన్నాడు జనార్థన్.

అందరం కలిసి కూడబల్కుని ఆ వాక్యంకూడా తాయారు చేశాము.

"ఓనర్‌కి అండమాన్ ట్రాన్స్‌ఫర్ అయినందువల్ల అమ్మేయడం జరుగు తోంది...'' అంటూ తగిలించాం అఖర్లో అదంతా కాలనీ రచయిత చంద్రకాంత్ ఛటోపాధ్యాయ తన అద్భుత శైలితో రీరైట్ చేశాడు.

"కానీ మన రాష్ట్ర ప్రభుత్వంవాళ్ళకు అండమాన్ ఎందుకుబదిలీ అవుతుంది?" అని అడిగాడు శాయీరామ్ అనుమానంగా

"అవన్నీ ఎవడడుగుతాడోయ్-వెధవ అనుమానాలు..." అన్నాడు జనార్థన్. దాంతో శాయీరామ్ సైలెంటయి పోయాడు.

అందరం కలిసి తలో అయిదు వేసు కుని పేపర్లో ఆ ప్రకటన ఇవ్వటానికి డబ్బు పోగుజేసాము.

"ఇప్పుడు మనం చెయ్యాల్సిన ముఖ్య మయిన పనేమిటంటే- ఈ మోపెడ్‌ని మెకానిక్ దగ్గరకు తీసుకెళ్ళి కనీసం అయిదారు కిలోమీటర్ల దూరమయినా ఆగ కుండా నడిచేవిధంగా రిపేర్ చేయించాలి! ఎందుకంటే కొనేవాళ్ళు దీని మీద ఓ రౌండ్‌కొట్టి పరీక్షిస్తారు కదా?" అన్నాడు రంగారెడ్డి.

వెంటనే నేనూ శాయీరామ్ కలసి దానిని మెకానిక్ దగ్గరకు తీసుకెళ్ళాము.

"చూడు రాములూ! దీనిని కనీసం ఏడెనిమిది కిలోమీటర్ల దూరం వరకూ ఎలాంటి ట్రబుల్ రాకుండా నడిచేటట్లు చేయాలి! 'ఎలా చేస్తావో నాకుతెలీదుగానీ ఈ సహాయం చెయ్-'' అన్నాడు శాయీరామ్.

రాములు కెవ్వున కేక వేశాడు.

"అరేయ్! ఆ చిట్‌ఫండ్ కంపెనీ మనిషి వెళ్తున్నాడు- అర్జంటుగాపిలు.... అంటూ కుర్రాడిని పరుగెత్తించాడు.

"ఏమిటి ఏంజరిగింది! అడిగాను ఆశ్చర్యంగా.

"ఈ బండిని నమ్ముకుని నేనిప్పుడే కొత్తచిటీ కట్టాను. ఈ బండిమీద నెల కొచ్చే రెండొందలూ ఆచీటికి కట్టొచ్చని ఆశపడ్డాను. కానీ ఇప్పుడు మీరు అయి దారు కిలోమీటర్లు నడిచేట్లు చూడమంటే అర్థం అమ్మేస్తున్నారనేకదా- ఇంకనాకు ఆ చీటి కట్టడానికి డబ్బెక్కడనుంచి వస్తుంది?" అన్నాడతను దిగులుగా.

చీటీ పెద్దమనిషిని తీసుకొచ్చాడు కుర్రాడు.

"సారీఅన్నా! చీటీకాన్సిల్ చేసెయ్! ఈ బండి అమ్మేస్తున్నాంట...' అన్నాడు రాములు.

అతను గొణుక్కుంటూ చీటీ కేన్సిల్ చేసేశాడు.

సాయంత్రం వరకూ తంటాలుపడి పాతికరూపాయలు తీసుకుని బండి తిరిగి ఇచ్చాడు మెకానిక్.

"ఎక్కి ఇంటికి వెళ్ళిపోదాం! రిపేర యిందిగా?" అన్నాన్నేను శాయీరామ్‌తో



వద్దుగురూ! ఎక్కితే మళ్ళీ ట్రబులి స్తుందేమో- కొనేవాళ్ళు టెస్ట్‌చేసుకునే టప్పుడు వాడితేనే మంచిది అన్నాడు శాయీరామ్ భయంగా.

మళ్ళీ దానిని కాలనీకి తీసుకెళ్ళాము.

ఆరాత్రంతా యాదగిరి, శాయీరామ్ కలసి దాన్ని తళతళలాడేలా తుడిచి తెల్లారేసరికల్లా శాయీరామ్ ఇంటిముందు నిలబెట్టారు.

"నిజం చెప్పాలంటేదాన్ని చూస్తుంటే అమ్మడానికి మాకే ప్రాణం వప్పలేదు. అంత అందంగా వుంది.

పేపర్లో మా ప్రకటన రానే వచ్చింది.

"నిజంగా- ఈ ప్రకటన ఎంత ఎట్రాక్టివ్‌గా ఉందంటే- నాకే కొనబుద్ధి వేస్తుంది" అన్నాడు రంగారెడ్డి.

ఆరోజు ఆదివారం కావటంవల్ల మా మోపెడ్ కొనుగోలుదార్లు వస్తారేమోనని అందరం కాలనీ ఎంట్రెన్స్ దగ్గరే కూర్చున్నాము.

టైము పన్నెండయింది. ఒంటిగంటా రెండూ కూడా అయింది. అయినా ఎవరూ రాకపోయేసరికి అందరికీ నిరుత్సాహం పుట్టుకొచ్చింది.

"ఎవరూ రారేమో" అన్నాడు శాయిరామ్ దిగులుగా.

అప్పుడే ఆటో రివ్వున వచ్చి మా కాలనీ ముందు ఆగింది. అందులో నుంచి చేతిలో పే బాగ్ పట్టుకున్న పెద్దమనిషి దిగాడు.

అందరం అతని చుట్టూ మూగాము.

"ఇక్కడ శాయిరామ్‌గారిల్లు..."

"ఇడుగో ఇతనేనండీ శాయిరామ్. వండర్‌ఫుల్ మోపెడ్- సూపర్ పెర్ఫార్మెన్స్- పాపం అండమాన్ బదిలీ అవబట్టి అమ్మటమేగానీ అది అమ్మడం అస్సలిష్టం లేదు అతనికి!"

"అసలు మా కాలనీలోనే ఎవరొకరు కొనుక్కునేవాళ్ళం! బయటవాళ్ళకమ్మటం మాకెవరికీ ఇష్టం లేదు. కానీ పాపం అతనికి ట్రేవలింగ్ ఖర్చులకు దానికి డబ్బు ఇప్పుడే అవసరం కదా! మా దగ్గర అంత డబ్బు లేదు...." అన్నాడు జనార్ధన్.

"బండి చూద్దామా అడగాడతను

అందరం కలసి పెద్ద ఊరేగింపులాగా బండి దగ్గరకు నడిచాము.

"ఏమీ ట్రబుల్ లేదు కదా?" అడిగాడతను బండి వంక అనుమానంగా చూస్తూ.

"ట్రబులా? అహ్హహ్హహ్హా-" అనినవ్వాడు రంగారెడ్డి ఇంకేమీ చేయలేక. వెంటనే యాదగిరి అందుకున్నాడు!

"అవ్‌సార్! ట్రబులెందుకుంటుంది? ఫస్ట్‌క్లాస్ బండి సార్! అసలు ఈ బండి కొత్తగా మార్కెట్లో రిలీజవంగానే 14 మంది మెకానిక్‌లు ఆత్మహత్య చేసుకున్రు! మీకెరికేనా?"

ఆ పెద్దమనిషి ఆశ్చర్యపోయాడు:

"ఆత్మహత్యా? ఎందుకు?" అనడిగాడు నమ్మలేనట్లు.

"ఎందుకేమి సార్! దీనికి రిపేర్సు గిట్టా ఏమీ రావని ఆళ్ళకి తెల్సిపోయింది సార్! రిపేర్‌కి రాకుంటే మరి ఆళ్ళు బతికెడిదెట్లా?"

"అవునవును-" అన్నాడతను.

"పాపం వాళ్ళకీ మోపెడ్ నిజంగా పొట్టమీద కొట్టినట్లే-" అన్నాడు జనార్ధన్.

అతను మరోసారి బండిని పరీక్షగా చూశాడు.


"రేటెంత?" అనడిగాడతను.

"నాలుగు వేలు- వాడింది నెం రోజులే అయినా ఎనిమిదొందలు నష్టానికమ్మేయాల్సి వస్తోంది" అన్నాడు గోపాల్రావ్.

"అదీగాక మావాడికి 'డబ్బు ముఖ్యం కాదు' అనే మనస్తత్వం! అందుకే ఎనిమిదొందలు పోతేపోనీమని వదిలేస్తున్నాడు-" అన్నాడు రంగారెడ్డి.

"ఇదేకాదు ఇంతకు ముందొకసారి కూడా వాషింగ్ మిషన్ కొని నెల్రోజులన్నా ఆవకముందే ఆరొందలు లాస్‌కి అమ్మేశాడు" అన్నాడు జనార్ధన్.

"నాలుగు వేలు చాలా ఎక్కువ" అన్నాడతను మరోసారి బండి వంక



చూస్తూ,

"నోనోనో— చాలా తక్కువ...." అన్నాడు శాయిరామ్.

"అండమాన్ వెళ్ళిపోతున్నారంటే ఇంకా తక్కువ ధరకు దొరుకుతుందను కున్నాను—" అన్నాడతను.

సూపర్బ్ వెహికల్ సార్! ఒక్క లీటర్‌కి 70 కిలోమీటర్లు తక్కువ దూరమా?" అడిగాడు యాదగిరి.

నాకు ఆ మోపెడ్ కంపెనీ వాడు దానిని పొగిడిన రోజు గుర్తుకొచ్చింది. వాడలా అబద్ధాలు చెప్పినందుకు ఆ తర్వాత మాకు కోపం వచ్చింది గానీ— వాడెందుకలా పొగిడాడో ఇప్పుడు తెలి సింది! బిజినెస్! అంతే!

ఓ వస్తువు ఎవడికి అంటగట్టా లంటే అలా పొగడక తప్పదు.

"మూడువేల అయిదొందలకిస్తారా?" అడిగాడతను మళ్ళీ.

"అందరం శాయిరామ్ మొఖం వేపు చూశాము. 'సరే' అనేసేట్లు కనిపిం చాడు నాకు. అడగ్గానే 'సరే' అంటే అవతలి వ్యక్తికి బండి మీద అనుమానం కలుగుతుంది కదా!

అంచేత నేనే కల్పించుకుని "నో ఒక్క పైస కూడా తగ్గదు అన్నాను.

అతను శాయిరామ్ వేపు చూశాడు. "అంతేనంటారా?" అన్నాడు వెళ్ళిపోడా నికి సిద్ధపడుతూ.

అందరూ ఖంగారుపడ్డారు.

"అంతే అంటే ఖచ్చితంగా అంతే అని కాదనుకోండి! కొంచెం అటూ ఇటూ..." అన్నాడు శాయిరామ్ ఛప్పున.

"మరతనెవరో ఒక్క పైస కూడా తగ్గడంటాడేం?" నావంక కోపంగా చూపుతూ అడిగాడతను.

రంగారెడ్డి సర్దిచెప్పడానికి ప్రయ త్నించాడు.

"అబ్బే అతనికేం సంబంధం లేదు లెండి."

"లేపోతే ఇక్కడెందుకు నిలబడ్డాడు?"

"పాపం అతని వస్తువేదో అమ్మిన ప్పుడు బాగా నష్టపోయాట్ట! అప్పటి నుంచీ ఎవరూ నష్టానికి అమ్మగూడదని మాట్లాడుతుంటాడు"

"సరే- అయితే చెప్పండి! మూడు వేల అయిదొందలకిస్తారా?"

శాయిరామ్ రెడ్డి పక్కకెళ్ళి మాట్లా డుకొచ్చారు.

"మూడువేల ఆరొందల కయితే ఇస్తాను" అన్నాడు శాయిరామ్.

"అక్ఖర్లేదు" అంటూ వెనక్కు తిరిగి బయల్దేరాడతను. గోపాల్రావ్ జనార్ధన్‌కి కన్నుగీటాడు జనార్ధన్ ఒక్క దూకు దూకి అతనికి అడ్డంగా నిలబడ్డాడు.

"అరె! ఫ్రెండ్‌షిప్‌లో అంత కోప మయితే ఎలాగండీ! మావాడు కూడా పంద రూపాయల కోసం ఫ్రెండ్‌షిప్ పాడు చేసుకుంటాడా ఏమిటి?" అన్నాడు చిరునవ్వుతో.

"ఫ్రెండ్‌షిప్పా? ఫ్రెండ్‌షిప్పేమిటి? ఇక్కడ నా ఫ్రెండెవరూ లేరే?" ఆశ్చ ర్యంగా అన్నాడతను.

"అదేమిటి నన్ను గుర్తు పట్టలేదా మీరు?" అన్నాడు జనార్ధన్ ఇంకేమ నాలో తెలీక.

"మిమ్మల్నా? మిమ్మల్నెక్కడా చూసిన గుర్తు లేదే?"

"భలేవారే! మనం ది గ్రేట్ ఓరి యంటల్ సర్కస్‌లో పక్కపక్కనే కూర్చోలేదూ?"

"నేనెప్పుడూ సర్కస్ కెళ్ళలేదు అన్నాడు చికాకుగా.

"హార్నీ! అది కూడా మర్చిపోయా రన్న మాట! అఫ్‌కోర్స్ మీకు మతిమ రపు ఎక్కువని మీరే చెప్పారప్పుడు"

"నాకేం మతిమరపు లేదు- మనం ఎప్పుడూ కలుసుకోలేంసలు"

"సరే పోనీండి! మీకు స్నేహభావం లేకపోయినా మావాడికుంది! అందుకే మీరు నా ఫ్రెండ్ అని నమ్మి ఆ వంద నష్టం కూడా భరించటానికి వప్పుకుంటు న్నాడు- మూడు వేల అయిదొందలూ కాష్ ఇచ్చి బండి తీసుకెళ్ళండి" అన్నాడు జనార్ధన్.

"స్నేహం కోసమని ఇంతింత నష్టాలు భరిస్తుంటే నువ్వు దెబ్బ తింటావ్ గురూ! ఈ సారికి పోతేపోనీలే గానీ నీ ఫ్యూచర్ గురించి చెప్తున్నా..." అన్నాడు రంగారెడ్డి నిష్ఠూరం నటిస్తూ శాయిరామ్‌తో.

"ఏమో గురూ! మొదటి నుంచీ స్నేహం అంటే ప్రాణం పెట్టటం అలవా టయి ఏడ్చింది" అన్నాడు శాయిరామ్ నొచ్చుకుంటూ.

"బండి మీద ఓ రౌండు కొట్టి చూస్తాను" అన్నాడతను.

"ఓ! హాయిగా చెక్ చేసుకోండి! ఎటొచ్చీ ఎక్కువదూరం వెళ్ళవద్దు...." అన్నాడు శాయిరామ్ భయంగా.

"ఇక్కడే మెయిన్‌రోడ్డుదాకా వెళ్ళి వస్తాను" అంటూ బండి స్టార్టు చేసుకుని నెమ్మదిగా నడపసాగాడతను.

అందరం గుండెలు బిగపట్టుకుని



చూడసాగాం.

"భలే పడ్డాడ్లే వలలో- ఇంకేం ఢోకా లేదు. శాయిరామ్ అదృష్టవంతుడు!" అన్నాడు జనార్ధన్.

అతగాడు మెయిన్ రోడ్ మీదకు వెళ్ళి తిరిగి వస్తుంటే గమనించాము అతని మొఖం. ఆనందంతో వెలిగిపో తోంది.

"హమ్మయ్య! ఇంక భయం లేదు! వాడు కొనేసినట్లే...." అన్నాడు రంగా రెడ్డి.

సరిగ్గా అప్పుడే అనుకోని ఘోరం జరిగిపోయింది. ఒక దుర్మార్గుడు, శాయిరామ్ సక్సెస్‌ని చూసి ఓర్వలేని వెధవ- తన చెడిపోయిన కొత్త టి.వి.యస్-50 మోపెడ్‌ని రిక్షా మీద వేసి రిక్షా వెనుక నుంచీ తోసుకెళ్తూ

ఎదురయ్యాడు-

అంతే! అయిదు నిమషాల్లో అతను మోపెడ్ తీసుకొచ్చి మామధ్యలో స్టాండ్ వేయటం. తన బాగ్ తీసుకుని పరగెట్టటం జరిగిపోయింది. అక్కడికీ జనార్దన్ యాదగిరీ అతని వెంట పడ్డారు. "కంట్రాక్ట్ అయింది గనుక బండి తీసుకుతీరాలని" అరుస్తూ. కానీ అతను కార్ల్ లూయీస్ గ్రాండ్ ఫాదర్ లాగా పరుగెత్తాడు. పరుగెత్తి మెయిన్‌రోడ్ మీద ఉన్న ఆటోలో కూర్చుని ఏం చెప్పాడో ఏమో గానీ— ఆటో గాల్లో తేలిపోతూ ఎగిరిపోయింది.

అందరం మళ్ళీ దిగాలుపడి కూర్చున్నాం.

సాయంత్రం అయిదవుతుండగా ఇంకో ఆటో వచ్చి శాయీరామ్ ఇంటి ముందు ఆగటం చూసి అందరం పరుగెత్తాము అక్కడకి.

తీరా చూస్తే ఆటో దిగింది మరెవరో కాదు, లక్ష్మయ్య!

"పేపర్ చూశానివాళ! మన మోపెడ్ అమ్ముతామని వేశారు కదా! సరే అమ్మటానికి రెండు మూడు రోజులు పడుతుంది కదా- అంతవరకూ వాడుకోవచ్చని వచ్చాను- అమ్ముతున్నారు గనుక బండి కండిషన్‌లో ఉండే ఉంటుంది కదూ?" అన్నాడు లక్ష్మయ్య బండి బ్రేకులూ, అవీ చెక్ చేసుకుంటూ.

మీ దగ్గరింకెవరిదో బండి ఉండాలి కదా?" పాలిపోయిన మొఖంతో అడిగాడు శాయీరామ్.

"నిన్నటి వరకూ ఉంది గానీ దాని ఓనర్‌కి ఎంత కొవ్వెక్కిపోయిందంటే రోజూ వచ్చి నా బండి నాకిమ్మని పేచీ పెట్టటం మొదలుపెట్టాడు. ఒకరోజు, రెండ్రోజులంటే ఊరుకుంటాం-. పోనీలే ఓనరు గదాని వదిలేస్తాంగానీ రోజూ పేచీ పెడితే వళ్ళు మండుతుందా, మండదా?" నన్నడిగాడతను.

"అవును మరి! ఎంత ఓనరయితే మాత్రం- అలా చిరాకు పెట్టేస్తుంటే ఎవరికయినా మండిపోతుంది!" అన్నానేను.

"అందుకే వాడి మీద పోలీస్ కంప్లెయింట్ ఇచ్చాను...."

అందరికీ ఆ మాటతో ఆసక్తి కలిగిందా కేస్ మీద.

"తరువాతేం జరిగింది?" అడిగాడు రంగారెడ్డి.

"ఏముందీ పోలీసులు ఓనర్‌ని లాక్కొచ్చి లాకప్‌లో పడేశారు గానీ తరువాత వాడు చెప్పిన విషయాలన్నీ విని జాలిపడి మా ఇద్దరికీ రాజీ కుదిర్చారు. దాని ప్రకారం ఇవాళ పొద్దున్న బండి ఓనర్ కిచ్చేయమన్నారు. నేను పెద్ద మనిషిని కాబట్టి ఇంక బావుండదని ఇచ్చేశాను"

"అవును! అదే ఇంకొకరూ ఇంకొకరూ అయితే అలాంటి పేచీకోరుకి అసలు బండి రిటర్న్ ఇవ్వరు" అన్నాడు గోపాల్రావ్.

"సరే- ఈ బండి మాత్రం ఎల్లుండి ఇచ్చేస్తాను- ఈలోగా ఇంకెవరయినా కొనడానికి వస్తే నా అడ్రస్ ఇవ్వండి-" అన్నాడు స్టార్ట్ చేసి బండి మీద కూర్చుంటూ!

అందరం అతనికి అడ్డం పడిపోయాం.

"బాబ్బాబు! ఈ బండి తీసుకెళ్ళకు- నానా అవస్థలూ పడి దీన్ని నడిచేట్లు చేశాం నిన్నే! ఇప్పుడు అమ్మలేకపోతే ఇంక జన్మలో దీనిని అమ్మటం సాధ్యం కాదు" అన్నాడు శాయీరామ్.

"పోనీ రిపేర్ వస్తే ఫిఫ్టీ-ఫిఫ్టీ వేసుకుందాంలే! ఇదే ఇంకొకరయితే అసలు ఒక్క పైసా కూడా నేను ఖర్చుచేయను...."

"గురూగారూ! అంత మాటనకండి! అందరం కలిసి ఏలాగోలా నానా తిప్పలూ పడుతున్నాం దీన్ని అమ్మటానికి- దీన్ని వదిలేయండి! మీకు తల్చుకుంటే బళ్ళకేం కొదవ? ఎవరొక ఓనరు దొరక్కపోడు కదా-"


లక్ష్మయ్య చిరాగ్గా బండి దిగాడు.

"మరా సంగతి ముందే చెప్పరేమయ్యా! నా టైమ్ వేస్ట్ చేశారు? బండి ఓనర్ అయాక 'డిసెన్సీ' నేర్చుకోవాలి బ్రదర్! ఇలా చిరాకు పెడితే రెండో సారి ఇంకెవరి దగ్గరా బండి తీసుకో బుద్ధి కాదు నాకు.... వస్తా! ఆ పక్క కాలనీలోని ఇంకోకతను కూడా ఇవాళ్టి పేపర్లోనే బండి అమ్ముతున్నట్లువేశాడు, అతను నాకు బెస్ట్ ఫ్రెండ్ లే! పైగా ఓసారి నేనాతనికి చాలా సహాయం కూడా చేశాను- సిగిరెట్ వెలిగించుకోడానికి లైటర్ అడిగితే ఇచ్చాను! ఇంత స్నేహం ఉన్నప్పుడు 'బండి ఇవ్వను' అని అనలేడు కదా.... వస్తా...." అంటూ వెళ్ళిపోయాడు.

అందరం 'హమ్మయ్య' అంటూ తేలిగ్గా గాలి పీల్చుకున్నాం.

వారం రోజులు గడిచిపోయాయి.

"వారం రోజులు గడచిపోయినా మోపెడ్ కొనడానికి ఎవరూ రాకపోయే



సరికి మాకు భయం వేసింది. శాయీరామ్ డిగులుపెట్టుకున్నాడు.

"అదింక అమ్మడం మనవల్లకాదు-" అన్నాడు దిగులుగా.

హఠాత్తుగా ఆరోజు నిసారీగాడు వూడిపడ్డాడు.

"ఛలో- జల్దీ ఛలో-" అన్నాడు మా దగ్గరకొచ్చాడు.

"ఎక్కడికి?" అడిగాము మేము.

"అజమ్‌భాయ్- వాళ్ళ ఫ్రెండు మిల్‌కే, ఏక్ మోపెడ్ అమ్మింది! కైసా బేచే పూఛ్‌లేంగే..."

అందరం కలిసి ఆటోలో అల్ఫా హోటల్ పక్కనున్న అజమ్ భాయ్ బుక్‌స్టాల్‌ని చేరుకున్నాం. బలవంతంగా అజమ్‌భాయ్‌ని అల్ఫాలోకి లాక్కెళ్ళి ఛాయ్ తాగించాము.

"ఇప్పుడు చెప్పు గురూ! నువ్వూ మీ ఫ్రెండూ కలసి మోపెడ్ ఒకటి అమ్మారట! ఎలా అమ్మారు?"

"ఎందుకు ఖాయీరామ్ కూడా అమ్మేస్తున్నాడా?" అడిగాడతను.

"అవును"

"అది అమ్మటం చాలా కష్టం!" అన్నాడు అజమ్ గంభీరంగా.

"కానీ నువ్వూ మీ ఫ్రెండ్ నిన్న అమ్మారని నిసార్‌మియా చెప్పాడుగా?"

"చాలా ఫ్లూక్‌బాయ్! అదృష్టం! అంతే!"

"అంతే?"

"మోపెడ్‌ని బ్రోకర్ దగ్గరకు తీసుకెళ్ళాం! అతను అది చూసి ఇనుప కొట్లల్లో అయితే కిలోల్లెక్క కొనే అవకాశాలున్నాయని చెప్పాడు. వెంటనే ఇనుప కొట్లకి తీసుకెళ్ళి కిలోల్లెక్క అమ్మేశాం. మూడొందల పాతిక రూపాయలు వచ్చింది- మా ఫ్రెండ్ చాలా సంతోషించాడు...."

హఠాత్తుగా జనార్ధన్‌కో ఉపాయం తట్టింది?

"అవును! మన మోపెడ్ కూడా బ్రోకర్స్‌కమ్మేదాం" అన్నాడతను.

"అవ్! బెస్ట్ అయిడియా—"

"అప్పటికప్పడే అందరం కలసి ఆటోలో ఇంటికెళ్ళి మోపెడ్‌ని తీసుకుంటూ ఓ బ్రోకర్ షాపుకెళ్ళాం.

అతను మోపెడ్‌ని టెస్ట్ చేశాడు. ఓ రౌండ్ కొట్టాడు దాని మీద.

తిరిగి వచ్చి "రెండు వేలు ఇస్తాను" అన్నాడు.

ఖాయీరామ్‌కి ఏడుపు ముంచుకొచ్చింది, "నెల కిందట అయిదువేలు ఇప్పుడు రెండు వేలకు సమానమా?" అన్నాడు దీనంగా

అందరం ఇంకో బ్రోకర్ షాప్‌కి బయల్దేరాం

అతను మా మోపెడ్‌ని చూస్తూనే "పదిహేను వందలు" అన్నాడు. మాకు మతిపోయినట్లయింది.

"అదేమిటి అవతల షాపతను రెండు వేలిస్తానన్నాడుగా?" అడిగాడు రంగా రెడ్డి.

"వాడు మెంటల్ హాస్పిటల్ పేషెంట్ అయుంటాడు! లేపోతే! రెండు వేలు ఇవ్వటమేమిటి?" అన్నాడతను చిరునవ్వుతో.

మరో షాపుకి వెళ్ళాం హాలోమని.

అతను బండి మీద ఓ రౌండ్ కొట్టి వచ్చి "నా కొద్దీ బండి!" అన్నాడు తెగేసినట్లు.

"ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్ధన్.

"కిందటిసారి ఈ బండి కొని దారుణంగా పదివేలు నష్టం వచ్చింది!" అన్నాడతను.

"దీని ఖరీదే అయిదు వేలయితే పది వేలు నష్టం ఎలా వచ్చింది?" కోపంగా అడిగాడు జనార్ధన్!

"అదే నాకిప్పటి వరకూ తెలియటం లేదు- ఎలా వచ్చిందో- బహుశా ఒక్కొక్క పార్టూ రెండు మూడు సార్లు వేయించి ఉంటాను—"

అక్కడి నుంచి మరో రెండు షాపులకు కూడా తిరిగాక మాకు దాన్ని రెండు వేలకంటె ఎక్కువకు అమ్మలేమని తెలిసింది.

అంచేత రెండువేలు ఇస్తానన్న బ్రోకర్ దగ్గరకే వెళ్ళాం మళ్ళీ.

"ఏం కావాలి?" అడిగాడతను.

"ఇందాక మోపెడ్ చూపించాం కదా- రెండు వేలు యిస్తానన్నారు మీరు..."

"అది ఇందాక సంగతి!" అన్నాడతను తాపీగా.

"అంటే?" ఆశ్చర్యంగా అడిగాడు జనార్ధన్.

"ఇప్పుడు పదిహేను వందలే ఇస్తాను-"

"అదేమిటి? ఇంతలోనే రేటెందుకు మారిపోయింది?"

అమెరికాలో డాలర్ ధర పడిపోయింది"

"ఇంకో అరగంటాగితే ఇంకా పడిపోతుంది!" అన్నాడతను. ఇంక అతనితో లాభం లేదని అందరం మళ్ళీ మోపెడ్‌ని తోసుకుంటూ బయల్దేరాం.

కాస్త దూరం నడిచామో లేదో మా కెదురుగ్గా ఓ కొత్త 'ఆటోమొబైల్ బ్రోకర్స్' అనే బోర్డ్ కనిపించింది. అది ప్రారంభించి రెండు మూడు రోజులే అయిందనటానికి నిదర్శనంగా పూలదండలు ఇంకా సగమే ఎండి కనిపించాయ్.


"ఇగో- ఈడు కొత్తాడులెక్క ఉన్నాడు భాయ్! మీరేమీ మాట్లాడకండి! నేను సెటిల్ జేస్తా!" అన్నాడు యాదగిరి

అందరం యాదగిరివెంబడి ఆ షాపులోకి నడిచాము.

సర్దార్జీ మమ్మల్ని చూస్తూనే చిరునవ్వుతో ఆహ్వానించాడు.

"క్యా హోగా?" అన్నాడు హిందీలో.

"ఏ మోపెడ్ బేచ్‌నే ఆయే...." అన్నాడు యాదగిరి.



"కిత్‌నేమే బేచ్‌నా హై?" అనడిగాడతను బయటికొచ్చి మోపెడ్‌ని పరీక్షిస్తూ.

"త్రీ అండ్ హాఫ్ తౌజెండ్స్" అన్నాడు ఖాయీరామ్, రెడ్డి ప్రాంప్టింగ్ వింటూ.

"సాడేతీన్?" ఆశ్చర్యంగా అన్నాడు సర్దార్‌జీ.

అని మోపెడ్ స్టార్ట్‌చేసుకుని ఓ రౌండ్ కొట్టివచ్చాడు.

"తీన్‌హజార్ దూంగా!" అన్నాడు మావంక చూసి. అందరికీ గుండెలు ఆగిపోయినంత ఓ క్షణంపాటు! 'నిజంగా అతనన్నది మూడువేలు' అనేనా' అనడిగాడు గోపాల్రావ్ రహస్యంగా.

"అవును!" అన్నాడు రెడ్డి.

"సర్దార్జీకేమీ మతి భ్రమించ లేదు కదా?" అన్నాడు జనార్ధన్ రహస్యంగా.

"మూడువేల రెండొందల్ - అన్నాడు యాదగిరి.



అందరికీ యాదగిరిమీద ఒళ్ళుమండిపోయింది రాకరాక వచ్చిన అమృతమైన బేరాన్ని అతను చెడగొట్టేస్తున్నాడనిపించింది. అతని వీపుగోకాడు శాయీరామ్ వప్పుకోమన్నట్లు.

"ఒక్క పైసాకూడా ఎక్కువ ఇవ్వన్-" అన్నాడు సర్దార్జీ-

"ఠీక్ హై! పైసలుఇవ్వ-" అన్నాడు యాదగిరి.

సర్దార్జీ ఓక్షణం ఆలోచించాడు.

"ఇప్పుడుకాదు! రేపు భాయ్ వస్తాడు అప్పుడు" అన్నాడు అనుమానంగా.

మా గుండెల్లో బోలెడు రాళ్ళుపడ్డాయ్

"అట్లా అందేకాద్సార్! ఇతనిప్పుడు అర్జంటుగా ఈ బండి అమ్మటానికి కారణం ఏమిటనుకుంటున్నారు? భార్య సీరియస్‌సార్! ఆపరేషనచేయాలి! డాక్టర్‌కి రెండువేలు ఫీజుకట్టాలి- ఇంకా మందులకీ మాకులకికూడ డబ్బుకావాలి! లేపోతే ఇంత మంచిబండి, ఇంతకొత్తబండి అమ్ముతారా ఎవరయినా? నో! నెవర్ సార్! ఈ రేటుకి ధస్తేఅమ్మరు-"

సర్దార్జీ మళ్ళీ ఆలోచనలో పడ్డాడు.

"ప్లీజ్ సర్దార్జీ ప్లీజ్!" అన్నాడు శాయీరామ్ ఇంకాఆలోచింపజేస్తే ప్రమాదమని.

"అచ్చా! ఠీక్‌హై-" అంటూ కాగితాలమీద శాయీరామ్ సంతకాలు తీసుకుని రిజిష్ట్రేషన్ పుస్తకం వగైరాలు ఓసారి చూసుకుని- మూడువేలూ లెఖ్ఖపెట్టి ఇచ్చాడు. ఇచ్చిందేఆలస్యం వణుకుతున్న కాళ్ళతో అందరం రోడ్డుమీదకొచ్చాం.

"గురూ! వాడు ఏ క్షణంలోనయినా మనసు మార్చుకుని- నాడబ్బు నాకిచ్చేయమని వెంబడి పడవచ్చు-" అంచేత అందరం విడిపోయి ఎవర్దారిన వాళ్ళు బస్సుల్లో ఇంటికి వెళ్ళిపోదాం పదండి!" అన్నారు జనార్ధన్.

వాడి ఆలోచన అమృతమనిపించింది మాకు.

మరుక్షణంలో ఎవర్దారిన వాళ్ళు విడిపోయి బస్సుల్లో కాలనీ చేరుకున్నాం! ఆ రాత్రి యాదగిరి మళ్ళీఅందరిని పిలిచాడు

"చూడుగురూ! సర్దార్జీ కొత్తోడుగనుక మనబండి కొన్నాడు. రేపు ఆయన తమ్ముడు వచ్చేఁతండే మనగురించివచ్చి పైసల్ వాపస్ తీసుకొనికి కోషిష్‌జేస్తడు కనుక శాయీరామ్ అన్న గడ్డంగిట్ట తగిలించుకుండే గుర్తుపట్టలేరు-" అన్నాడు.

"అవునుమనందరంకూడా కొన్నాళ్ళపాటు ఆ సర్దార్జీ షాపు ముందు నుంచీ నడువకూడదు-" అన్నాడు రంగారెడ్డి.

అప్పటికప్పుడే కాలనీ కుర్రాళ్ళందరికీ సర్దార్జీలెవరైనా వచ్చి శాయీరామ్ ఇల్లు అడిగితే ఎలా తెలీదని చెప్పాలో ప్రాక్టీస్ చేయించాము.

ఓరోజు గడిచిపోయింది. శాయీరామ్ మా కాలనీ మేకప్‌మేన్ వెంకటేశ్వర్రావ్‌నడిగి ఓ గడ్డం తెచ్చుకుని తగిలించుకున్నాడు. మేమందరం క్రాఫ్‌లుమార్చేసుకున్నాం అనుకున్నంతా జరగనేజరిగింది.

ఆ రోజు సాయంత్రం ఇద్దరు సర్దార్జీలూ మోటార్ సైకిల్‌మీద కాలనీలోకొచ్చారు. పిల్లలు ఆడుకుంటున్న చోటకెళ్ళి శాయీరామ్ కాఘర్ కహాహై?, అని అడగడం వినిపించింది మాకు.

"మాకు తెలీదు!" అని చెప్పేశారు పిల్లలు ముక్తకంఠంతో.


వాళ్ళు నెమ్మదిగా కాలనీ స్టేజీదగ్గర కొచ్చి సినిమాస్క్రిప్ట్ రాస్తోన్న చంద్రకాంత్‌భట్టోపాధ్యాయ దగ్గరకెళ్ళారు.

అతనేదో మాట్లాడి తెలీదని చేతులూపి పంపించివేశాడు. వాళ్ళు అయినా నిరాశపడకుండా అన్ని ఇళ్ళనంబర్లూ వెతికి శాయీరామ్ ఇల్లు కనుక్కున్నారు. కిటికీల్లోనుంచి ఆ వ్యవహారమంతా చూస్తున్న మాకు టెన్షన్ పెరిగిపోతోంది.

పావుగంట తలుపుకొట్టాక శాయీరామ్ గడ్డం తగిలించుకుని బయటికొచ్చాడు. వాడొక్కడే మాట్లాడితే ఖంగారుపడి ప్లానంతా ఎక్కడపాడు జేస్తాడోనని నేనుకూడా కళ్ళజోడు పెట్టుకుని వాడి దగ్గరకెళ్ళాను.

"హమ్‌కో మోపెడ్ బేచాహై శాయీరామ్ నామ్‌సే- అడ్రస్‌తో యేహీహై! అంటున్నాడు సర్దార్జీ.

మోపెడా? ఎవరమ్మారు? శాయీ



రామా? ఆ పేరుగలాళ్ళెవ్వరూ లేరు- అన్నాడు శాయీరామ్.

"ఏంకావాలిట?" అడిగాను నేను ఏమీ తెలియనట్లు శాయీరామ్‌ని.

ఎవరో శాయీరామ్ అని మోపెడ్ అమ్మారుట వీళ్ళకు-"

"మగీ అడ్రస్...." గొణిగాడు సర్దార్జీ.

"నిర్భయ్ నగర్ కాలనీ పేరుతో రెండు మూడు కాలనీలున్నాయ్- అక్కడెవరయినా ఉన్నారేమో-" అన్నా నేను.

"ఎక్కడ?" అడిగాడు సర్దార్జీ ఆత్రుతగా.

"నాకూ తెలీదు! ఒకటిబాంబేహైవేలో ఉన్నట్లుగుర్తు! ఇంకొకటి నిజామాబాద్ రోడ్‌మీదెక్కడో ఉండాలి! మరొకటి నాగార్జునసాగర్ రోడ్‌మీద...'

సర్దార్జీ ముఖం పాలిపోయింది.

"బహుత్ నుక్‌సాన్ హోగయాభయ్ హమారా! అన్నాడు దీనంగా.

"ఎందుకు? ఏంజరిగింది?" అడిగాడు శాయీరామ్.

"ఆ శాయీరామ్ అనేదొంగరాస్కెల్ మాకు మోపెడ్ అంటగట్టి మూడువేలు తీసుకుని పారిపోయాడు తీరాచూస్తే అది

పదిహేనువందలకంటే ఎక్కువ చేయదట! పైగా ఇప్పుడు అసలుదాన్ని కొనే వారే కనిపించటంలేదు....."

"ఆయ్యోపాపం" అన్నాడు శాయిరామ్,

"పాపం! మీకు చాలా నష్టం అనుకుంటాను! " అన్నాను నేనూ సానుభూతి ఒలకబోస్తు.

"నిజంగా నాకు మోపెడ్ అమ్మింది నువ్వు కాదా?" అనుమానంగా అడిగాడు సర్దార్‌జీ. శాయిరామ్ గడ్డం వంక చూస్తూ.

శాయిరామ్ చిరునవ్వు నవ్వాడు.

"అరే భయ్యా! నాకసలు మోపెడ్ అనేదే లేదు? ఇంక అది అమ్మే ప్రసక్తి ఎక్కడిది?" అన్నాడు నా వంక చూస్తూ.

"అవును! మా కాలనీలో అసలెవరికీ మోపెడ్ లేదు! ఎవరూ ఇంక కొనరు కూడా?" అన్నాన్నేను ఏదొకటి మాట్లాడాలని!

"అచ్చం మీలాగానే ఉన్నాడతను కూడా! కాని గడ్డం లేదప్పుడు" అన్నాడు సర్దార్‌జీ ఇంకా శాయిరామ్ వంకే అనుమానంగా చూస్తూ.

శాయిరామ్ ఈసారి గట్టిగా నవ్వాడు నేనూ గట్టిగా నవ్వక తప్పలేదు...

"నేను చిన్నప్పటి నుంచీ పెంచుతున్నానీ గడ్డం! కావాలంటే ఇతని నడగండి!" అన్నాడు నావంక చూపుతూ.

"అవునవును! అయిదో క్లాస్ చదివేప్పటి నుంచీ గడ్డం ఉంది ఇతనికి!" అన్నాన్నేను.

"అయిదో క్లాసులోనే గడ్డం వచ్చాయ్?" అన్నాడు సర్దార్జీ ఆశ్చర్యంగా.

"అఫ్‌కోర్స్- అఫ్‌కోర్స్- వీడు అయిదో క్లాస్ చదివేటప్పటికి వీడి వయసు పదిహేడు- అన్ని క్లాసులూ రెండేళ్ళు మూడేళ్ళు చొప్పున చదవాల్సి వచ్చింది" అన్నాను తప్పు కప్పిపుచ్చుకోటానికి.

సర్దార్జీ మొఖం హఠాత్తుగా కోపంగ్గా మారిపోయింది. కళ్ళుఎర్రబడిపోయినయ్

"ఆ శాయిరామ్ ఎక్కడకుపోతాడ్ నేనుచూస్తా! ఎక్కడయినా కనబడితే ఖతమ్‌చేస్తా" అన్నాడు కత్తిమీద చేయి వేస్తూ.

శాయిరామ్ వణికిపోతున్నట్లు తెలుస్తూనే ఉంది నాకు.

"అవును! అలాంటి వాళ్ళను మర్డర్ చేయాల్సిందే!" అన్నాన్నేను కూడా సపోర్ట్ చేస్తూ. సర్దార్జీలిద్దరూ వెళ్ళిపోయారు.

శాయిరామ్, యాదగిరి ఆ తరువాత నెల రోజుల వరకూ ఆఫీస్‌కెళ్ళ లేదు.

శెలవు పెట్టి ఇంట్లో కూర్చుండిపోయారు.


తరువాత ఓరోజు మేమందరం కలసి ఎగ్జిబిషన్‌కి వెళ్ళి వస్తూంటే ఎవరో ఒకతను శాయిరామ్, మోపెడ్‌ని రిక్షా మీద తీసుకెళ్తూ చెమటలు తుడుచుకుంటూ కనిపించాడు.

"హమ్మయ్య! ఇంక మనకి భయం లేదు! సర్దార్జీ మోపెడ్‌ని వీడికెవడికో అమ్మేశాడు. ఇంక మనకోసం వెతకడు!" అన్నాడు శాయిరామ్ ఆనందంగా.

అందరం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్నాం. ○



అవసరాల రామకృష్ణారావు కథలు



తమముగసిరి తగలేసిరి

పాసెంజరు ఏ ముహూర్తంలో నడుస్తూందో నాకు తెలీదు గాని నాకు మాత్రం అరవై నాలుగు నడుస్తోంది. ఆరోగ్యం గల మగాడికి అదో వయసా! అమాత్రం జ్ఞానముంటే ఆడది గాడిదెందు కవుతుందీ, మా ఆవిడ అటువైపు తిరిగి పడుకోడం మొదలెట్టి ఆరు నెలలు దాటింది మరి!

నా ఎదుటి బెర్త్ మీద పడుకున్న పడుచు పైట చెంగు ఫానుగాలికి పక్కకి తొలిగింది. రెండో కన్నుకూడా వెంటనే కాటరాక్ట్ ఆపరేషన్ చేయించుకోవాలని పించింది. ఆ కనపడిన దానికే గుండె వేగం ఎక్కువైంది. ఆడదాని ఒంపు సొంపులే మగ శవంకయినా ఊపిరి తిత్తులు! పోతన అంతటి భాగవతోత్త ముడికే తప్పలేదు, ఎంతగా ఏం కంట బడి మనసుకి నాటుకుపోయిందో! లేక పోతే రాస్తాడా,

'చక్షురుత్సవదాయి, చన్నుదోయి!' అని.

"యోగా అండ్ సాధనా" అనే బొందు బుక్కు చేతుల్లోకి తీసుకున్నాను. ఎప్పుడు దేని ఉపయోగం తెలుసు కొస్తుందో! దాని చాటుగా ఆ సుందర దృశ్యం పరికిస్తే మరి నన్ను అడిగే వాడుండడు కదా! ఆ హడావిడిలో పుస్తకం పక్కకిపడి చిన్న చప్పుడైంది. ఆ నిద్రలోనే ఓ తిరిగిలి, బట్ట సరిచేసు కుని అటు తిరిగిపోయింది ఆ వయారి. దిక్కుమాలిన పుస్తకం ఎంతటి అవకా శం చేజార్చింది, అని తిట్టుకున్నాను.

స్టేషనుకి దిగబెట్టడానికి వచ్చిన మా బావమరిది కొనిచ్చిన నిర్వాకం అది. బాగుండదని లోపంపెట్టేను. ఓ సారి అటూ ఇటూ తిప్పకపోలేదు కూడా. అసలా ఇంట్రడక్షనే మహా గొడవ గొడవగా ఉంది.

యోగా అంటే కంట్రోలు అని అర్థంట. పుస్తకాలు పెట్టే పుర్రాకులు కాకపోతే ఈ లోకంలో ఎవరికైనా ఎప్పుడైనా ఎందులోనైనా కంట్రోలు ఉండి ఏడిసిందా అని. పరమ నాస్తికు లైనా సూర్య చంద్రుల్ని ప్రత్యక్ష ప్రమాణాలుగా అంగీకరించక తప్పదే, మరి ఆ యిద్దరు పెద్ద మనుషులకైనా కేరక్టరు ఉండి చచ్చిందా అని!

దేవుడనే వాడే ఉంటే, భజన అనేదే ఆయనకి పరమావధి అయితే, మనిషి అనే వాడికి చేతులు మాత్రమే యిచ్చి చెరో తాళపు చిప్పా యిచ్చి "ఆగకుండా వాయించర్రా!" అని పురమాయిస్తే పోలే? ఇన్నిన్ని రంగులూ రుచులూ యిచ్చి, వెరైటీయా వ్యామోహాలూ కల్పించి పంచేంద్రియాలూ మనసూ సృష్టించి "అవన్నీ ఒదులుకుని నన్ను కలుసుకోవడమే మీ జీవితాశయం" అని చెప్పడం కంటె లోకంలో మరో అల్లరి ఉందా! మానవమాత్రుడనే వాడికి ఆచ రణ సాధ్యం కాని యీ యోగసూత్రాలు దేనికోసమని!

చేయూతగా కాకపోయినా మా బావ మరిది బహుమతి తలదిండుగా పనికి రావ డంతో నా కినుక క్రమంగా కునుకుగా మారింది. నాంపల్లి స్టేషనుకొచ్చిన మా. వాడు నన్ను వెతుక్కుంటూ కంపార్టు మెంటు ఎక్కి నిద్ర లేపే దాకా నాకు తెలివి రానే లేదు!

ఓ ఫ్రెండు కొడుక్కి కావలసిన ఊరికి బదిలీ చేయించే ప్రయత్నంలో హైదరాబాదు రావలసి వచ్చింది. ఎలాగా మా మూడో అబ్బాయి మురళీధరానికి పోలీసు డిపార్టుమెంటులో అక్కడే ఉద్యోగం గనక, వాడి దగ్గర నాలుగు రోజులు ఉన్నట్టూ ఉంటుంది, వాడికి తెలిసిన పై ఆఫీసర్ల ద్వారా నేనొచ్చిన

పని అయినట్టూ ఉంటుందని బయల్దేరాను. ఇంతకీ మా కోడలు రాజేశ్వరి పైదేం కాదు, మా రెండో చెల్లెలు సుబ్బులు కూతురే అది. మా బావ పోయాక సుబ్బులు వాళ్ళ దగ్గిరే ఉంటోంది. మా వాడికి ముగ్గురు పిల్లలు. ఇంతమంది అప్తులతో గడపడానికి ఇంతకన్న మంచి అవకాశం ఎక్కడుంది! సర్వీసులో ఉన్నంత కాలం వీలైనంత వరకూ ఆఫీసులో నిద్రపోతూనే గడుస్తుందేమో కాలం, రిటైరు అయాకనే కదా ఎవరికైనా మెలుకువ వచ్చి, సరదాగా నాలుగు ఊళ్లూ చక్కర కొట్టుకు రావాలని ఉండేది!


అదృష్టవశాత్తూ నేనక్కడికి వచ్చిన పని దివ్యంగా జయప్రదం అయింది. అయిదేళ్ళ తర్వాత మా మురళీధరం కుటుంబాన్ని మరోసారి నిశితంగా పరిశీలించే అవకాశం కూడా కలిగింది. మా పెద్ద మనుమడు న్యూ కాలేజీలో బి.కాం. వెలిగిస్తున్నాడు. రెండోవాడు ఇంటరు ఫేలై సప్లిమెంటరీకి కట్టాడు. మధ్యది ఆడపిల్ల. దానికి లోకజ్ఞానంమీద ఉన్న చొరవ చదువుమీద ఉన్నట్టు కనపడదు. మా కోడలు రాజేశ్వరి పెళ్ళికి ముందే బియ్యే బియ్యీడీ అనిపించుకుంది. టీచరుగా పని చేస్తూ ఎమ్మేకి కడుతోంది.

ఇంట్లో పని మనుషుల సంఖ్య ఇంటి వాళ్ళ సంఖ్య కంటె ఎక్కువ. నీళ్ళు తెచ్చి పోసేది ఒకడు. అంట్లు తోమేది ఒకర్తి. బట్టలు ఉతికి ఆరేసే జంట వేరు. బజారు పని చూసేది ఇంకొకరు. మా వాళ్లెవరూ ఇటు పుల్ల అటు తీసి పెట్టే అలవాటు ఉన్నవాళ్ళు కారు. వీళ్ళ కోసం వచ్చే ఫ్రెండ్స్ సంఖ్య కూడా తక్కువేం కాదు. ఎప్పుడూ రేడియో అలా వాగుతూనే వుంటుంది. కృష్ణమాచారి ఎప్పుడూ అరుస్తూనే వుంటుంది. (నల్లగా వుంటుందని వాళ్ళ పెంపుడు కుక్కకి ఆ పేరు పెట్టుకున్నారట) కాలింగ్ బెల్లు ఎప్పుడూ అలా మోగుతూనే వుంటుంది. ఇంతెందుకు అది ఇల్లు కాదు, కోళ్ళఫారం!

రెండు మూడేసి ఏళ్ళ తేడా వయసున్న పిల్లలు గనక ముగ్గురూ ఎప్పుడూ దెబ్బలాడుకుంటూ వుండడంలో నాకేం వింత కనపడలేదు. కాని వాళ్ళలో ఏ ఒక్కరిలోనూ ఏ ఒక్క విషయంలోనూ మా సుబ్బులుకే సరిపడదు! ఇక ఎదుట మావాడి ఆఫీసరు ఉన్నా సరే, మొగుడు మాట్లాడే ప్రతి ముక్కనీ ముక్క ముక్కలు చెయ్యడమే మా కోడలి ఆదర్శం. మావాడైనా ఊరుకుంటాడా, ఈగవాలితే జోడిచ్చుకు కొట్టే రకం. పోనీ మా సుబ్బులయినా కూతుర్ని వెనకేసుకు వస్తుందంటారా అది అష్టోత్తరం మొదలెడితే ఇది సహస్రనామం అందుకుంటుంది.

ఎదుటివాళ్ళు తమ మాట ఏ మాత్రం చెవిని పెట్టరని స్పష్టంగా తెలిసినా తమ అభిప్రాయం వీలైనంత గట్టి గొంతుకతో బయటపెట్టి తీరాలని ఆ యింట్లో ప్రతి ఒకరూ తీర్మానించుకుని ఉండాలి. అంతే కాదు. తెలిసిన విషయంలోనే తల దూర్చాలనే నిబంధన గాని చిన్నా పెద్దా తారతమ్యం గమనించాలనే నియమం గాని వాళ్లెవరూ పాటిస్తున్నట్టు లేదు.


చెప్పకేం, నేను కని, పెంచి, చదువు చెప్పించిన మురళీధరం కుటుంబమేనా



ఇదని, కాస్త బాధ కలిగింది నాకు. కుర్రాళ్ళకి కాపోతే పెద్దాళ్ళకైనా ఉండొద్దూ? మొగాళ్ళకి కాకపోతే ఆడాళ్ళకైనా తెలియొద్దూ? ఇందర్ని పెంచి ఇంతింత వాళ్ళని చేశాం, ఇలాగే తగలెట్టుకున్నామా మా సంసారాలు! ఇదేం ఇల్లా, పిండిమిల్లా? ఇద్దరూ రెండు చేతులా ఎంచక్కా ఆర్జించుకుంటున్నారు. తన కోడలితో పడక మాటామాటా వచ్చి ఇక్కడ స్థిరపడిందిగాని మా సుబ్బులికి దాని అత్తారిచ్చిన చచ్చినంత ఆస్తి ఉండనే ఉంది. ఇళ్ళద్దెలే వస్తాయి, నెలకి వెయ్యికి పైగా. ఎందరు తెచ్చింది కలుపుకుంటే నిలుస్తుంది ఈ సత్రపు కొంప! అయినా మరీ ఇంత ఖర్చా? నిన్న మొన్నటి గుంటముండ ఆ మనవరాలు సువర్ణకి రెండు బీరువాల బట్టలా! ఇంటరు ఫేలైన ఆ తుంటరి వెధవకి రెండొందల టెన్నిస్ రాకెట్టా! ఇలా ఏది గమనించినా, ఏ మాత్రం తల పోసినా నా బుర్ర వేడెక్కిపోయేది. వేడెక్కిన బుర్ర ఊరుకోదు కదా, ఏదో వాక్రూపాన అది నోటి ద్వారా ఇవతల పడితే గాని నిలబడలేదు కదా!

ఆ మాటంటే వాళ్ళకి కోపమొస్తే నే చెప్పలేను గాని సాధారణంగా ఈ ఆడాళ్ళకి బుర్ర తక్కువని నా ఉద్దేశం. ఆలోచనతో సంబంధం లేని, రుజువూ సాక్ష్యాలతో ప్రమేయం లేని, ప్రయోజనంతో పరిమితంకాని విషయాలే వాళ్ళని ఆకర్షిస్తాయి. అందుకే వాళ్లే ఎక్కువగా మంచిరోజులూ, మొక్కులూ, బొట్టు తాంబూలాలూ అంటే పడి చస్తారు. ఏడాదికి ఏ రెండు మూడు సార్లో కట్టుకునే పట్టు చీరకోసం ఏడాది పొడుగునా మొగుడ్ని వేధించేది వాళ్లే. చదువుకున్న కొద్దీ ఈ మూర్ఖత్వం మరింత పెరుగుతోందేగాని తగ్గడంలేదు. అందుకే స్త్రీలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి "ఆసిరమ్మ అద్భుతాలు"లాంటి తెలుగు సినిమాలు. ఈ సంగతి ఇప్పుడింతగా ఎందుకు చెప్పానంటే ఈ యింట్లో కాస్తయినా నా మాట వినే వెర్రి వాళ్ళు వాళ్ళయినా కాకపోతారా అని నా శోధనా

అందమైన కుక్కపిల్ల



ఓ అందమయిన కుక్కపిల్లను నడిపించుకెళ్తున్నాడోవ్యక్తి.

రామారావ్‌గారు కుక్కపిల్లను చూచి ముచ్చటపడి "చూడండి! వంద రూపాయలిస్తాను! ఆ కుక్కపిల్ల నా కిస్తారా?" అని అడిగారు.

"సారీసార్! ఇవ్వను! మా ఆవిడకిదంటే ప్రాణం! ఒక్క క్షణం కనబడకపోతే ఏడ్చేస్తుంది—" అన్నాడతను.


రామారావ్‌గారు నిరుత్సాహపడి నాలుగడుగులు వేశాక ఆ వ్యక్తి పిలవటం వినిపించి ఆగారు. ఆ వ్యక్తి కుక్కపిల్లను తీసుకుని వెనక్కువచ్చాడు.

"చూడండి! రెండొందలిస్తే కుక్కపిల్ల నిచ్చేస్తాను- మా ఆవిడ ఏడిస్తే ఏడవనీండి!" అన్నాడతడు.

నడుస్తోంది."

"మీరేం చెబుతున్నారో నాకొక్క ముక్క అర్థంకావడం లేదు మామయ్యా! అది సరేగాని మీ హేండ్ బాగూ సూటుకేసూ సర్దుకోడం పూర్తయింది కద?"

దిక్కుమాలిన సూట్‌కేసు, అదెంతలో సర్దుకోవాలి, సాయిలా పాయిలాగా, చడీచప్పుడూ లేకుండా ఓ యిల్లు సర్దుకురావడంలోనే ఉంది ఎక్కడలేని నేర్పరితనమూ! ఎందుకలా చూస్తావ్, కుటుంబ క్షేమం కోరి, పెద్దవాణ్ని, నాలుగు ముక్కలు నీ చెవిని వేసి పోదామని నా తాపత్రయం. ఒక్క ముక్క ఆలోచించు. నాలుగు చోట్ల తిరిగి వేడెక్కి యింటికొస్తాడు మగాడు. అన్నీ తెలిసి ఇంత చదువుకుని పది మంది పిల్లలకి పాఠాలు చెప్పే నువ్వు కూడా మా వాడితో సరిగ్గా ఒకటంటే పది చదివితే ఇవి ప్రతి రోజూ వింటూ గమనిస్తూ పెరుగుతున్న మనుమలు ఎలా తయారవాలి! మీరిద్దరూ ఏక మాట అనుకుంటే ఈ సంసారం ఏకతాటిని నడిచి మీది చల్లని యిల్లనిపించుకుంటుంది. పిల్లలు చెయ్యిదాటిపోయారని విచారించకు. ఇప్పటికైనా వ్యాధి ముదిరిపోలేదు. వాడొక వేళ అహంకారంతో ఏదైనా అన్నా ఆడదానివి నువ్వు తగ్గాలి ఒక్క విషయం ఆలోచించు. గింజుకుని నోరు నొప్పెట్టడమేగాని వాడు తోచింది వాడు చెయ్యడం ఏ కొంచెమైనా మానుకున్నాడా? మీ పడకగది పక్కనున్న నడవలో నాకు మంచం వేశారు. మీ కీచులాటలు విని విని ఏ రాత్రి కారాత్రి నా గుండెలు పీచుపీచుమనేవి. అక్కడికే కాదు, నాలుగు కోసులు వినపడతాయి మీ నాజూకు ఊసులు. ఏదో దేవుడింత యిచ్చాడు, నాలుగు చేతులా యింత



సంపాదించుకుంటున్నారు. సంసారం అనేది గుట్టుగా నడుపుతు రావడంలోనే ఉంది సుమా రోజా స్వారస్యం అంతా! ఏమంటావ్?"

అనుకున్నది చెప్పగలిగిన తృప్తి యిచ్చిన ఆనందంతో, తన్మయత్వంతో మూసుకున్న కళ్ళతో, యింతాసేపు యిలాగే హితబోధచేసి తలెత్తి చూశాను రాజేశ్వరి లేదు!

మరి ఎప్పుడెళ్ళి పట్టుకువచ్చిందో. వీధిలో ఆటో ఆగిన చప్పుడైంది. తనే రెండు చేతుల్లో సామాన్లు పట్టుకొని ఆటోలో పెట్టింది. నేను తెల్లబోతూ జోళ్ళు తొడుక్కుని యింతా వీధి మెట్లు దిగి ఆటోలో కూచున్నానో లేదో ఆటో కదలడం, వీధి తలుపు ఛళ్ళున మూత పడడం, ఒకేసారి జరిగేయి!

తిరుగు ప్రయాణంలో మాట. ఎంతసుఖ ప్రదమైన సైడ్ అప్పర్ బెర్త్ దొరికినా, నామనసులో సుఖమూ లేదు, నా కంటికి నిద్రా రాలేదు! కోశలు కొట్టిన మెత్తని దెబ్బ అదరిపాటుకి ఇంకా నా మనసు ఒణుకుతూనే ఉంది!

పక్కలో ఏదో ఎత్తుగా తేవి తడిమి చూశాను.

మరచే పోయాను, "యోగా ఎండీ సాధనా" పుస్తకం అది. లేత్తో విరచి పట్టుకుని ఏదో ఓ పేజీ తీశాను, ఏం తోచక.

"కళ్ళూ, ముక్కు రంధ్రాలూ, చెవులూ అనేవి రెండేసి ఉంచిన దేవుడు నోరు అనేది ఒకే ఒక్కటి ఎందు కుంచాడో ఎప్పుడైనా ఆలోచించావా? పైగా వాటన్నిటికీ ఉన్న పని ఒక్కొక్కటే. ఇటు ఏదైనా అనడానికి, తిన డానికీ ఈ రెండు ముఖ్య ధర్మాలూ మాత్రం నోటికి అప్పచెప్పాడు. అంటే ఏమిటి? మరింత ఒళ్ళు దగ్గర పెట్టకొని దానిని ఉపయోగించుకోవాలని కదా!"

గాయానికి కారం రాసినట్టే పెద్ద చప్పుడుతో కొసగా ఆ బౌండు పుస్తకం మూసేశాను. ఆచప్పుడు వింటే మా కోడలు వేసిన తలుపుల చప్పుడు గుర్తొచ్చింది. స్త్రీ ఎంతటి శక్తి స్వరూపిణి! ఒక్క ముక్క నోటితో చెప్ప కుండా ఎంత గొప్ప సందేశం యిచ్చింది!

"కొట్టుకు చస్తున్నామో, గోలతో కీచులాడుకుంటున్నామో ఇరవై ఏళ్లై కలిసి మెలిసే యీడుస్తున్నాం యీ సంసారం. విడాకులు ఇచ్చుకోలేదు. సరిగదా ఏ ఒక్క రాత్రి కూడా వేరే గదుల్లోపడుకోలేదు. శబ్దమంతా సంగ్రామమూ, నిశబ్దమంతా నిండుదనమూ అని దేన్ని జట్టీ పోల్చారు మామయ్యా మీరు? గింజుకుని నోరు నొప్పెట్టడమే గాని ఒకరి మాట ఇంకొకరు వినరని పోల్చుకున్న మీరు అదే మాట మీ విషయంలో అన్వయించు కోరేం?"

అనేది, ఇంతకంటే స్పష్టంగాచెప్పే పద్ధతి ఉందా!

కింది బెర్త్ మీద పడుకున్న ఓ అమ్మాయి పైబట్ట గాలికి తొలగడం ఈ సారీ తొంగి చూశాను. అయితే ఈ తిరుగు ప్రయాణంలో తిరిగి తిరిగి అటే చూడాలనిపించలేదు. సిగ్గు పడి ఇటువైపు తిరిగిపోయాను. బోధపడినామానినానాకా టుక్కే దిక్కు. బౌండు పుస్తకాన్ని కడుపు మీద చేర్చి మనమడిలా దగ్గరికి తీసుకున్నాను! ○



నేనూ ఇంటాయనా

ఆ ఇంటి ముందు 'టులెట్' బోర్డు చూసి ఆగాను.

గేటు తీసుకుని లోపలికి వెళ్ళి కాలింగ్ బెల్ నొక్కాను. లోపల ఎక్కడో బెల్ మ్రోగడం వినబడింది.

ఒక నిముషం టైమిచ్చి మళ్ళీ నొక్కాను

"రంబా హ్హోహ్హోహ్హో.... సాంబ హ్హోహ్హోహ్హో...."

హిందీ పాట వినిపించింది. క్రమ క్రమంగా ఆ పాట దగ్గర కాసాగింది. నా చెవుల్లో గింగురుమని మ్రోగే టైంలో తలుపు తెరుచుకుంది.

"రంబా హ్హోహ్హోహ్హో...."

ఒక చేత్తో చెవి దగ్గర ట్రాన్సిస్టరు పెట్టుకుని రెండో చేత్తో తెరిచిన తలుపు పట్టుకుని నిలబడి ఉన్నాడు ఆయన.

అతని బట్టతల తళతళా మెరుస్తోంది. చీర బోర్డర్‌లాగా బుర్రచుట్టూరా కొన్ని వెంట్రుకలు పలచగా ఉన్నాయ్. దొండపాండు ముక్కు క్రింద తుమ్మెదలాగా ఫ్రెంచ్ కట్ మీసం.

అతనికి బహుశా తలమీద పెరగాల్సిన వెంట్రుకలు కళ్ళమీద పెరిగిపెట్టున్నాయ్- రెప్పలు చాల గుబురుగా ఉన్నాయ్.

"టు లెట్ బోర్డు చూసి వచ్చాను...."

అన్నాను.

"సాంభ హ్హోహ్హోహ్హో...."

ట్రాన్సిస్టరు హోరెత్తి పోతూంది. అయినా దాన్ని చెవికి ఆనించే పట్టుకున్నాడు ఆ మహానుభావుడు.

"ఏవిటంటారూ?"

"టులెట్ బోర్డుచూసి వచ్చాను"

"ఆ?"

"రంభా హ్హోహ్హోహ్హో...."

"టు లెట్....టు లెట్...."

సాధ్యమైనంత గట్టిగా అన్నాను - అరిస్తే గది అద్దెకివ్వనని ఎక్కడ అంటాడో అని భయపడ్తూ,

"గది అద్దెకిస్తారా?" మళ్ళీ గట్టిగా అడిగాను.

"ఏమేవ్....నిన్నే...."

ఆయన లోపలికి చూస్తూ ఓ గావుకేక పెట్టాడు.

మల్లిక్



ఆ ఏమేవ్ అనబడే ఆవిడ వచ్చింది.

"చూడూ.... ఈ అబ్బాయికి గది అద్దెకు కావాలంట."

ఆవిడ నన్ను ఎగాదిగా చూసింది. క్షణాల్లో ఆవిడకళ్ళు పెద్దవి అయ్యాయి. ఆవిడ ముక్కుపుటాలు అదురుతున్నాయ్.... పెదాలు వణుకుతున్నాయ్.... కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయ్,

"బాబూ...."

గట్టిగా అరిచింది.

నేను ఉలిక్కి పడ్డాను.

ఏం జరుగుతుందో అర్థం అయ్యేలోగా, నేను ఆవిడ కౌగిట్లో ఉన్నాను.

"వదలండి....వదలండి.... ఏమిటిది?"

గింజుకుని ఎలాగైతేనేం ఆవిడ పట్టు నుండి విడిపించుకున్నాను. ఆవిడ కళ్ళు తుడుచుకుంటూ నిలబడింది.

"మరేం లేదబ్బాయ్....నీ వయసుగల కుర్రాళ్ళు కనబడితే ఆవిడకు మిలట్రీలో ఉన్న మా అబ్బాయే గుర్తుకు వస్తాడు" అన్నాడు యింటాయన,

"రాబాబూ.... గది చూద్దువుగాని"

అంటూ ఆవిడ ముందుకు కదిలింది.

నన్నుచూస్తే వాళ్ళ అబ్బాయి గుర్తుకు వస్తున్నాడు కాబట్టి నాకు గది అద్దెకు దొరకడం ఖాయం అనుకుంటూ ఆవిడని అనుసరించాను.

గది నీటుగా ఉంది. ఎటాచ్డ్ బాత్రూమ్, లావెట్రీ—పెద్ద పెద్ద కిటికీలు రెండు ఉండడంచేత గదిలోకి గాలీ వెలుతురూ బాగానే వస్తుంది.

"అద్దె ఎంతండీ?"

"ఎంతోనా....నెలకి నూటేభై నాయనా. కరెంటు ఎగస్ట్రా...." అందావిడ సాగదీస్తూ.

నూటయాభయ్యే!!....

"నన్ను చూస్తుంటే మీ అబ్బాయి గుర్తుకు వస్తున్నాడని అన్నారు....అద్దె మరీ అంతెక్కువచేస్తే ఎలాగండీ....హిహిహి"

"లాభంలేదు బాబూ....మా ఆవిడ డబ్బు దగ్గర చాలా కచ్చితమైన మనిషి" అన్నాడు ఇంటి యజమాని.

"అదే బాబూ నా బలహీనత" అంది ఆవిడ ముక్కు చీదుతూ.

ఏదో కొడుకు గుర్తుకు వస్తున్నాడంటే ఆశపడ్డాను గానీ హైదరాబాదు నగరంలో అంతకు తక్కువలో గది అద్దెకు దొరకడం సాధ్యంకాని పని. ప్రస్తుతం నేను అద్దెకు ఉంటున్న గది అద్దె కూడా నూటయాభై రూపాయలే. కానీ కరెంటు చార్జీ లేదు. ఈ గది దానికంటే ఎన్నో రెట్లు మేలు. ఇంటాయన వేలు విడిచిన మేనల్లుడెవరో వస్తున్నాడని నన్ను గదిఖాళీ చెయ్యమన్నాడు.

"సరేనండి.... రేపు ఫస్టుకు గదిలో దిగుతాను."

"ఇంతకీ నీ పేరు చెప్పలేదేం బాబూ?"

"బుచ్చిబాబు...." అన్నాను.

ఆవిడ ముక్కుపుటాలు అదిరాయి.... పెదాలు వణకసాగాయి.... "మా అబ్బాయి పేరు...."

నాకు భయమేసింది.

"నేనిక వస్తానండీ...."

సర్రున బయటకి వచ్చేశాను.

o o o

ఒకటవ తేదీ ఆదివారం కావడంమూలాన ఆరోజే నేను నా గది మార్చేశా. నా స్నేహితుడు చంద్రరావు కూడా సాయంపట్టాడు సామాన్లు చేరవెయ్యడంలో.

అప్పుడు వరండాలో ఉన్న నేం ప్లేటు చూశాను.

వరదరాజులు బి.ఏ.

"అయితే యింటాయన పేరు వరదరాజన్నమాట!" అన్నాడు చంద్రరావు.

"అనుకుంటా.... నేనూ ఆ బోర్డు ఇప్పుడే చూశాను."

"మరి ఆవిడ పేరో?"


"ఏమో.... నాకు తెలీదు. బహుశా ఏమేవ్ అనుకుంటా" అన్నాను.

చంద్రరావు కళ్ళప్పగించి చూశాడు నా వైపు.

"ఆయన ఆవిడని అలానే పిలుస్తాడు."

గది సర్దడం పూర్తయింది.

ఇంతలో ఇంటాయన వరదరాజులు చెవికి ట్రాన్సిస్టర్ ఆనించుకుని లోపలికి



వచ్చాడు. ట్రాన్సిస్టరులో వెస్ట్రన్ మ్యూజిక్ వస్తుంది.

"ఢించిక్ ఢించిక్ ఢించిక్....టక్‌టక్.. దడ దడ....ఢించిక్...."

"ఏమబ్బాయ్....గది సర్దడం పూర్తయిందా?"

పూర్తయిందన్నట్టు తల ఊపాను.

"ఇక్కడ నీకు సౌఖ్యంగానే ఉంది కదూ?"

"సౌఖ్యంగానే ఉందండీ...."

"ఏమంటున్నావో తెలీడంలేదబ్బాయ్... కాస్త గట్టిగా చెప్పు."

"ఆ దిక్కుమాలిన ట్రాన్సిస్టరు చెవిలో పెట్టుకుంటే ఎలా వినబడుతుంది?"

అప్పుడే గదిలోకి వచ్చిన ఇంటావిడ వరదరాజులు చేతిలోని ట్రాన్సిస్టరులాక్కుని కట్టేసింది.

"ఈయనకి సంగీతం అంటే వల్లమాలిన ప్రేమఅబ్బాయ్" అంది ఆవిడ నాతో.

మరుక్షణం ఆవిడ చూపులు చంద్రరావు మీద పడ్డాయి.

ఆవిడ ముక్కుపుటాలు అదరడం మొదలుపెట్టాయి. పెదాలు వణకసాగాయి. కళ్ళలో నీళ్ళు తిరగసాగాయి.

"వదరండి.... వ ద ర ం డీ....ఛీ.... ఏమిటిది?"

చంద్రరావు ఓ నిముషంపాటు గింజుకుని ఆవిడ పట్టునుండి వదిలించుకోగలిగాడు.

"పాపం ఆవిడని మరోలా అనుకోకురా మన వయసున్న కుర్రాళ్ళని ఎవర్నిచూసినా ఆవిడకి వాళ్ళబ్బాయే గుర్తుకువస్తాడట!", అని నచ్చచెప్పాను చంద్రరావుకి.

"అవును బాబూ.... ప్రస్తుతం మా అబ్బాయి మిలట్రీలో ఉన్నాడు" అన్నాడు వరదరాజులు.

"ఇంతకీ ఈ అబ్బాయి ఎవరు?"

కళ్ళు తుడుచుకుంటూ అడిగింది ఆవిడ.

"ఇతను నాస్నేహితుడండి.... పేరు చంద్రరావు. ఈయన మా యింటాయన వరదరాజులుగారు, ఆవిడేమో ఏమేవ్ గారు—"

పరస్పరం పరిచయం చేశాను.

"ఉండండి బాబూ.... .... టిఫిన్ తెస్తాను...." అంది ఆవిడ వెనక్కి తిరుగుతూ.

"అబ్బే ఇప్పుడెందుకండీ టిఫిన్లూ గట్రా...." చంద్రరావు మొగమాటపడ్తూ అన్నాడు.

"మావాడూ అంతే బాబూ.... నీలాగే మొగమాట పడేవాడు...."

ఆవిడ చంద్రరావును చూస్తూ అంది, ఆవిడ ముక్కుపుటాలు అదురుతున్నాయ్....

నేను రాబోయే ప్రమాదం పసిగట్టాను. చటుక్కున రెండు చేతులూ బారచాపి చంద్రరావుకి అడ్డంగా నిలబడుతూ "అబ్బే వాడలాగే అంటాడు.... మీరు వెళ్ళండి.... త్వరగా టిఫిన్ తీసుకు రండి ఏమేవ్‌గారూ" అన్నాను.

ఆవిడ భారంగా కదిలి వెళ్ళింది.

నువ్వు చాల అదృష్టవంతుడివి సుమా అన్నట్లు చూశాడు చంద్రరావు. మరేమనుకున్నావ్ అన్నట్టు గర్వంగా తల పంకించాను నేను.

రోజులు గడుస్తున్నాయ్.

చంద్రరావు నాగదికి అప్పుడప్పుడూ వచ్చిపోతున్నాడు. మా యింటావిడ నాకు టిఫిన్లూ, కాఫీలూ ఇస్తుంది. అప్పుడప్పుడూ భోజనం కూడా పెడ్తుంది. చంద్రరావు ఉంటే నాతోబాటు వాడికీ సకల మర్యాదలూ జరుగుతున్నాయ్.

అంతా బాగానే ఉందిగానీ ఎటొచ్చీ ఆవిడకి మిలట్రీలో ఉన్న వాళ్ళబ్బాయి గుర్తుకొచ్చినప్పుడే నాకు కాస్త ఇబ్బందిగా ఉంటుంది.

ఆరోజు మా ఆఫీసులో డిపార్ట్‌మెంటల్ ఎగ్జామ్‌కి సంబంధించిన సర్క్యులర్ వచ్చింది. ఆ పరీక్షకి కూర్చుని పాసవుతే ప్రమోషను వస్తుంది.

"ఈసారి ఎలాగైనా పరీక్ష పాసవాలి!!"

వెంటనే అప్లికేషను ఇచ్చేశాను. ఆఫీసు నుండి చంద్రరావు యింటికివెళ్ళి వాడికి విషయం చెప్పాను.

"ఇకనేం.... ఈరోజునుంచే చదవడం మొదలుపెట్టు. నువ్వు అలిసిపోతే టీ చేసి పెట్టడానికి మీ మమ్మీ కూడా (మా యింటావిడ) ఉందిగా" అన్నాడు వాడు.

కాస్సేపు వాడితో కాలక్షేపంచేసి నాగదికి వెళ్ళాను.

వరదరాజులు ఆదరాబాదరాగా నాకు ఎదురు వచ్చాడు.

"రావయ్యా బాబూ.... ఏవిటీవేళ ఆఫీసునుండి ఇంతాలశ్యంగా వచ్చావ్?" అన్నాడు ఆయాసపడ్తూ.

"ఏవండీ.... ఏవిటి సంగతి?" అని అడిగాను.

"కూ.... కూ...."

లోపలి గదిలోంచి శబ్దం వినబడింది.

"ఏవిటండీ అది?"

"దాని గురించే....పద చెప్తా" అంటూ యింట్లోకి లాక్కెళ్ళాడు వరదరాజులు. లోపల హాల్లో మధ్యపాపిడి తీసుకుని అడ్డనామాలుపెట్టుకుని ఉన్న మధ్య వయస్కుడయిన ఒకాయన ఫ్లూటు వాయించుకుంటున్నాడు.

"ఈయన పేరు పీతాంబరం. గొప్ప సంగీత విద్వాంసుడు. ఈ అబ్బాయి బుచ్చిబాబు. మనింట్లో అద్దెకి ఉంటున్నాడు" అంటూ పరిచయాలు చేశాడు వరదరాజులు.

"నమస్తే" అన్నాను.

"కూ కూ కూ...." అతను ఫ్లూటు వాయించాడు.

"అంటే నమస్తే అని అర్థం అన్నమాట. ఒక్కొక్కప్పుడు ఆయన మాటలకి బదులు ఇలా ఫ్లూటునే ఉపయోగిస్తాడు. అందుకే ఆయనకి "సంగీత వీరమణి" అనే బిరుదును కూడా ఇచ్చారు."

పరీక్షలు సరిగ్గా నెల రోజుల్లో ఉన్నాయి చదవడానికి ఆ రోజునుండే ముహూర్తం పెట్టుకున్నాను.

ఎకౌంటెన్సీ పుస్తకం తీశాను.

"కూ...."

ఉలిక్కి పడ్డాను నేను.

దగ్గర్లో రైలుస్టేషన్ లేదు. మరి ఈ కూ ఎక్కడిది?....

"కూ.... కూ.... కుక్కు కూ...."

నాకేదో అనుమానం వచ్చింది.

గబ గబ వరదరాజులు పోర్షనులోనికి వెళ్ళి తొంగి చూశాను.

వరదరాజులు గది మధ్యలో బాసిపట్టు వేసుకుని కూర్చుని ఫ్లూటుతో అవస్థలుపడు తున్నాడు.

నన్ను చూడగానే సంతోషంతో గావు కేక పెట్టాడు.

"ఏమేవ్.... నా మొదటి శ్రోత వచ్చేశాడు...."

ఏమేవ్ వచ్చింది.

"రా బాబూ.... రాకూర్చో....

"అబ్బే ఏం లేదండీ...." అన్నాను.

"ఇంతకీ ఇది మీకు ఎక్కడిదండీ?" నీరసంగా అడిగాను నేను.

"ఈయన తెగ ముచ్చటపడుతుంటే మద్రాసెళ్ళే ముందు ఆయన ఇది ఇచ్చి వెళ్ళారు బాబూ!

నాకు చిర్రెత్తుకొచ్చింది.

"కదోయ్.... కొత్త వచ్చిందికదూ?" సంబరపడిపోతూ అడిగాడు.

నేను నీరసంగా అవునన్నట్టు తల ఊపాను.

"ఇప్పుడు చూడూ....కు కు కీ కీ కూ"

నా ఎగ్జామ్స్ గుర్తుకువచ్చి నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"హర్రే....నేను కరుణరసరాగం వాయిస్తున్నానని నీకెలా తెల్సు? చూశావే.... ఇతనికి కళ్ళలో నీళ్ళు తిరిగాయ్....త్వరలో నేమా సంగీత సద్వాంసుణ్ణి అయిపోతా."

అలా నన్ను ఓ గంటసేపు చిత్రహింస పెట్టాడు వరదరాజులు.

కాకా కీకీ కూహూ అంటూ అతను ఫ్లూటు వాయిస్తుంటే "క" గుణితం లాగా ఉంది.


"ఇహ నే వస్తానండీ" అంటూ లేచాను గదికి వెళ్ళి ఉదయం అయిదు గంటలకి అలారం పెట్టుకుని పడుకున్నాను.

ఉదయం అలారం మ్రోగగానే లేచి పుస్తకం పట్టుకున్నాను.

"కూ...."

వరదరాజులు పోర్షన్లోంచి వినబడింది.

నా నవనాడులూ క్రుంగిపోయాయ్.



చాలెంజివీరుడు.

"నర్స్! పన్నెండో నెంబర్ బెడ్ పేషెంట్ ఏమయినా కోలుకుంటున్నాడా?" అడిగాడు డాక్టరు.

"కోలుకుంటున్నాడనే అనుకుంటానండీ! ఇంతకు ముందు మందు పోసిస్తే— దానిమీద నురగను ఊదేయగలిగాడు—" అంది నర్స్ వెంటనే

"కూహూ.... కుహూ కూ...."

పుస్తకం విసిరికొట్టి లైటార్పి పడుకున్నాను.

మళ్ళీ ఏడు గంటలకు లేచి బ్రష్షు తీసుకుని కొళాయి దగ్గరికి వెళ్ళాను.

వరదరాజులు కూడా అప్పుడే ముఖం కడుక్కుంటున్నాడు.

ఇంకా పూర్తిగా తెల్లారక ముందే మీ యింట్లోంచి కూ కూ.... అని వినిపించింది. ఫ్లూటు ప్రాక్టీసు చేస్తున్నారా?"

"అవునోయ్....చీకటితోనే లేచి సంగీతం సాధన చెయ్యడం మంచిదట! పీతాంబరం చెప్పాడు."

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుండి చంచల్రావు యింటికి వెళ్ళాను.

"అలా బయటికిరా నీతో మాట్లాడాలి. నీ సహాయం కావాలి" అన్నాను.

ఇద్దరం ఓ హోటల్లో మూలనున్న టేబుల్ దగ్గర కూర్చున్నాం.

"చెప్పు.... ఏమిటి నీ సమస్య?"

నేను మా వరదరాజులు ఫ్లూటు సాధనా... నా పరీక్షల గురించీ వివరంగా చెప్పాను.

"పోనీ ఈ మూడు వారాలూ రాత్రుళ్ళు మీ యింటికి వచ్చి చదువుకోనా?" ఆశగా అడిగాను.

"అబ్బే. లాభంలేదు.... ఇంటి నిండా పిట్టాలు. ఇందాక నువ్వు చూశావుగా. నీ చదువు అస్సలు సాగదు— మా పిల్లలగోల కంటే ఆ ఫ్లూటు గోలే నయం."

"అయితే ఎలా?"

నిముషం గడిచింది.

హఠాత్తుగా టేబులు మీద ఓ గుద్దు గుద్దాడు చంచల్రావు.

"దొరికిందిరా...."

మీ యింటికి తక్షణం పద నోరు మూసుకుని జరిగేది చూడు".

మేమిద్దరం యింటికి వెళ్ళేసరికి వరదరాజులు ఫ్లూట్ వాయిస్తున్నాడు.

"వహ్వా.... వహ్వా...."తప్పట్లుకొడ్తూ లోపలికి అడుగు పెట్టాడు చంచల్రావు.

"చాలా బాగా వాయిస్తున్నారండీ...."

నాకు మతిపోయింది. వీడు అతన్ని ఇలా ఎంకరేజ్ చేస్తున్నాడేమిటి?!....

గాఠ్ఠిగా వెనక నుండి వాడి పిర్రమీద గిల్లేశాను,

"అమ్మో!...."హఠాత్తుగా గిల్లడంవల్ల కంగారుగా అరిచాడు చంచల్రావు.

"ఏమయ్యింది బాబూ?" వరదరాజులు కూడా కంగారుపడ్డాడు.

"అబ్బే....ఇప్పుడు ఫ్లూటు మీద మీరు వేసిన సంగతులకి సంతోషం పట్టలేక అరిచానండీ...."

మళ్ళీ గిల్లుతానేమోనని చటుక్కున నా

వైపు తిరిగి కన్ను కొట్టాడు చంచల్రావు.

"కూర్చోండి కూర్చోండి.... ఇంకా వినిపిస్తాను" అంటూ ఫ్లూటు అందుకున్నాడు వరదరాజులు.

ఒక అరగంటపాటు "కూకూ...." అంటూ వాయించాడు.

చంచల్రావు ఆహా....ఓహో అంటూ ఆ కూతలన్నీ వింటున్నాడు.

వాడు అలా తలూపడం చూసి వరదరాజులు మర్నాటి నుండి తన సంగీత సాధన ఇంకా ఎక్కువ చేస్తాడని భయం వేసింది నాకు.

"ఇప్పుడు ఇంటర్వెల్...." అన్నాడు ఫ్లూట్ ప్రక్కన పెడ్తూ.

ఏమేవ్‌గారు టీలు ఇచ్చారు.

టీలు త్రాగడం అయిన తరువాత చంచల్రావు మొదలు పెట్టాడు.

"అన్నట్టు వరదరాజులుగారూ.... మీకు ఉబ్బసం ఉందికదూ?"

"అవును.... ఏం?"

"హయ్యో పాపం...." అన్నాడు చంచల్రావు చాల బాధపడిపోతూ.

"అదేమిటీ?" అంది వరదరాజులు భార్య కంగారుగా.

"సంగీతం పట్ల ఆయనకున్న ఇష్టాన్ని చంపుకోవల్సిందే.... ఆయన ఫ్లూటు వాయించడానికి వీల్లేదు."

"ఎందుకూ?" వరదరాజులు అయోమయంగా చూశాడు.

"మీకు ఉబ్బసం ఉంది కదా?....ఫ్లూట్ వాయించడంవల్ల ఆయాసం మరీ ఎక్కువై ఉబ్బసం వ్యాధి ఎక్కువైపోతుంది."

హమ్మ చంచల్రావూ.... మొత్తానికి కొట్టేవు దెబ్బ.

వరదరాజులు విక్కముఖం పెట్టాడు.

"ఏం చేస్తాం.... ఫ్లూటు వాయించే యోగం నాకు లేదు...." అన్నాడు వరదరాజులు దీనంగా.

"చివరిసారిగా....ఒకసారి ఊది మానేస్తాను."

"కూ............"

హృదయ విదారకంగా ఒకసారి కూత పెట్టి ఫ్లూటుని ప్రక్కన పెట్టి కళ్ళు తుడుచుకున్నాడు వరదరాజులు.

ఆరోజు చంచల్రావుకి ఓ రెస్టారెంటులో బ్రహ్మాండమయిన పార్టీ ఇచ్చాను.

ఓ నాలుగురోజులపాటు నా చదువు నిరాటంకంగా సాగిపోయింది.

కానీ ఆ రోజు–

ఆరోజు మామూలుగా మెస్‌కి వెళ్ళి భోజనం చేసివచ్చి రాత్రి తొమ్మిది గంటలకు ఎక్కౌంటెన్సీ పుస్తకం తెరిచాను.

"కూ....కూ"

ఫ్లూటు కూత నాచెవులకు భయంకరంగా సోకింది.

వరదరాజులు మళ్ళీ ఫ్లూటు వాయించడం మొదలుబెట్టాడా? ఆరోగ్యానికేం పరవాలేదని ఎవరైన ఆయనకు చెప్పారా?

ఇలా నేను ఆలోచిస్తుండగానే....

"ధం ధం ధం.... టక టక ధమా ధమా ఠక్ ఠక్...."

"కూ....కూ"

చెవులు పగిలేలా మోత!....

కంగారుగా వరదరాజులు పోర్షనులోకి పరుగెత్తాను.

అక్కడి సీను చూస్తే వేరే వాళ్ళకు నవ్వు వచ్చేదేమోగానీ నాకు మాత్రం ఏడుపు వచ్చింది.

వరదరాజులు తన ముద్దూ డ్రమ్స్ పెట్టుకుని వాయిస్తున్నాడు. అతని ఎదురుగా ఆవిడ ఫ్లూటు వాయిస్తుంది.

"రావోయ్ రా.... ఈ సంగీతం మీద మమకారం చంపుకోలేక, నేను ఫ్లూటు వాయించకూడదు కాబట్టి ఈ డ్రమ్స్ వాయించడం నేర్చుకుంటున్నాను..... ఇదైతే ప్రమాదం లేదుకదా?" అన్నాడు వరదరాజులు.

"యింట్లో ఫ్లూటుని ఊరికే మూలనపెట్టి ఉంచడం ఎందుకని అది నేను నేర్చుకుంటున్నాను నాయనా" అంది అతని భార్య.

"కూర్చో.... కాస్సేపు విను...."

"ధన ధన టక టక టక టక ధిక ధిక ధం ధం.... ఠక్...." కూ.... కుకుకూ.... కూ"

నా కళ్ళు తిరిగాయ్.... నాకేమౌతుందో నాకే తెలీడంలేదు.

వైపు తిరిగి కన్ను కొట్టాడు చంచల్రావు.

"కూర్చోండి కూర్చోండి.... ఇంకా వినిపిస్తాను" అంటూ ఫ్లూటు అందుకున్నాడు వరదరాజులు.

ఒక అరగంటపాటు "కూకూ...." అంటూ వాయించాడు.

చంచల్రావు ఆహా....ఓహో 'అంటూ ఆ కూతలన్నీ వింటున్నాడు.

వాడు అలా తలూపడం చూసి వరదరాజులు పర్నాటి నుండి తన సంగీత సాధన ఇంకా ఎక్కువ చేస్తాడని భయం వేసింది నాకు,

"ఇప్పుడు ఇంట్రవల్...." అన్నాడు ఫ్లూట్ ప్రక్కన పెట్టి.

ఏమేవగారు టీలు ఇచ్చారు.

టీలు త్రాగడం అయిన తరువాత చంచల్రావు మొదలు పెట్టాడు.

"అన్నట్టు వరదరాజులుగారూ.... మీకు ఉబ్బసం ఉందికదూ?"

"అవును.... ఏం?"

"హయ్యో పాపం...." అన్నాడు చంచల్రావు చాల బాధపడిపోతూ.

"అదేమిటి?" అంది వరదరాజులు భార్య కంగారుగా.

"సంగీతం పట్ల ఆయనకున్న ఇష్టాన్ని చంపుకోవల్సిందే.... ఆయన ఫ్లూటు వాయించడానికి వీల్లేదు."

"ఎందుకూ?" వరదరాజులు అయోమయంగా చూశాడు.

"మీకు ఉబ్బసం ఉంది కదా?....ఫ్లూట్ వాయించడంవల్ల ఆయాసం మరీ ఎక్కువై ఉబ్బసం వ్యాధి ఎక్కువై పోతుంది."

హమ్మ చంచల్రావూ.... మొత్తానికి కొట్టేవు దెబ్బ.

వరదరాజులు దిక్కుముఖం పెట్టాడు.

"ఏం చేస్తాం.... ఫ్లూటు వాయించే యోగం నాకు లేదు...." అన్నాడు వరదరాజులు దీనంగా.

"చివరిసారిగా....ఒకసారి ఊది మానేస్తాను.

"కూ.........."

హృదయ విదారకంగా ఒకసారి కూత పెట్టి ఫ్లూటుని ప్రక్కన పెట్టి కళ్ళు తుడుచుకున్నాడు వరదరాజులు.

ఆరోజు చంచల్రావుకి ఓరెస్టారెంటులో బ్రహ్మాండమయిన పార్టీ ఇచ్చాను.

ఓ నాలుగురోజులపాటు నా చదువు నిరాటంకంగా సాగిపోయింది.

కానీ ఆ రోజు—

ఆరోజు మామూలుగా మెస్‌కి వెళ్ళి భోజనం చేసివచ్చి రాత్రి తొమ్మిది గంటలకు ఎకౌంటెన్సీ పుస్తకం తెరిచాను.

"కూ....కూ"

ఫ్లూటు కూత నాచెవులకు భయంకరంగా సోకింది.

వరదరాజులు మళ్ళీ ఫ్లూటు వాయించడం మొదలుపెట్టాడా? ఆరోగ్యానికేం పరవాలేదని ఎవరైన ఆయనకు చెప్పారా?

ఇలా నేను ఆలోచిస్తుండగానే....

"ఢం ఢం ఢం.... టక టక ఢమా ఢమా ఠక్ ఠక్...."

"కూ....కూ"

చెవులు పగిలేలా మోత!....

కంగారుగా వరదరాజులు పోర్షనులోకి పరుగెత్తాను.

అక్కడి సీను చూస్తే వేరే వాళ్ళకు నవ్వు వచ్చేదేమోగానీ నాకు మాత్రం ఏడుపు వచ్చింది.

వరదరాజులు తన ముట్టూ డ్రమ్స్ పెట్టుకుని వాయిస్తున్నాడు. అతని ఎదురుగా ఆవిడ ఫ్లూటు వాయిస్తుంది.

"రావోయ్ రా.... ఈ సంగీతం మీద మమకారం చంపుకోలేక, నేను ఫ్లూటు వాయించకూడదు కాబట్టి ఈ డ్రమ్స్ వాయించడం నేర్చుకుంటున్నాను..... ఇదైతే ప్రమాదం లేదుకదా?" అన్నాడు వరదరాజులు.

"యింట్లో ఫ్లూటుని ఊరికే మూలపడేసి ఉంచడం ఎందుకని అది నేను నేర్చుకుంటున్నాను నాయనా" అంది అతని భార్య.

"కూర్చో.... కాస్సేపు విను...."

"ఢమ ఢమ టక టక టర టర చిక చిక ఢం ఢం.... ఠక్...." కూ.... కుక్కు-.... కూ"

నా కళ్ళు తిరిగాయి.... నాకేమౌతుందో నాకే తెలీడంలేదు.

నిర్మల ఇంకా రాలేదు. మనసంతా మబ్బు పట్టినట్లుగా ఉంది. బ్రైబరీమూసి నెమ్మదిగా ఈ నాలుగు అడుగులూ వేసొచ్చే సరికి అయిదున్నర, ఆరు అవుతుంది. ఆరు దాటి పది నిముషాలు కావొస్తుంది. తనింకా రాలేదెందుకో. బహుశ ప్రభాకర్‌తో ఏవో కబుర్లలో పడి ఉంటుంది. తనిపాటికి ఇంట్లో ఎదురు చూస్తూంటాడని కూడా నిర్మలకి తెలుసు. మరికి ఇది నిర్లక్ష్యమనుకోవాలా స్నేహ పిపాస అనుకోవాలా? అయినా తనే ఈమధ్య ఇలా చికాకుని కొని తెచ్చుకుంటున్నాడేమో. ఒక్క క్షణం ఆలస్యం అయినందుకు తనింతగా ఎందుకు ఆలోచించాలసలు? అర్థంలేని ప్రశ్న. ఈ మనసుని అస్థి





మితం చేసే ఆలోచనలకి బానిసత్వం చేస్తూ ఇంకెవరిలోనో తప్పెందుకు-పట్టాలి? సడన్‌గా గమనించాడు అప్పుడే గేటుదాటి వరండాలోకి వచ్చి చెప్పులు విడుస్తూ చిర్నవ్వుతో పలకరించే నిర్మలిని.

"ఏంటిసార్ అంతదల్‌గా కూర్చున్నారు? ఫ్లాస్కులో టీ తాగనేలేదా?" పరిశీలనగా టీ పాయ్ వంక చూస్తూ లోనికి నడిచింది. ఏవో చిన్ని చిన్ని పువ్వులున్న అందమైన చీర కట్టుకుంది. ఆలసటగా ఉన్న ముఖంలో కూడా ఎంత ఆకర్షణో!

పెళ్ళి చేసుకోవడమూ, వెంటనే ప్రమోషన్ మీద ఈ ఊరు రావడమూ ఒక్కసారే జరిగాయి. ఈ ఆరునెలల వైవాహిక జీవితం ఉత్సాహంగానే ఉంది. అయినా ఎక్కడో, ఏదో దిగులు. తెచ్చి పెట్టుకున్నది కాదుకదా అనే అనుమానమూ ఉంది. నిర్మల నిశ్శబ్దంగా టీ తెచ్చి భర్త చేతికందించి ఎదురుగా కూర్చుంది. శరీరానికి ఆలసట అన్పిస్తున్నా ఎందుకో ఆ నిశ్శబ్దం మనసుకు నచ్చేదిలా లేదు. తన జీవితంలో ఇంత నిశ్శబ్దాన్ని తెచ్చింది

ఇతనుకాదూ! అవును ఇతనె ముమ్మాటికి అనుకుంది. ఇద్దరూ ఎదురెదురుగా ఉన్నా ఎవరి ఆలోచనల్లో వాళ్ళున్నారు.

"శ్రీధర్...." ఉలిక్కిపడ్డాడు ఆమె పిలుపుకి. "ఏమిటంత మౌనం ఏదైనా చెప్పండి" గొంతు నిండా ఆర్ద్రత. కలవరపడ్డాడొక్క క్షణం. "నిర్మలా ...." ఏం చెప్పాలో తోచలేదు. ఒక్క క్షణం ఆగి అన్నాడు, "అలా పార్కు వరకూ వెళ్దామా?" ఆ క్షణం వదిలితే మరిక రాదన్నట్లు అప్పుడే చెప్పుల్లో కాళ్ళు దూర్చింది. ఇలాంటి చిన్ని చిన్ని సరదాలు మనసుకెంత సేద దీరుస్తాయో అన్పించింది బయల్దేరే నిముషంలో

○ ○ ○

లంచ్ అవర్‌లో పని ఉండడంతో సీట్లోంచి కదల్లేకపోయాడు శ్రీధర్. లంచ్ రూమ్ లోంచి సుమిత్ర గొంతు గట్టిగా విన్పిస్తూంది. ఆమె మాటలకి దేనికో అంతా నవ్వుతున్నారు. సుమిత్ర పేరుకి తగ్గట్టే స్నేహశీలి. అందరితో స్నేహంగా, చనువుగా మాట్లాడుతుంది. ఆ అమ్మాయికి కొత్తా పాతా లేదు అనుకున్నాడు. భుజాన చిన్ని ఫ్లాస్కుతో బయటికి వెళ్ళబోతూ చటుక్కున అతని దగ్గరకొచ్చింది సుమిత్ర. "అవును కాని శ్రీధరుగారూ! లంచవర్లో కూడా మరీ ఇలా పనితో కూర్చుండిపోతే ఎలాగండి. నేను క్యాంటీన్ వైపు వెళ్తున్నాను. వస్తారా?" ఆమె వాక్ప్రవాహానికి జవాబు చెప్పలేక సీట్లోంచి లేచాడు. క్యాంటీన్ వరకూ నడిచే నాల్గు అడుగులూ ఆమె కబుర్లు చెబుతూనే ఉంది. ఫ్లాస్కు నిండా తను టీ పోయించుకుని శ్రీధర్ నడిగింది.

"ఏం తీసుకుంటారు మీరు?" పెద్దగా ఆకలనిపించకపోయినా ఓ ప్లేటు ఇడ్లీ తిని కాఫీ త్రాగాడు.

"నేను వస పిట్టలా వాగుతూనే ఉన్నాను. మీరు ఒక్క మాటామాట్లాడ లేదు" తిరిగి వస్తూంటే ఆమె అంది.

"నాకు కబురు చెప్పడం అస్సలు రాదండి" అన్నాడు నవ్వేస్తూ.

లంచ్‌రూం లోంచి బయటకు వస్తూ, సీట్లో కూర్చున్న శ్రీధర్ వైపు నడిచాడు మురళి


"ఏంటి బాస్, ఆడపిల్ల వచ్చి అడిగితే కాని లంచవర్లో సీట్లోంచి కదలవా?"

అతనడిగే తీరుకి శ్రీధర్‌కి కోపం వచ్చింది. 'ఛీ, ఎందుకలా మాట్లాడుతారు. మనసులో భావం తెలియనీయకుండా ఓ చిన్న నవ్వు నవ్వి ఊరుకున్నాడు అసలిలాంటి వాళ్ళు మాట్టేడేందుకు ఆస్కారం ఇచ్చేది ఎవరు? ఎక్కువగా మాట్లాడే సుమిత్రేనా? కానీ అది ఆమె స్వభావమే మరి. అందరూ తన లాగే ఉండరు కదా. చికాగ్గా అన్పించింది మనసంతా. పనిలో నిమగ్నమయ్యే ప్రయత్నంలో పడ్డాడు.

○ ○ ○

అనుకోకుండా ఇంటి ముందు రిక్షా దిగిన వసుంధర మోహన్రావులను చూసి సంబరపడిపోయారు నిర్మల, శ్రీధర్. వసుంధర శ్రీధర్ అక్క. టాటానగర్‌లో మోహన్రావు ఉద్యోగరీత్యా స్థిర పడ్డారు. నెల్లాళ్ళ శెలవు మీద ఆంధ్ర దేశంలోకి వచ్చి అటే తమ్ముడి క్రొత్త కాపురం చూడాలని ఉబలాటపడి వచ్చిందావిడ.

ఇంట్లోకి అడుగుపెడ్తూనే ఆరాగా



అన్నీ పరిశీలించి చూసింది. సాయంకాలం ఆఫీసు నుండి వస్తూనే ఉత్సాహంగా వచ్చాడు శ్రీధర్. ఇంట్లో తగని సందడి. తమ్ముణ్ని గుమ్మం లోంచి చూస్తూనే, వేడివేడి కాఫీ గ్లాసు, పకోడీల ప్లేటుతో ఎదురొచ్చింది వసుంధర.

"బావగారెక్కడ అక్కా?" అన్నాడు కాళ్ళు కడుక్కొచ్చి పడకుర్చీలో కూర్చుంటూ.

"ఎవరో స్నేహితుల్ని కలుసుకోవాలని మధ్యాహ్నం అనగా వెళ్ళార్రా. ఇంకా అయిపులేరిప్పటికి" అంది ఆవిడ తమ్ముడి ఎదురుగా కూర్చుంటూ.

"నిర్మల ఎన్నింటికొస్తుందిరా?"

"ఆరూ ఆరున్నరకల్లా తనూ వచ్చేస్తుంది లైబ్రరీ కూడా ఇక్కడికి దగ్గరే." భార్య సంగతి ఎత్తేసరికి చిరునవ్వు కదిలింది అతని పెదవులపైన.

"ప్రొద్దుట్నించీ పిచ్చెక్కినట్టుందిరా ఒక్కదానికీ. మా ఊళ్లో అయితే ఇరుగమ్మల పొరుగమ్మల కబుర్లైనా ఉంటాయి. ఇక్కడెవరూ ముక్కూ మొహం తెలీదు నాకు. అవునుకానీ రోజూ యిలా నువ్వు ముందు వచ్చి ఒక్కడివీ కూర్చుంటావా వెర్రివాడిలా" తమ్ముడి మీద ఆప్యాయతతో అన్నా ఆ మాటలు ఏమిటోగా అన్పించాయి శ్రీధర్‌కి.

"అయినా ఇప్పుడు మరదలు ఉద్యోగం చెయ్యకపోతే మాత్రం ఏరా, నాకు తెలీకడుగుతాను" ఆవిడ ధోరణికి ఎలా జవాబు చెప్పాలో తెలియలేదు.

తను మాత్రం ఒక్కర్తె ఇంట్లో కూర్చుంటే ఏం తోస్తుందక్కయ్యా? ఏదో కాలక్షేపం" అనేశాడు. తమ్ముడు మరదల్ని వెనకేసుకొస్తున్నట్లు మాట్లాడేసరికి ఖాళీ అయిన టిఫిను ప్లేటు పట్టుకుని లోపలికి నడిచిందావిడ మరేం మాట్లాడకుండా.

"నిర్మలా!" ఏదో చెప్పబోయి ఆమె ముఖంలోకి చూశాడు శ్రీధర్. స్నానం చేసి వచ్చింది కాబోలు అలసట వదిలేలా. లేత నీలం వాయిల్ చీరతో తేటగా కన్పిస్తూంది ఆమె. తను చెప్పబోయేది విని ఆమె ఏమనుకుంటుందో అన్న సంకోచంతో అతను రెండు క్షణాలు సందే

హిస్తూ ఉండిపోయాడు. చేతిలోని పుస్తకం లోంచి తలెత్తి చూసింది. అతను దేనికో తటపటాయిస్తున్నాడని గ్రహించింది. "చెప్పండి శ్రీ" అంది చిర్నవ్వుతో. దగ్గరగా వచ్చి ఆమె భుజాలను పట్టుకుని కళ్ళల్లోకి చూస్తూ నిలబడ్డాడు. "నిర్మలా! అక్క ఇంట్లో ఒంటరిగా ఫీలవుతోంది. తను ఉన్న రెండ్రోజులూ నువ్వు లీవ్ తీసుకోరాదూ. నేనూ లీవ్ కోసం ట్రై చేస్తాను. సరదాగా అందరం ఎటైనా వెళ్ళొద్దాం" నెమ్మదిగా తను చెప్పదలుచుకున్నది చెప్పి ఆమె అభిప్రాయం కోసం చూశాడు. నవ్వొచ్చింది నిర్మలకి. ఈ విషయం చెప్పడానికి అతడెంత ఇబ్బంది పడిపోయాడు. అయినా ఒక్క క్షణం అతన్ని ఆట పట్టించాలనుకుంది. ముఖం గంభీరంగా పెట్టి "అరె, లీవా కుదరదే. ప్రభాకర్ కూడా ఏదో పని మీద నర్సీపట్నం వెళ్ళాలన్నాడు. ఎలా?" శ్రీధర్ కామె జవాబు నచ్చలేదు. మౌనంగా ఉండిపోయాడు. అతని ముఖ కవళికల్లో వచ్చిన మార్పు ఇట్టే పట్టేసింది.

"అంత కోపమైతే ఎలా సార్? రేప్పొద్దున్నే వెళ్ళి ప్రభాకర్‌కి నా డ్యూటీ అప్పగించి వస్తాను సరేనా?" బుజ్జగిస్తున్నట్లుగా అంది. "మరి అతను నర్సీపట్నం వెళ్లాలని..." అతని మాట పూర్తి కాకుండానే నవ్వేసింది.

"బొత్తిగా మొద్దబ్బాయ్. ఆ మాత్రం అర్థం చేసుకోలేరా నా చిన్ని జోకని."

ం ం ం

"ప్రభాకర్! మీ మీద నమ్మకంతో చాలా ధైర్యంగా మావారికి మాటిచ్చేశాను" అర్థం కానట్టు చూశాడామెవైపు

"ఈరోజు, రేపు రెండ్రోజులు నేను లీవ్ తీసుకోబోతున్నాను, నా బాధ్యత మీకప్పగించి"

"అబ్బ. రెండు రోజులు. ఒక్కణ్ణీ ఇక్కడ అరెస్టయిపోతాను కంపెనీ లేక. అవునూ, కారణం తెల్సుకోవచ్చునా?" కుతూహలంగా అన్నాడు. బంధువుల్లు ...అంటే శ్రీధర్ వాళ్ళ సిస్టర్ వచ్చారు. ఆవిడకి కంపెనీ కోసం. మరి నేను వస్తాను. ఆవిడ చూస్తుంటారు." అనేసి అక్కణ్ణుంచి కదిలింది. ఆమె ఇంటి వరకు వెళ్ళేసరికి ఆఫీసుకి బయల్దేరబోతున్నాడు శ్రీధర్. గుమ్మంలోనే ఎదురయ్యాడు. "హమ్మయ్య, వచ్చేశారు. సాయంకాలం బీచ్ వైపు వెళ్దాం. మధ్యాహ్నం నువ్వు, అక్కయ్య ఏమైనా షాపింగ్ పనుంటే చేసుకురండి." హడావుడిగా బస్టాపు వైపు నడుస్తున్న అతన్ని కనుమరుగయేవరకు చూసి లోనికి నడిచింది.

ఉద్యోగస్థులతోటి, స్కూలు పిల్లల తోటి బస్సులు తెగ రష్‌గా ఉన్నాయి. ఎలాగైతేనేం ఓ బస్సందుకుని బీచ్ దగ్గర దిగారు. చల్లనిగాలి సేద దీరుస్తానంటూ ఆహ్వానిస్తూంది. ఇసుకలో నడుచుకుంటూ ముందుకు వెళ్తున్నారు. శ్రీధర్ దగ్గర వాగుడుపిట్టలా ఉండే నిర్మల వదినగారి ముందు మూగదైపోయింది. ఒక్క క్షణం ఆపకుండా ఆవిడ ఏదో చెబుతూనే ఉంది. మోహన్రావు కూడా పెద్దగామాట్లాడకుండా మౌనంగా నడుస్తున్నాడు. సడన్‌గా అన్నాడు "వసూ! నువ్వంత ఫాస్ట్‌గా మాట్లాడేస్తుంటే ఈ సముద్రపొద్దున కూడా తెగ ఉక్కగా ఉంది" ఆయన మాటలకి

ఫక్కుమనబోయిన నిర్మల వదినగారి ముఖం చూసి గబుక్కున తనను తాను కంట్రోల్ చేసుకుంది.

"ఆ అమ్మాయి నీ వాగ్ధోరణికి హడిలి పోతోంది ఒక్కరోజులోనే" అన్నాడా యన.

"నేనేం మీలా ఉద్యోగాలు చెయ్యక పోయినా అంతో ఇంతో చదువు సంధ్యా ఉన్నదాన్నే. ఏం మరీ అంత తీసిపా రేసి మాట్లాడుతున్నారు" ఆవిడకోపం వచ్చింది. వాతావరణం మారిపోయింది. నిర్మలకిదంతా ఏమిటోగా ఉంది. ఇప్పుడు చదువు సంధ్యల ప్రసక్తి, ఉద్యోగాల ప్రసక్తి గురించి ఆవిడెందు కంతగా చెప్పటం అన్పించింది.

అలలు అందని దూరంలో కూర్చు న్నారు నల్గురూ. పల్లీలతనెవరో అటుగా వస్తే కొని, నెమ్మదిగా వాటిని ఖర్చు చేస్తూ కూర్చున్నారు. ఇసుకలో ఏవో అర్థంకాని గీతలు గీస్తూ కూర్చుండి పోయిన నిర్మల అక్కాతమ్ముళ్ళ సంభా షణ వింటూంది. దూరంగా ఓ నల్గు రబ్బాయిలు అలలవైపుగా నడుచుకుంటూ వస్తున్నారు. ఒకతను ప్రభాకర్ లాగే ఉన్నాడు. అవును అతనే. వాళ్ళనుచూసి చెయ్యిఊపాడు సంతోషంగా. ఆ జట్టు నుండి విడివడి వడివడిగా నిర్మలవాళ్ళు కూర్చున్న వైపుగా వచ్చాడు.

"హలోసర్, గుడీవినింగ్" అంటూ శ్రీధర్‌ని విష్‌చేసి ప్రక్కనే చతికిల బడ్డాడు. "మీరు శ్రీధర్ సిస్టర్ కదూ" అంటూ వసుంధర వైపు తిరిగి చేతులు జోడించాడు. అతని చొరవ ఆమె కేమాత్రం నచ్చకపోయినా ఆ ధోరణి మోహన్రావుని ఆకర్షించింది. అతని ప్రక్కగా జరిగి "మీ స్వస్థలం ఎక్క డోయ్?" అంటూ కబుర్లలోకి దిగాడు. మధ్యమధ్యలో నిర్మల కూడా నవ్వుతూ ఏదో మాట్లాడుతూంది. వసుంధర చికాగ్గా చుట్టూ చూస్తూ కూర్చుంది.

"ఇక వెళ్దాంరా శ్రీ, చీకటి పడు తోంది" అంటూ లేచింది. ఆ వాతావర ణంలో ఎంతోసేపు ఇమడలేక బట్టల కంటిన ఇసుక దులుపుకుంటూ నలుగురూ లేచారు. బస్టాపులో ఓ పది నిముషాల నిరీక్షణ. ప్రభాకర్ అన్నాడు "నిర్మలగారూ! ఈరోజు మీరు రాక పోవడం కాదుగానీ భలే బోర్ కొట్టేసిం దండీ. ఎంతలోన్లీగా అన్పించిందో మరో తోడులేక" అతని కబుర్లు అలవాటే నిర్మలకి. జవాబుగా నవ్వేసింది. శ్రీధర్ చురుక్కుమంటూ చూశాడు ప్రభాకర్ వైపు. కాని అతనదేం గమనించలేదు. దూరంగా వస్తూన్న బస్‌ని చూస్తున్నాడు. అందరికీ 'గుడ్‌నైట్' చెప్పి తనుఎక్క వలసిన బస్ ఎక్కాడు.


o o o

ఆరుబయట వెన్నెట్లో చాప పరిచింది నిర్మల. చేతిలోని సన్నజాజుల్ని ఆప్యా యంగా మాలకడుతూంది. శ్రీధర్ ముభా వంగా ఉన్నాడు. దిండు మీదికి ఒరిగి మినుకు మినుకుమంటూ వెలవెలబోతున్న నక్షత్రాల్ని చూస్తున్నాడు అతన్ని ఓర కంట గమనిస్తున్న నిర్మల అతడేదో దీర్ఘాలోచనలో ఉన్నాడనుకుంది. తనే మైనా పలకరిస్తాడేమో, ఈ నాల్గురోజులు ఇంట్లో సందడితో అరుదైన ఏకాంతాన్ని అపురూపంగా ఎలా మొదలుపెడతాడో అని ఎదురు చూసి చూసి నిట్టూర్చింది.

శ్రీధర్ నిజంగానే ఆలోచనలో ఉన్నాడు. మధ్యాహ్నం అక్కయ్యకు వీడ్కోలిచ్చేందుకు స్టేషన్‌కి వెళ్ళాడు. ఆమె అన్నమాటలు చెవుల్లో ఇంకా మ్రోగుతున్నాయి. మొందర్నించీ మర దలు ఉద్యోగం చెయ్యడం ఎందుకని నిరసనగా అంటూనే ఉంది వసుంధర. కాని......... "ఎంత ఉద్యోగస్థు రాలైతే మాత్రం మగవాళ్ళతో అంతంత స్నేహాలేమిట్రా శ్రీ, మీ ఆవిడకి, ఆవిడ ఒక్కరోజు (ఆఫీసుకి) ఉద్యోగా నికి పోకపోతే ఆ కుర్రాడెవరో మన ఎదురుగానే అలా అనటం ఏం బావుంది. అదీ కట్టుకున్నవాడివి. నువ్వు ప్రక్కనే ఉన్నావనైనా లేదు. ఇదేం వరస" ఈ నాలుగు మాటలుచాలు అతని బలహీన మనసుకి. మనసంతా బరువుగా అన్పిం చింది. అక్కయ్య అన్నట్లు నిర్మల ఉద్యోగం చెయ్యవలసిన అవసరం ఏముందసలు? కాని ప్రొద్దంతా ఇంట్లో ఒక్కర్తె తను మాత్రం ఏం చేస్తుంది. తనిలా ఆలోచిస్తూ తల బద్దలు కొట్టు కునే బదులు నిర్మలనే పరిష్కారం చెప్పమంటే, కాని అసలు ఇక్కడ సమస్య ఏమిటి? తనకెలా చెప్పటం? అక్కలాగే నిర్మల గురించి అందరూ ఆలోచిస్తే తను భరించగలడా? అసలు ఆడవాళ్ళకి ఉద్యోగాలు, అపైన ఇలాంటి సమస్యలు ఎందుకు? "శ్రీధర్! ఏమి టంత తెగని ఆలోచన!" నిశ్శబ్దంగా ఆమెవైపు చూశాడు. ఏమని చెప్తాడా మెకు?

"శ్రీధర్! నేనొక విషయం చెప్పా లనుకుంటున్నాను," నెమ్మదిగా కళ్ళు వాల్చి ఒక్కక్షణం ఆగి "నేను ఉద్యో గం చెయ్యటం వలన మీకేదైనా ఇబ్బంది కల్గిస్తున్నానా?" ఉలిక్కి పడ్డాడు ఆమె ప్రశ్నకి. తన మనసు చదివినట్లే అడిగింది ఏమనిచెప్పాలి? తడ బడ్డాడతను. ఆమె వ్యాపకం వల్ల తనకేం ఇబ్బందిఅసలు? ఆఫీసులో తనకెంతమంది లేడీ కొలీగ్స్ లేరూ. మొన్న మొన్న సుమిత్ర అందరితో అంత స్నేహంగా మసులుతూందని మురళి ఎంత తేలిగ్గా కామెంట్ చేశాడు. అది తనకి చాలా అసహ్యమన్పించింది. ఎప్పుడూ ఆడ వాళ్ళని ఆదోరకంగా చూసే వాళ్ళు, మాట్లాడేవాళ్ళు ఎక్కడైనా ఉంటారు కాబోలు. నిర్మల కసలు ఆసందేహం ఎందుకొచ్చింది. బహుశ అక్క ప్రవ ర్తన ఆమె మనసుని నొప్పించిందేమో. తను మాత్రం ఇప్పటివరకూ ఎలా ఆలో చించాడు. ప్చ్. దేశం ఎంత ప్రగతి సాధించినా ఈ ఆడ, మగ అనే విచక్షణ తనలాటి వాళ్ళ ఆలోచనల్లోంచి అంత త్వరగాపోదేమో! గబుక్కున లేచి లోప లికి వెళ్ళిపోబోతున్న నిర్మల చేతిని పట్టుకులాగాడు. ఇటు తిరిగిన ఆమె కళ్ళల్లోని తడి వెన్నెట్లో మెరిసింది "నిర్మలా! సారీ నిర్మలా. నీ మనసుకి బాధ కల్గించేట్లు బిహేవ్ చేసిన అక్క య్యని, నన్నూ క్షమించలేవా?" ఆమెను ఒడిలోకి లాక్కుంటూ ఆమె కన్నుల సహజకాంతి కోసం వెతుక్కున్నాడు.

○



రాజకీయం

లక్షాధికారి నీలకంఠం మృత్యు శయ్యమీద ఉన్నాడు. పాపం డాక్టర్లు నిద్రాహారాలు మాని ట్రీట్ చేస్తున్నారాయన్ని ఒకవేళ బతక్కపోతే ఫీజు కేమయినా ధోకా జరుగుతుందేమో అని. కొడుకులు కూతుర్లు పోటీపడి పంతులవారీగా శుశ్రూష చేస్తున్నారు. వాటా కొద్దిగానైనా పెరగవచ్చుకదాఅని.

పాపం ఇంతమంది ఇంత కష్టపడ్డా నీలకంఠం మంచంమీదనుండి లేవలేక పోతున్నాడు. కళ్ళు, చెవులు, నోరు మాత్రమే ఆన్‌లో ఉన్నాయి. ఎప్పుడు ఆఫ్ అయ్యేది చెప్పలేం అంటున్నారు డాక్టరు. ఆయనకు మాత్రం ఇంకో అయిదేళ్ళు బతికి మరో పదిలక్షలు సంపాదించాలని ఆశ. కానీ ఎలా బ్లడ్ ప్రెషర్ ఓవేపు, కాన్సర్ ఓవేపు చంపుకు తింటున్నాయి.

ఓ శుభముహూర్తాన విసుగెత్తిన డాక్టర్లు ఫీజు ఏమయినా సరే,అని తెగేసి చెప్పారు. "లాభం లేదు మేం చెయ్యాల్సిందంతా చేశాం. కానీ ఇంకో రెండ్రోజులకంటె..." అసంపూర్తిగా వది లేశారు.

కొడుకులకు, కూతుర్లకు సంతోషించాలో దుఃఖించాలో అర్థంకాలేదు. కానీ నీలకంఠం మాత్రం భగవంతున్ని ప్రార్థించాడు.

"దేవా! నాకింకా బతకాలనుంది. నన్ను రక్షించు. నా ప్రాణం కాపాడ గలిగితే నీకొండకువచ్చి యాభైవేలు సమర్పించుకుంటాను."

దేవునికి ఆశ కలిగింది బ్రహ్మదగ్గరికి వెళ్ళాడు.

"నా భక్తుడు ప్రాణం కాపాడమని వేడుకుంటున్నాడు. అతని జీవితకాలం మరో ఘడియ పొడిగించు"ఆర్డరిచ్చాడు.


బ్రహ్మదేవుడు వినయంగా తలూపాడు. క్షణాలమీద గ్రాంటయ్యింది ఆర్డరు.

○ ○ ○ ○

నీలకంఠం కాస్త లేచి తిరుగుతున్నాడు. వచ్చిన ప్రాణం యాభైవేలు హుండిలో వెయ్యాలనేసరికి మళ్ళీ పోతోంది. కానీ వెయ్యకపోతే వచ్చిన ప్రాణం పొయ్యేలా ఉంది. అయినా ఆల్టరాల్ యాభైవేలు నెల్రోజుల్లో సంపాదించవచ్చు. డబ్బు సంపాదించడానికి ఎన్నో మార్గాలున్నాయి. అందునా తన లాంటి వాళ్ళకి మరీ.

తప్పేట్టులేదని ఒంటరిగానే బయలుదేరాడు కొండమీదికి బస్సు వెళ్తొంటే ఎక్కడపడిపోతుందో అని భయపడ్డాడు. ఏలాగోలా కొండపైకి చేరుకుంది బస్సు.

— గూడూరు శ్రీనివాసు



స్పెషల్‌దర్శనం టిక్కెట్లుతీసుకున్నాడు. భగవంతునిదర్శించుకుని థాంక్స్‌చెప్పేసి డబ్బు హుండీలో వేసేసాడు.

భగవంతుడు తృప్తిపడ్డాడు

నీలకంఠం తృప్తిగా ఇంటి ముఖం పట్టాడు.

○ ○ ○

మర్నాడు పేపర్లో వార్త

"నిన్న కొండమీదనుంచి దిగుతున్న బస్సు ఒకటి లోయలో పడిపోయింది. అదృష్టవశాత్తు ప్రయాణీకుల పరిస్థితి బాగానే వుంది. కానీ ఒకతను మాత్రం ప్రమాదస్థితిలో హాస్పిటల్లో చేర్చబడ్డాడు.

○ ○ ○


భగవంతుని సన్నిధిలో నిలబడి ఉన్నాడు నీలకంఠం.

"ఇదెక్కడి అన్యాయం భగవంతుడా నీ భక్తుల్ని ఇంత మోసం చేస్తావా?" ఆవేశంగా అన్నాడు.

చిద్విలాసంగా నవ్వాడు భగవంతుడు

"నీలకంఠం డబ్బు సంపాదన విషయంలో నేను నీవూ ఒకటే. లేకా అల్లా నువ్వు నీముందు తరాల వాళ్ళకోసం సంపాదిస్తున్నావు. నేను నా పెళ్ళి అప్పు తీర్చడానికి సంపాదిస్తున్నా! నువు బీదల నోళ్ళు కొడితే నేను మీనోళ్ళు కొడుతున్నాను. నువు సంపాదించిన పుణ్యం ఇంతసేపూ నిన్ను ఇక్కడ వుంచింది. మిగిలిన కాలమంతా నీ పాపం నిన్ను నరకంలో కాలుస్తుంది వెళ్ళు" ●

రైల్వే జంక్షన్



యర్రంశెట్టి శాయి

దగ్గరికొచ్చాక- ఆ బాడీను చుట్టి ఉన్న యూనిఫారం చూస్తూనే అర్థమయి పోయిందతనికి.

తన ఇంజన్‌లో మాట్లాడిన ఆ ట్రైన్ గార్డ్ అతను.

మరి ఇంజన్ డ్రైవరూ, ఫైర్‌మెన్ ఏమయినట్లు?

"మైగాడ్! ఈ ట్రైన్ గార్డులాగున్నాడు!"అన్నాడు రామ్మోహన్ గుర్తుపట్టి.

"నేనిప్పుడే వస్తాను. ఒక్క నిమిషం" అంటూ కోచ్‌ల పైనుంచీ ఇంజన్ వరకూ పరుగెత్తాడతను.

కానీ ఎవ్వరూ కనిపించలేదు. ఇంజన్ కూడా పూర్తిగా నీళ్ళల్లో మునిగి ఓ పక్కకు ఒరిగిపోయి కనిపించింది.

భవానీశంకర్ మనసంతా బాధతో నిండిపోయింది.

ఏమయ్యారు వాళ్ళు? నీళ్ళల్లో మునిగిపోయారా?

చుట్టూ ఓసారి చూశాడతను-

అప్పుడు కన్పించినయ్ ఆర్మీ బోట్స్-

ఒకటి, రెండు, మూడు, నాలుగు- వరుసగా వచ్చేస్తున్నయ్.

అతనికి అంత విషాదంలోనూ సంతోషం కలిగింది.

ఇంక తమకేం ఫరవాలేదు. అందరూ రక్షింపబడినట్లే-

పరుగుతో స్వప్న దగ్గరకు చేరుకున్నాడతను.

"స్వప్నా! అవిగో ఆర్మీ బోట్స్ వచ్చేస్తున్నాయ్-"

పిల్లలందరిలో ఆ మాటతో చలనం వచ్చేసింది. అందరూ కేకలు వేస్తూ బోట్ల వేపు చేతులూపసాగారు.

బోట్లు నెమ్మదిగా వారిని చేరుకున్నాయ్.

కోచ్‌కి అతి సమీపంగా వచ్చాక వుడెన్ ప్లాట్‌ఫారం వేసి కోచ్ మీదకు చేరుకున్నాడు రావ్.

"మీ అందరినీ క్షేమంగా తీసుకెళ్తాం! ఎవ్వరూ గాబరా పడనక్కర్లేదు" అన్నాడతను చిరునవ్వుతో.

"సార్! ముందు ఈ పాపకు అర్జంట్ మెడికల్ ఎయిడ్ కావాలి! లేపోతే మనకు దక్కదు-" అన్నాడు భవానీ శంకర్. దీనంగా.

రావ్ సుహాసిని వంక చూశాడు.

బాధతో విలవిల లాడుతూ, ఆయాసంతో రొప్పుతూ పడుకుని ఉందామె. శరీరం నీలిరంగులోకి మారిపోయింది.

"కానీ.... ఇక్కడ.... ఇప్పుడు..." అని ఆలోచిస్తూండే రామ్మోహన్ ఆయన దగ్గరకొచ్చాడు.

"నమస్తేసార్! నేను చిన్నాపురం ఏస్సెమ్‌ని!" అన్నాడతను.

రావ్ ఆశ్చర్యపోయాడు "హౌ దివెల్ యూ హేవ్ కమ్ హియర్?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"పిళ్ళ పరిస్థితెలా ఉంటుందోనని మనసుండబట్టక ఈత కొట్టుకుంటూ వచ్చానండీ!

ఈ పాపను ఆబోట్లో వెంటనే చిన్నాపురం పంపగలుగుతే అక్కడికి దగ్గర్లో ఉన్న గవర్నమెంట్ డిస్పెన్సరీకి పంపవచ్చు." సలహా ఇచ్చారతను.

రావ్‌కి తక్కున రాంజీరావ్ గుర్తుకొచ్చాడు. వెంటనే వెనక్కు తిరగి రాంజీరావ్‌తో మాట్లాడాడు.

"డాక్టర్! మీరు ముందు ఈపాపనుతీసుకుని చిన్నాపురం స్టేషన్ కెళ్ళిపోండి! మేము ఫాలో అవుతాము."

"ఓ, యస్! అయామ్ రడీ!" అన్నాడతను.

అందరు కలసి సుహాసినిని అతని బోట్‌లోకి చేర్చి దుప్పటి కప్పారు. రాంజీరావ్, రాధాకృష్ణ, రామ్మోహన్ లతో బోటు చిన్నాపురం వేపు దూసుకుపో సాగింది.

దారిలోనే సుహాసినిని పరీక్షించ సాగాడు రాంజీరావ్.

ఆమెకు శ్వాస సరిగ్గా అందక పోవటం-శరీరం నీలిరంగులోకి మారటం చూస్తూంటే కంజెనిటల్ హార్ట్ డిసీజ్ అని అనుమానం కలిగిందతనికి.

అయితే ఖచ్చితంగా డయాగ్నయిజ్ చేయగలగాలి.

రేడియాలాజీ, ఎలక్ట్రొ కార్డియోగ్రఫీ, ఏంగియో కార్డియోగ్రఫీ, కార్డియాక్ కాథెటెరైజేషన్, లాంటి స్పెషల్ ఇన్వెస్టిగేషన్స్ అవసరం.

ఇవన్నీ ఇక్కడెక్కడినుంచి వస్తాయ్? ఒకవేళ డయాగ్నసిస్ చేయగలిగిన హార్ట్ ఆపరేషన్ అవసరమయితే-ఆ సామాగ్రి తనదగ్గరెక్కడుంది? ఆలోచనలో పడ్డాడతను.

○ ○ ○

వుడెన్ ప్లాట్ ఫారం ద్వారా పిల్లలందరినీ రెండు బోట్లలో ఎక్కించటం పూర్తయిపోయింది. భవానీ శంకర్ చేయి పట్టుకుని తనూ బోట్‌లోకి నడచింది స్వప్న.

ఇదంతా ఇంకా నిజమని నమ్మ బుద్ధికావటం లేదామెకు. చావు బ్రతుకులకు మధ్య ఇంత నారోగాప్ ఉంటుందంటే ఆశ్చర్యంగా ఉంది.

"ఇంకెవరయినా ఎక్కడయినా ట్రాప్ అయారా?" అడిగాడు రావ్ భవానీ శంకర్‌ని.

"ఇంజన్ డ్రైవర్, అతని అసిస్టెంట్స్ ఏమయ్యారో తెలీటం లేద్సార్.... గార్డ్ డెడ్‌బాడీ మాత్రం అటు కొట్టుకుపోవటం చూదాను...."

రావ్ మనసంతా బాధతో నిండిపోయింది. "పూర్ ఫెలో...." అన్నాడు జాలిగా.

హఠాత్తుగా గాలి స్తంభించిపోయింది.

అందరూ ఆశ్చర్యంగా ఆకాశం వేపు చూశారు. రావ్ కలవరపాటుతో చుట్టూ చూశాడు. ఓ ప్రక్క నుంచీ మబ్బులు కమ్ముకొచ్చేస్తున్నయ్. వాటి వెనుక నుంచీ మహా ప్రళయం ముంచుకొస్తున్నట్లు భయంకరమయిన గాలి కెరటాల శబ్దాలు. మహీధర్ గుండెలు గుభేల్ మన్నయ్. చుట్టూ కారు చీకటి కమ్ముకొచ్చేస్తోంది.

రాధాకృష్ణభార్య మిసెస్ అరుణ అంతకుముందే చెప్పిన విషయాలు ఇద్దరికి గుర్తుకొచ్చినయ్.

'EYE OF THE CYCLONE' షుమారు గంటసేపు వుంటుందేమో! ఆకాసేపే వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. అయితే ఒకసారి కన్ను దాటిందంటే– అంతకుముందు వీచిన గాలులకంటే తర్వాత వీచే గాలులు మరింత భయంకర పరిమాణంలో– మరింత ఎక్కువ ఆస్తి నష్టం కలుగజేసే అవకాశం ఉంది. కుంభవృష్టి మొదలయిపోతుంది. ఆ పరిస్తితి మరికొన్ని గంటలపాటు ఉంటుంది...."

అంటే మరికొద్ది నిమిషాల్లోనే కన్ను ఈ ఏరియాని పూర్తిగా దాటేస్తుందన్న మాట!

"సార్!– మనం వెంటనే చిన్నాపురం చేరుకోవడం మంచిదనుకుంటాను. లేపోతే చాలా పెద్దప్రమాదంలో చిక్కుకుంటాము–" అన్నాడు మహీధర్.

"అవును! అదిమంచిది! వాడ్డూయూసే మేజర్?" మేజర్నడిగాడతను.

"యస్! మన ట్రక్స్ దగ్గరకు చేరుకున్నా–అక్కడ సెక్యూరిటీలేదు. విజయవాడ చేరుకోవటం కుదరదు. లెటజ్‌గోటూది నియరెస్ట్ సేఫ్‌ప్లేస్...."

హెలికాప్టర్ వైర్‌లెస్‌లో హెచ్చరికలు ప్రారంభించింది.

సైక్లోన్‌గాలులు– కుంభ వర్షం–అతివేగంగా దక్షిణదిశనుంచీ– ఆ ప్రాంతాన్ని సమీపిస్తున్నాయన్న సైక్లోన్ తూర్పునుంచీ సమీపిస్తే ముందు ఉత్తరగాలులు వీస్తాయ్. తర్వాత కన్ను పశ్చిమదిశకు పోగానే గాలులు దక్షిణ దిశనుండీ ప్రారంభమవుతాయ్.

మరుక్షణంలో మూడు బోట్లూ చిన్నపురంవేపు బయల్దేరినయ్.


కొద్ది గజాలదూరం వెళ్ళాయోలేదో– ఒక పెద్ద గాలి కెరటం భయంకరమయిన శబ్దంతో దక్షిణదిశనుంచీ దూసుకొచ్చింది. దాని వెనుకే వర్షపుజల్లు–

"మైగాడ్ స్టార్టయిపోయింది" కలవరపాటుతో అన్నాడు రావ్.

మేజర్ ఏమాత్రం చలించటంలేదు. తాపీగా కూర్చుని వైర్‌లెస్‌లో మాట్లాడుతున్నాడు. మూడు బోట్స్‌ని కలిపి గొలుసులతో కట్టేశారు ఆర్మీజవానులు. మూడు ఒకే లైన్‌లో ముందుకి సాగిపోతున్నయ్.

ం ం ం ం ం

సుహాసినిని తీసుకుని వెళ్తోన్న బోట్ అప్పటికే చిన్నాపురం స్టేషన్ దరిదాపులకు చేరుకుంది. నీళ్ళు మోకాలు లోతుకి తగ్గగానే రామ్మోహన్ సుహాసినిని



భుజంమీద పడుకోబెట్టుకుని పడిపడిగా స్టేషన్‌వేపు పరుగెత్తసాగాడు. అతని వెనుకే రాంజీరావ్, రాధా కృష్ణకూడా పెద్ద పెద్ద అంగలతో నడవ సాగారు. ఆర్మీజవాన్లు బోటు నెట్టుకుంటూ వస్తున్నారు. గాలీ వర్షం క్షణక్షణానికీ పెరిగిపోతున్నయు.

స్టేషన్ చేరుకోగానే సుహాసినిని పరీక్షించాడు రాంజీరావ్.

సుహాసినికి శ్వాస ఏమాత్రం అందుతున్నట్లు లేదు. మరో పక్క శరీరం నీలం రంగులోకి మారిపోతుంది.

ఇందుకు రెండు కారణాలుండవచ్చు.

నరాల్లో ప్రవహించే రక్తం సిస్టమిక్ ప్రవాహంలో కలసిపోవటం–

లేదా ఈ సైక్లోన్‌లో తడవటం వల్ల న్యూమోనియా రావటం–

శ్వాస నాళంలో ఏదయినా అడ్డుపడి శ్వాస అందకపోవటం

డక్టస్ వాల్వ్ క్లోజ్ అవకపోవడం గానీ, గుండెలో చిల్లు ఉండటంగానీ– ఏదైనా ఉండవచ్చు.

ఏదయినా గుండె ఆపరేషన్ చేయాలంటే ఆపరేషన్ థియేటర్, ఎక్విప్‌మెంట్ అన్నీ ఉండాలి!

అవన్నీ కావాలంటే విజయవాడ వెళ్లాల్సిందే! అందుకు మరో రెండు మూడు గంటలయినా టైమ్ పడుతుంది అంతవరకూ పాపను బ్రతికించటం ఎలా?

ఎటూ తోచటంలేదతనికి.

"దగ్గరలో ఏదయినా హాస్పిటల్ ఉందా మిస్టర్ రామ్మోహన్?" అడిగాడు రాంజీరావ్.

"లేద్సార్...."

రాంజీరావ్ ఆలోచనలో పడ్డాడు.

సుహాసిని పరిస్థితి మరీ క్షీణించిపోతున్నట్లు తెలుస్తూనే ఉందతనికి.

ం ం ం ం

మరి కొద్ది క్షణాల్లో సైక్లోన్ గాలులు ఉధృతమయిపోయాయి. దాంతో పాటు వర్షం! ఆ గాలీ వానకు బోట్లు కాగితపు పడవల్లా ఉత్తర దిశకు కొట్టుకుపోసాగినయి. అది చూసేసరికి మేజర్ మొఖంలో రంగులు మారిపోయినయి. ఆర్మీ జవాన్లు ఎంత ప్రయత్నించినా బోట్లను చిన్నాపురం స్టేషన్ వేపు నడపడం సాధ్యం కావటం లేదు. ఆ పరిస్థితి గమనించే సరికి అందరి మొఖాల్లోనూ మళ్ళీ ఆవేదన నిండిపోయింది. ఎవరికీ మాట రావటం లేదు.

పిల్లలంతా ఆ వర్షానికీ, గాలికీ వణికిపోతున్నారు. ఆర్మీ జవాన్లు బలమంతా ఉపయోగించి తెడ్లు వేస్తున్నా ప్రయోజనం లేకపోతోంది.

మరికొద్ది నిమిషాల తర్వాత పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. బోట్లు చిన్నాపురం స్టేషన్‌కి దూరంగా కొట్టుకుపోసాగినయ్.

రావ్, మహీధర్‌ల మొఖాలు పాలిపోయినయి. మేజర్‌కి మతిపోయినట్లయింది. గట్టిగా కేకలు వేస్తూ బోట్స్‌ని అదుపులోకి తెచ్చేందుకు జవాన్లకు ఆదేశాలివ్వసాగాడు.

○ ○ ○ ○

స్టేషన్‌లో టేబుల్ మీద పడుకున్న సుహాసిని పరిస్థితి గమనిస్తున్నకొద్దీ రాంజీరావ్‌కి అశాంతి పెరిగిపోసాగింది.

ఆమె చనిపోవడం ఖాయమని తెలుస్తూనేఉంది. దేశమంతా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న తనలాంటి హార్ట్ స్పెషలిస్ట్ పక్కన ఉండగానేఆ పాప గుండెకు సంబంధించిన జబ్బుతో చనిపోతే నిజంగా ఎంత బాధాకరమయిన విషయం అది! అన్ని హంగులతో ఆపరేషన్ థియేటర్ పక్కన లేకపోతే తనూ మిగతా మామూలు మనుషులతోసమానమేనా? తన సామర్థ్యం, అనుభవం, చదువూ-అన్నీ వృధాయేనా?

హఠాత్తుగా ఓ ఆలోచన వచ్చిందతనికి.

తన కిట్ ఓపెన్‌చేసిచూశాడు. అందులోనికాగితాలూ, మందులూ, ఇంజెక్షన్లూ అన్నీ తీసి కింద పెడుతూంటే అట్టడుగున ఓ మూలగా కనిపించిందది.

పొడుగాటి సన్నని ప్లాస్టిక్ ట్యూబ్.

రాంజీరావ్ మొఖం ఆనందంతో విప్పారింది.

"మిస్టర్ రామ్మోహన్-" పిలిచాడతను.

"యస్సార్"

"నాకు సరికొత్త బ్లేడ్ ఒకటి అర్జంటుగా కావాలి- తేగలరా? అర్జంట్ అయ్ సే!"

రామ్మోహన్ ఆశ్చర్యపోయాడు.

"బ్లేడంటే- మనం గడ్డం గీసుకునే...."

"యస్! కరెక్ట్ అయ్‌సే! కమాన్! గెట్ మీ వన్! క్విక్"

రామ్మోహన్ ఇంక ఆలస్యం చేయలేదు. తలుపులు తెరచుకొని నీళ్ళల్లో నుంచి తన క్వార్టర్స్ వేపు పరుగెత్తి- అయిదు నిమిషాల్లో కొత్త బ్లేడ్ పేకెట్

FREE!! ఉచితం!!

యువతరం

యౌవనదశ సాహస కృత్యములను నొనర్చే కాలము. అనేక మంది తమ యౌవనకాలములో అద్భుత కార్యములను వివిధ రంగాలలో సాధించి కృతార్థులైయ్యారు. 'జార్జి వాషింగ్‌టన్' తన ఇరవై రెండో సంవత్సరములోనే ఖ్యాతి వహించిన సేనాపతి అయ్యాడు. 'జోన్ ఆఫ్ ఆర్క్' తన పందొమ్మిదవ సంవత్సరాల లోపుగానే ఎంతో విశేషమైన జీవితం జీవించి తనువు చాలించింది. 'గ్లాడిస్టన్' తన ఇరవై రెండవ సంవత్సరములోనే పార్లమెంటు సభ్యుడయ్యాడు. 'బేకన్' తన పదహారవ సంవత్సరములోనే కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయములో విద్యను పూర్తి చేసాడు 'షెల్లి' తన పదిహేడవ సంవత్సరమునే గ్రంథకర్త అయ్యాడు. 'ర్యాఫిల్' నలభై సంవత్సరానికి చిత్రకళలో ప్రపంచఖ్యాతి గడించాడు క్రైస్తవ మతములో కూడా ఆత్మీయంగా ఒక గొప్ప సంస్కరణను తెచ్చిన 'మార్టిన్ లూథర్' మరి కొద్ది మంది అతని అనుచరులు కేవలం కాలేజీ విద్యార్థులే. ఈ ఈ యౌవనులు బలవంతులై దేశాన్ని కాపాడుటకైన, బలహీనులై దేశాన్ని కొల్లగొట్టుటకైన పెద్దలు కొంతవరకు బాధ్యులే. వారు ఘనత నొందిన, అవమానం పొందిన అది వారిని పెంచిన పెద్దవారికే చెల్లుతుంది.

"బాలుడు నడువవలసిన మార్గము వానికి నేర్పుము. వాడు పెద్దవాడైనప్పుడు. దాని నుండి తొలగిపోడని" పరిశుద్ధ గ్రంథము ఆదేశిస్తుంది. యౌవనస్థులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచుకొందురని ప్రశ్నిస్తే అది దేవుని వాక్యమును జాగ్రత్తగ పఠించి, అలా ప్రవర్తించుట చేతనే దైవ వాక్యము మన పాదములకు దీపము. మన త్రోవలకు వెలుగు. "The strength of the nation is in it's homes" అన్నారెవరో. హృదయపరివర్తనలేని విద్యవలన ఎటువంటి ప్రయోజనముందరు. "ఒకడు కొత్తగా జన్మించితేనేగాని దేవుని రాజ్యం చూడలేడని" పలికిన క్రీస్తు గురించి తెలుసుకున్నారా?

ఉచితం	ఉచితం
కరుణామయుడైన యేసుక్రీస్తు జీవితచరిత్ర, ఆయన కమనీయ బోధలు తెలియజేసే అందమైన పుస్తకం ఉచితంగా పొందదలచుకుంటే ఈరోజే మీ చిరునామా మాకు వ్రాయండి.	డా॥ ఎస్. జాన్ డేవిడ్, పోస్టు బాక్సు నెం. 14, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా. FAR CORNERS

GOSPEL MESSAGE

ఒకటి తెచ్చి రాంజీరావ్ ముందుంచేడు.

○ ○ ○

ఆర్మీ మేజర్‌కేమీ తోచటం లేదు. తను చాలా సార్లు సైక్లోన్‌లో వరదల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించాడు గానీ. ఇలాంటి భీకరమయిన గాలీ వాన మధ్యలో ఎప్పుడూ ఇరుక్కోలేదు.

ఏదేమయినా ఏదొక విధంగా ఈ పరిస్థితి నుంచీ తప్పించుకోవాలి. తమ ఆర్మీ వాళ్ళకేమీ సమస్య లేదు. అందరూ గజ ఈతగాళ్ళే! బోట్లు మునిగిపోయినా తిరగబడినా కూడా ఎవరికీ ప్రాణాపాయం జరగదు. ఎటొచ్చీ ఈ పిల్లలందరినీ జాగ్రత్తగా చేర్చాలంటేనే సమస్య.

హఠాత్తుగా అతని మెదడులో మెరుపు మెరిసినట్లయింది. వెంటనే పక్క బోట్‌లో ఉన్న లెఫ్టినెంట్ అరోరాని పిలిచి తన ఆలోచన గురించి చెప్పాడు. అరోరా మొఖం కూడా వెలిగిపోయింది. ఆర్మీ ఈతగాళ్ళందరూ మరుక్షణంలో నీళ్ళల్లోకి దూకి ఈత కొడుతూ బోట్లను పక్కకు నెడుతూ వాటి దిశను చిన్నాపురం స్టేషన్ వేపుకి మార్చడానికి ప్రయత్నాలు చేయసాగారు.

కొద్ది నిమిషాల తర్వాతగాని వారి శ్రమకు ఫలితం దక్కలేదు. బోట్లన్నీ స్టేషన్ దిశకు కదలసాగినయ్. అయితే వాటి వేగం మాత్రం సంతృప్తికరంగా లేదు. మరి కొద్దిసేపటికి స్టేషన్ దరిదాపుల కొచ్చేశాయవి. ఇప్పుడు వాళ్ళు గుండె లోతున ఉన్న నీటిలో నడుస్తూ బోట్స్‌ని ముందుకు తోసుకుపోవడం ప్రారంభించారు. దాంతో బోట్ల వేగం కొద్దిగా పెరిగింది.

అంతవరకూ ప్రాణాలు బిగపట్టుక్కూర్చున్న వారందరికీ మొఖంలో కళ వచ్చేసింది.

○ ○ ○ ○

స్టేషన్లోనే ఉన్న స్టౌ మీద వేడినీళ్ళు కాచి చేతులు కడుక్కున్నాడు రాంజీరావ్. రాధాకృష్ణ, రామ్మోహన్, ఆర్మీ జవానులు అందరూ నిశ్శబ్దంగా చుట్టూ నిలబడి అతనేం చేస్తాడా అని చూడసాగారు.

రాంజీరావ్ గ్లోవ్స్ తొడుక్కున్నాడు. అతని మొఖంలో హఠాత్తుగా మార్పు వచ్చేసింది. సాధారణంగా ప్రతి డాక్టర్‌కీ ఆపరేషన్ టేబుల్ దగ్గర వచ్చే మార్పు అది. ఆ కొద్దిసేపు మానవుడికి అతీతంగా ఓ వినూతన స్థితిని పొందటం. 'తను' అనేది మర్చిపోయి తన విజ్ఞానాన్ని, అనుభవాన్నీ మిళితం చేసిన రూపంలోకి పరకాయ ప్రవేశం చేయడం.

తన కిటికీలో నుంచి 'పెంటతాల్' ఇంజెక్షన్ తీసి సిరెంజ్‌లోకెక్కించాడు. పేషెంట్ నిద్రలోకి జారిపోవడానికిచ్చే ఇంజెక్షన్ అది!

ఇంజెక్షన్ ఇవ్వటం పూర్తయ్యాక బ్లేడ్ చేతిలోకి తీసుకున్నాడు.

తను చేయబోయే సర్జరీ పాపప్రాణాల్ని కాపాడుతుందన్న నమ్మకంలేదు. కానీ ఒకవేళ తనుచేసిన డయాగ్నసిస్ కరెక్ట్ అయితే మాత్రం పాప ప్రాణాలు

తాత్కాలికంగా రక్షింపబడతాయి. ఆ తరువాత ఏం జరుగ నున్నదో, ఎలా జరుగ నున్నదో తనకుతెలీదు.

ఫస్ట్ సేవ్ ది లైఫ్! తను TRACHEASTEOMY (ట్రాకియాస్టమీ) చేయదల్చుకున్నాడు. సుహాసిని గొంతుకింద గుంటలా కనబడుతున్న చోటకు అతని చేతులు వెళ్ళినయ్. రక్తం ఎర్రగా గొంతుచుట్టూ అలుముకుంటోంది. అందరూ ఆదృశ్యం చూడలేక కళ్ళు మూసుకున్నారు.

ఒక్కనిమిషంలో గొంతుకి చిన్న రంధ్రం ఏర్పడింది. వెంటనే తనుసిద్ధంగా ఉంచుకున్న ప్లాస్టిక్ ట్యూబ్ తీసుకుని ఆ రంధ్రం గుండా శ్వాసనాళంలోకి దించాడతను. దాని పైకొనగొంతులోనుంచి బయటకు కొంచెంగా చొచ్చుకొచ్చి కనబడుతోంది. ప్లాస్టర్ కత్తిరించి ఆ ట్యూబ్ చుట్టూ అంటించాడు.

మరుక్షణంలో అతనిపెదాలమీద చిరునవ్వు వెలసింది. పాపకు తేలిగ్గా శ్వాస అందుతోందిప్పుడు. అంటే తన డయాగ్నసిస్ కరెక్టే.

ఆమె శరీరం క్రమక్రమంగా నీలిరంగునుంచి మామూలు రంగుకి మారటం ప్రారంభమయింది.

అయితే ప్రమాదం పూర్తిగా గడచిపోలేదు.

వెంటనే ఆమెను ఏదొక ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్ళి మేజర్ ఆపరేషన్ చెయ్యాలి.

గదిలో నిలబడ్డ వారందరూ తేలిగ్గా గాలి పీల్చుకున్నారు.

"అయిపోయిందాసార్?" నెమ్మదిగా అడిగాడు రామ్మోహన్.

"ఓవర్ అయ్ సే! కమాన్! ఈ కాటన్, ఈ బాండేజ్‌క్లాత్- ఇవన్నీ క్లీన్ చేయించేయండి...."

రామ్మోహన్, మస్తాన్రావ్ కలిసి ఆ కార్యక్రమం చేపట్టారు.

○ ○ ○ ○ ○

బోట్లు మూడూ చిన్నాపురం స్టేషన్ దరిదాపులకొచ్చేశాయి. నీళ్ళ లోతుకూడా బాగా తగ్గిపోయింది.

మరుక్షణంలో పిల్లలందరినీ జాగ్రత్తగా నీళ్ళల్లోకి దింపి స్టేషన్ వేపు నడిపించసాగారు ఆర్మీజవానులు.

పావుగంటలో ఆ కార్యక్రమం పూర్తయి పోయింది.

రావ్, మహీధర్ కూడా స్టేషన్లోకి చేరుకున్నారు. రామ్మోహన్ అప్పటికే క్వార్టర్స్‌లోనుంచి టవల్స్, లుంగీలు, దుప్పట్లుతీసుకొచ్చి పిల్లలందరికి ఇచ్చాడు. స్వప్న, భవానీశంకర్ వాళ్ళందరికీ తల, వళ్ళు తుడవటం, దుప్పట్లుకప్పి, ఫ్రాక్‌లు తీసి ఆరేయటంలాంటి కార్యక్రమల్లో మునిగిపోయారు.

"రామ్మోహన్" పిలిచాడు రావ్.

"యస్సార్!"

"వీళ్ళందరూ పాపం ఎంతో ఆకలిగా ఉండి ఉంటారు. కెన్ యూ ఎరేంజ్

సమ్‌థింగ్ వర్‌దెమ్. అఫ్‌కోర్స్-స్టేషన్ ఎర్నింగ్స్ నుంచీ నీక్కావలసిన ఎమౌంట్ తీసుకోవచ్చు-"

దబ్బేమీ అవసరంలేదండి! ఇందాకే మామిసెస్"కి చెప్పాను,'ఉప్మా, కాఫీ తయారుచేయమని. ఇంకోపావుగంటలో దడీ అవుతాయ్-"

"థాంక్యూ రామ్మోహన్- యూ డిజర్వ్ ఏన్ ఆన్ డిస్ప్యూటెడ్ రివార్డ్-మహీధర్!"

"యస్సార్-"

"గుర్తుంచుకోండి! దిస్ బాయ్ మస్ట్ బి రివార్డెడ్-"

"యస్సార్...."

మరికాసేపట్లో అందరికీ వేడివేడిగా ఉప్మా కాఫీలు అందించాడు మస్తాన్రావ్. పిల్లలందరికీ పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లయింది. నాలుగు బొగ్గుపొయ్యిలు కణకణలాడుతున్న రైల్వేబొగ్గు తాలూకూ నిప్పుతో తీసుకొచ్చి స్టేషన్‌లో ఉంచాడు రామ్మోహన్.

పిల్లలందరూ వాటిచుట్టూ చేరి చలి కాచుకోసాగారు.

"మిస్టర్ రావ్-" సుహాసిని పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోన్న రాంజీరావ్ పిలిచాడు.

"యస్-"

"ఈ బేబీని అర్జంటుగా ఆపరేషన్ థియేటర్‌కి తీసుకెళ్ళాలి–లేపోతే పరిస్థితి ప్రమాదకరం కావొచ్చు-"

రావ్‌కేమిచెయ్యడానికి తోచలేదు. ఆర్మీ మేజర్ వంక చూశాడు. అతను అప్పుడే వేడి కాఫీ తాగడం ప్రారంభించాడు.

కాఫీ పూర్తిగా తాగాక గానీ అతను మాట్లాడలేదు.

"డోంట్‌వర్రీ-గాలి కొంచెం తగ్గగానే మా హెలికాప్టర్ వస్తుందిక్కడికి..."

"దిస్ బేబీ కాంట్ వెయిట్ లాంగ్ అయ్‌సే. ఓ గంటలో ఏరేంజ్ చేయాలి" అన్నాడు రాంజీరావ్.

మేజర్ చిరునవ్వు నవ్వాడు.

"అఫ్‌కోర్స్- షి హాజ్ టు వెయిట్"

వైర్‌లెస్‌లో మళ్ళీ విజయవాడను కాంటాక్ట్ చేయసాగాడతను. రెండు హెలికాప్టర్లు సిద్ధంగా ఉంచబడ్డాయక్కడ. గాలి తీవ్రత తగ్గగానే చిన్నాపురం చేరుకునేందుకు వాటికి ఆదేశాలివ్వబడ్డాయి. అరగంటసేపు గడిచిపోయింది.

రాంజీరావ్‌కి పాప పరిస్థితి గమనిస్తున్నకొద్దీ ఆందోళన పెరిగిపోతోంది. గాలి తగ్గి, హెలికాప్టరు వచ్చి– విజయవాడ చేరుకుని, ఆపరేషన్ ప్రారంభించే వరకూ- పాప పరిస్థితెలా ఉంటుందో- లేచి కిటికీ దగ్గరకెళ్ళి బయటకు చూశాడతను. గాలి వేగం, వర్షం రెండింటి ఉధృతం కొంతవరకూ తగ్గిపోయిందిప్పుడు.

సరిగ్గా అప్పుడే మేజర్ రాంజీరావ్ దగ్గర కొచ్చాడు.

(సచిత్ర మాసపత్రిక)

యాజమాన్యం, తదితర వివరాలు

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	:	హైదరాబాదు
ఎంత కాలానికొకసారి	:	నెలకొకసారి
ముద్రాపకుని పేరు	:	పి. రామకృష్ణ
జాతి	:	భారతీయుడు
విలాసం	:	1-8-4/1/1 చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
ప్రకాశకురాలి పేరు	:	శ్రీమతి వి. లీలావతి.
జాతి	:	భారతీయురాలు
విలాసం	:	1-8-519/11, చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
సంపాదకురాలి పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	భారతీయురాలు
విలాసం	:	1-8-519/11, చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
పత్రిక యజమానురాలు	:	శ్రీమతి వి. లీలావతి

పై విషయాలు నాకు తెలిసినంతవరకు వాస్తవమేనని తెలియజేస్తున్నాను.

1-8-85 హైదరాబాదు (సం) వి. లీలావతి

"హెలికాప్టరు ఒకటి రిస్క్ తీసుకుని స్టార్టు చేస్తున్నారు డాక్టర్! ఇంకొద్ది సేపట్లో ఇక్కడికి చేరుకుంటుందది..."

రాంజీరావ్‌కి ధైర్యం వచ్చింది.

○ ○ ○ ○

విజయవాడ స్టేషన్ అంతా ఇసుక వేస్తే రాలనంత మంది ప్రయాణికులతో నిండిపోయింది. రంగనాయకుల చుట్టూ కొన్ని వందల మంది గుమికూడిపోయారు. అంతవరకూ రైళ్ళ లోపలే తల దాచుకున్న వారంతరూ- గాలీ వర్షం తగ్గు ముఖం పట్టగానే విరుచుకుపడ్డారు స్టేషన్ మీద.

"ఏమిటిది! స్టేషన్లో కాఫీ లేదు, టీ లేదు, ఫలహారాలు లేవు- ఏం చేస్తోంది మీ రైల్వే? ఎవరికయినా బాధ్యత అనేది ఉందా మీ రైల్వేలో?" అరుస్తున్నారందరూ.

రంగనాయకులు రెండు చేతులతో తల పట్టుక్కూర్చున్నాడు.

అతనేదయినా చెప్దామని ప్రయత్నించినా ఎవరూ ఏమీ వినిపించుకోవటం లేదు. సరిగ్గా ఆ సమయంలో స్టేషన్ బయట కారు దిగాడు జనరల్ మేనేజర్ పాయ్. అతని వెనుకే హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్స్ కూడా మరో కారులో నుంచి దిగారు.

జనాన్నందరినీ నెట్టుకుంటూ, తోసుకుంటూ స్టేషన్ సూపరింటెండెంట్ రూమ్‌కి చేరుకునేసరికి బ్రహ్మప్రళయమైపోయింది.

"వాటీజ్ గోయింగ్ ఆన్ హియర్?" అన్నాడు పాయ్ కుర్చీలో కూర్చుంటూ.

రంగనాయకులు కొద్ది క్షణాలు తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. జనరల్ మేనేజర్ ఇంత హఠాత్తుగా ఊడిపడతాడని అతనూహించలేదు. అతనిలో సన్నగా వణుకు ప్రారంభమయింది. జనరల్ మేనేజర్ చేతిలో రెండుసార్లు డిస్మిస్ అవబోయినంత పని జరిగింది తనకు. అప్పటి నుంచీ టెర్రర్!

"యస్సర్... నథింగ్ సర్... సైక్లోన్... డ్యూ టూ వుచ్.... రిఫ్రెష్‌మెంట్స్..."

పాయ్ అదేమీ వినిపించుకోలేదు.

"మీరేమేం ఎరేంజ్‌మెంట్స్ చేశారు- కాటరింగ్ విషయంలో?" సూటిగా అడిగాడతను.

"డి.ఆర్.ఎమ్.గారు హోటల్స్‌కి ఆర్డర్స్ ఇచ్చారండీ...."

"మరి అవన్నీ పాసింజెర్స్‌కి అందాయా?"

"ఇంకా లేదండీ"

"యూ ఆర్ డిస్మిస్డ్" అన్నాడు.

రంగనాయకులు పై ప్రాణాలు పైనే పోయాయ్. తననిక దేవుడు కూడా రక్షించలేడు.

○ ○ ○ ○

హెలికాప్టర్ రోడ్డుకవతల కొండకు దగ్గరగా దిగింది.

మరుక్షణంలో సుహాసినిని తీసుకుని రావ్, రాంజీరావ్, రామ్మోహన్, మహీధర్ హెలికాప్టరు దగ్గరకు చేరుకున్నారు.

వర్షం గాలీ చాలావరకూ తగ్గిపోయాయిప్పుడు. ఉండుండి గాలి మాత్రం విసురుగా వీస్తోంది.

రావ్, రాంజీరావ్ కూర్చుని సుహాసినిని తమ వళ్లో కూర్చోబెట్టుకున్నారు.

"మహీధర్ పిల్లలందరినీ హెలికాప్టరులో పంపించే వరకూ మీరిక్కడే ఉండండి..." చెప్పాడు రావ్.

"యస్సార్...." అన్నాడు మహీధర్. పైలట్ రామ్మోహన్‌నీ, మహీధర్‌నీ దూరంగా వెళ్ళమని సంజ్ఞ చేసి ఇంజన్ స్టార్టు చేశాడు.

మరికొద్దిసేపట్లో హెలికాప్టరు పైకి లేచింది. విజయవాడ చేరుకునేసరికి అక్కడ రైల్వే అంబులెన్స్ సిద్ధంగా ఉంది. సుహాసినిని అంబులెన్స్‌లో స్ట్రెచర్ ద్వారా చేర్చారు అంబులెన్స్ స్టాఫ్. రావ్, రాంజీరావ్ ఇద్దరూ అంబులెన్స్‌లో సుహాసిని పక్కనే కూర్చున్నారు.

కొద్ది దూరం వెళ్లారో లేదో సుహాసిని పరిస్థితి అనుమానం కలిగించింది రాంజీరావ్‌కి. ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని ఓ క్షణం పరీక్షించాడో లేదో అతని మొఖంలో ఆందోళన చోటు చేసుకుంది.

ఆమె పల్స్ అందటం లేదు.

○ ○ ○ ○

బొగ్గుల కుంపటి వేడికి పిల్లల బట్టలన్నీ చాలావరకూ ఆరిపోయినయ్. స్వప్న ఓ కుంపటి ముందు కూర్చుని విరబోసుకున్న జుట్టుని ఆరబెట్టుకుంటోంటే వింత అందం సంతరించుకున్న ఆమె రూపాన్ని తదేకంగా చూడసాగాడు భవానీశంకర్.

అయితే స్వప్న అతనిని గమనించడం లేదు. ఆమె ఆలోచనలన్నీ సుహాసిని మీదే ఉన్నాయ్.

వారిద్దరినీ దూరంగా కుర్చీలో కూర్చుని గమనిస్తోన్న మహీధర్‌కి ఛటుక్కున తులసి గుర్తొచ్చింది.

ఆమె గుర్తొచ్చేసరికి మనసంతా అదోలా అయిపోయింది. తన మీద చాలా కోపంవచ్చి ఉంటుంది తులసికి. అసలు తను ఇల్లు వదిలివెళ్ళిపోతుందేమో ఈపాటికి! ఆ ఆలోచన రాగానే అతని మనసులో విపరీతమయిన అశాంతి ప్రారంభమయింది. ఆనాటి తన ఆరాధ్యదేవత- తనను బాల్యంలోనుంచి యవ్వనంలోకి విసిరేసిన అందాలరాణి-ఇన్నేళ్ళ తరవాత- సముద్రమంత కోర్కెను రగిలిస్తూ కౌగిట్లోకొస్తే- ఈ సువర్ణావకాశాన్ని, ఆకాశమంతటి వలపు దాహాన్ని- అలానే వదిలి ఈ రైల్వే స్టేషన్‌లో-

మహీధర్‌కి చిరాకేసుకొచ్చింది.

మనిషి జీవితం ఎందుకసలు? చిన్నప్పుడంతా పుస్తకాల్లోనూ. పెద్దయాక ఉద్యోగాల్లోనూ గడిపి రిటైరయిపోడానికా? మనిషికీ యంత్రానికీ ఇక తేడా

ఏముంటుంది?

తీయని అనుభూతులూ, మరువరాని స్నేహాలూ, చిలిపి తలపులు, చిక్కని వలపులూ- ఇవేగా మనిషిని యంత్రానికి భిన్నంగా తీర్చిదిద్దేవి?

మరి తను వాటన్నిటినీ కాదని- జీవితమంతా ఓ మధురస్వప్నంగా నిలిచిపోగల తులసి కౌగిలిని ఎందుకు నిర్లక్ష్యం చేశాడు?

ఊహు! విజయవాడ చేరుకున్నాక తను భిన్నగా తులసి దగ్గరకెళ్ళాల్సిందే! డి. ఆర్. ఎమ్ రావ్ అడ్డు చెప్పినా, రిక్వెస్ట్ చేసినా, ఆఖరికి జనరల్ మేనేజర్ వద్దన్నా సరే!

తన ఉద్యోగంకంటే తన జీవితం ముఖ్యం.

జీవితంలో ఇదెంతో ప్రాముఖ్యత ఉన్న ఘట్టం!

అదుగో హెలికాప్టర్ వస్తోంది...." పిల్లలు అరచారు.

మహీధర్ బయటకు వెళ్ళిచూశాడు. రెండో హెలికాప్టర్ అది.

కొంతమంది పిల్లల్ని తీసుకుని రీనా సిస్టర్ బయల్దేరింది.

వారిని పంపించడానికని తనూ వారితోపాటు బయల్దేరాడు మహీధర్.

రాంజీరావ్ మొఖంలో ఓ విధమైన నిర్లిప్తత చోటు చేసుకుందిప్పుడు.

రైల్వే హాస్పిటల్ ఆపరేషన్ థియేటర్‌లోకి అడుగు పెట్టాడతను. టేబుల్ మీద సుహాసిని పడుకుని ఉంది. థియేటర్‌లో అన్నీ సిద్ధంగా ఉంచారు. ఇద్దరు రైల్వేడాక్టర్లు కూడా తనకు సహాయపడ్డానికి నిలబడ్డారు.

రాంజీరావ్ తనను తాను మర్చిపోయాడు. అతని చేతివేళ్ళు కంప్యూటరైజెడ్ విషన్ లీవర్స్‌లాగా కదులుతున్నాయ్.

రావ్ థియేటర్ బయటే డాక్టర్ రూమ్‌లో కూర్చున్నాడు. అతనికి అంతకుముందే తెలిసిన వార్త కొంచెం కలవరపాటు కలిగించింది. అది జనరల్ మేనేజర్ పాయ్ విజయవాడ చేరుకున్నాడన్న వార్త.

రావడంతోనే స్టేషన్ సూపరింటెండెంట్ రంగనాయకుల్ని డిస్‌మిస్ చేశాడన్న వార్త మరికాసేపటి తర్వాత వినేసరికి మూడ్ పూర్తిగా పాడయి పోయింది.

భవానీశంకర్, స్వప్నా ఇద్దరూ ఆత్రుతగా అక్కడికి రావడంతో రావ్ ఏకాంతానికి భంగం కలిగింది.

"సుహాసిని ఎలావుంది సార్?" అడిగింది స్వప్న ఆందోళనగా.

"ఆపరేషన్ అవుతేగానీ చెప్పలేమన్నారు డాక్టరు-" చెప్పాడు రావ్.

స్వప్న దిగాలు పడిపోయింది.

రావ్ పక్కనే ఉన్న బెంచీమీద నిస్సత్తువుగా కూర్చుండి పోయింది. భవానీ శంకర్ ఆ గదిలోనే పచార్లు చేయసాగాడు.

అరగంట గడిచిపోయింది.

ఓ నర్స్ రావ్ దగ్గరకొచ్చింది.

"సార్! మీకోసం 'టీ' ఎరేంజ్ చేశాము...." అందామె.

"ఓ థాంక్యూ– మీరిద్దరు కూడా రండి! 'టీ' తాగి వద్దాం!" అన్నాడు రావ్ స్వప్నతో.

"వద్దండీ! నాకేమీ తీసుకోవాలనిపించటం లేదు–" అందామె.

"కామాన్ మిస్టర్ శంకర్–" అతనిని పిలిచాడు రావ్,

ఇద్దరూ పక్కనే ఉన్న మరో రూమ్‌లోకెళ్ళి సోఫాలో కూర్చున్నారు. వార్డ్ బాయ్ రెండుకప్పుల్లో "టీ" తీసుకొచ్చి వారిముందుంచాడు.

"మీ ప్రోగ్రాం ఏమిటి మిస్టర్ శంకర్! నన్నడిగితే ఇవాళంతా మీరు మా రైల్వే ఇనిస్ట్యూట్‌లో విశ్రాంతి తీసుకుని రేపు మీ ఊరికి బయల్దేరటం మంచిదని అనుకుంటున్నాను." అన్నాడు రావ్ "టీ" తాగుతూ.

"అదే బెటరని నేనూ అనుకుంటున్నాను సార్! అయితే రేపీ సిస్టర్ 'అభిప్రాయం ఏమిటో తెలీదు. మీకు నిజం చెప్పాలంటే– నేను ఆ స్కూల్‌కి సంబంధించిన వ్యక్తిని కాను!"

రావ్ ఆశ్చర్యపోయాడు.

"మరి...." అన్నాడు సంశయంగా. భవానీశంకర్ కొంచెం బిడియపడ్డాడు.

"నేను స్వప్నను ప్రేమించానండీ! ఆమె కోసమే– వాళ్ళతోపాటు వైజాగ్ వెళ్ళాను వస్తోంటే ఈ దారుణం జరిగిపోయింది.."

"ఓ! ఆమె మీ గాళ్‌ఫ్రెండ్ అన్నమాట!" అర్థమయినట్లు అన్నాడు రావ్.

"ఇంకా లేద్సార్! ఇప్పటివరకూ అంతా వన్‌వే ట్రాఫిక్కే–"

రావ్ నవ్వాడు.

"మరి మీ ఈ శ్రమంతా వృథాయేనా?"

"నోసార్! నెవర్! ప్రేమించిన అమ్మాయితో ప్రేమింపబడాలంటే చాలా మార్గాలున్నాయ్! అందులో ఇలా వెంబడించటం ఓ మార్గం! అంతే–" చిరునవ్వుతో అన్నాడతను.

రావ్‌కి నవ్వాగలేదు.

హఠాత్తుగా అతనికి చంద్రకళ గుర్తుకొచ్చింది. దాంతో అతని మనసంతా బాధతో నిండిపోయింది. ఈ వెదర్ సాయంత్రానికల్లా క్లియరయి పోవచ్చు. అప్పుడప్పుడూ ఓ జల్లు పడినా అది లెఖ్ఖలోనిది కాదు. సాధారణంగా ఖాజీపేట డైరక్షన్‌లో రైల్వేట్రాక్ ఎప్పుడూ దెబ్బతినదు. ఎన్నో సైక్లోన్‌ల నుంచీ గమనిస్తున్నాడు తను.

కొంత దూరంవరకూ కొండప్రదేశం అవటంవల్ల సైక్లోన్ ఎఫెక్ట్ అంత ఎక్కువగా ఉండదక్కడ. కనుక న్యూఢిల్లీ కెళ్ళే రైళ్ళన్నీ సాయంత్రానికో, రాత్రికో ప్రారంభమయి పోతాయ్.

మొట్టమొదటగా జి.టి. ఎక్స్‌ప్రెస్‌నే స్టార్ట్ చేయొచ్చు. కనుక మొదటి ట్రైన్‌లోనే చంద్రకళ ఢిల్లీ బయల్దేరుతుంది.

ఇప్పుడేమిటి చేయటం?

(ఇంకావుంది)

నాకు పెళ్ళయి మా రాణీ గారు, కాపురానికొచ్చిన కొన్నాళ్ళదాకా రాజభోగం అనుభవించానంటే నమ్మండి. నేను ఏది అడిగితే అది మరుక్షణంలోనే హాజరయేది నాముందు. కాని ఆ రాజభోగం కొన్నాళ్ళేనని ముందు చెప్పాను కదూ!



హౌస్ పార్లిమెంట్

శ్రీకంఠమూర్తి



'జ్యోతి' జూన్ '63 సంచిక నుంచి పునర్ముద్రిస్తున్నాము.

దీనికి కారణం నా భార్యకు నా మీద ప్రేమలేదేమోనని భావిస్తే మీరు పొరబడుతున్నారన్నమాట. నా భార్యకు నా మీద బోలెడు ప్రేముంది. హృదయేశ్వరా! "ప్రాణేశ్వరా!" వగైరా పదాలతో ప్రారంభమయి, "ఇట్లు మీ చరణదాసి" అన్న వాక్యంతో ముగించబడిన ఉత్తరాలే చెబుతున్నాయి ఆమెకు నామీద ఎంత ప్రేముందో! మరయితే ఈమధ్య నన్ను అంత నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నట్టు?

నోరు నొప్పెట్టేదాకా నేను "కాఫీ! కాఫీ!" అని అరుస్తేగాని ఆ గుక్కెడు కాఫీ నేనుండే చోటికి రాదు. అదయినా అరకప్పు కాఫీ తెచ్చి నాముందు పెట్టేసి గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోతుంది మా ఆవిడ.

పోనీ కన్నతల్లిగదా! మొన్న మొన్నటి వరకూ నా అవసరాలు స్వయంగా కనుక్కొని అన్నీ అమర్చేది అనుకుని అమ్మను "అమ్మా! కాఫీ అయిందా?" అని అడిగితే "ఇంకా నేనే కావాలేమిరా నీకు కాఫీ చేసివ్వడానికి? నీ పెళ్ళాం వుందిగా అడుగు" అని నిష్కర్షగా అనేస్తుంది.

ఇంట్లో అత్తా - కోడళ్ళిద్దరూ ఎడమొహం పెడమొహం. ఒకరిపొడ మరొకరికి గిట్టదు. ఇంట్లో ప్రతిరోజూ యుద్ధకాండమే అనుకోండి.

"ఇవ్వాళ సాయంకాలం అబ్బాయి రానీ, నీ సంగతేమిటో కనుక్కుంటా!" అని అమ్మ రుసరుసలాడితే, "వస్తే ఏం భయమా? నేనూ చెబుతాను. నన్ను మా పుట్టింటికి పంపించేయండి. నేనిక్కడుండలేను" అని ఈవిడ సాధింపు. ఇద్దరిమధ్యా నలిగిపోతున్నాను.

ఎలాగైనా వీళ్ళ పోట్లాటను మాన్పించాలని శతవిధాల ప్రయత్నించాను. సాంసారిక కథావస్తువులతో కూడిన (అత్తాకోడళ్ళకు సంబంధించిన) సినిమాలన్నీ చూపించాను. ఎన్నో పురాణాలూ, పుణ్యకథలూ, నవలలూ, నాటకాలూ చదివి వినిపించాను. ఉహూం! ప్రయోజనం లేకపోయింది. పోనీ ఇంటికి పెద్దకదా అని నాన్నగారి దగ్గరకెళ్ళి "కాస్త వీళ్ళ పోట్లాటను మీరైనా అదుపులో పెట్టండి నాన్నగారూ!" అని వేడుకున్నాను.

"నన్నేం చేయమంటావురా? వాళ్ళు వింటేగా? నువ్వే ఏదైనా ఉపాయం కనిపెట్టు" అని తప్పించుకున్నారు నాన్నగారు.

చివరికి చేసేదిలేక నా అంతరంగిక మిత్రులను సలహా అడిగాను. వాళ్ళు ఫక్కున నవ్వేశారు.

"ఓస్ ఈమాత్రం దానికే ఇలా నీరుగారిపోతావేమిట్రా?" ఇది అందరిళ్ళల్లోనూ వుండే గొడవలే!" అని తేలిగ్గా చెప్పేశారు.

ఇహ లాభం లేదనుకొని రెండు రోజులు ఆఫీసుకు సెలవు పెట్టేసి, నా గదిలో తలుపులు బిడాయించి కూర్చుని తీవ్రంగా ఆలోచించసాగాను.

ఇలా ఆలోచించగా చించగా ఒక బ్రహ్మాండమైన ఐడియా తట్టింది. వెంటనే ఎగిరి గంతేసి గది తలుపులు రెండూ బార్లా తెరిచి బిగ్గరగా కేక పెట్టాను.

"అమ్మా! ఓ సారి ఇట్రా. ఓసేవ్ నువ్వుకూడా. చెల్లాయ్ నువ్వూ. తమ్ముళ్ళూ నాన్నా అందరూ రండి".

రెండు రోజుల నా మౌనం ఇంట్లో అందరిమీదా బాగా పనిచేసిందేమో గబగబా వచ్చారు.



"ఇదుగో ఇవాళ్టి నుంచీ అత్తా - కోడళ్ళిద్దరూ ఎంతైనా పోట్లాడుకోవచ్చు. నువ్వుకూడా చెల్లాయ్ అందరికీ లైసెన్స్ ఇచ్చేస్తున్నాను". అన్నాను.

ఎవరూ నోరెత్తలేదు. గుడ్లు తేలేసి చూస్తూ కూర్చున్నారు.

నేను మళ్ళీ ప్రారంభించాను.

"అయితే ఒక కండిషన్. మీ పోట్లాటంతా నాముందే జరగాలి. అమ్మా! నువ్వు కోడల్ని తిట్టదల్చుకుంటే దానికి కారణం చెప్పాలి. చెల్లాయ్! నీకూ, వదినకూ కూడా వర్తిస్తాయి యీ మాటలు. ఇంట్లో నేను లేనప్పుడు మీలో మీరు ఏ కారణంగానూ పోట్లాడుకోకూడదు. ఏం తెలిసిందా?"

అందరూ తలలూపారు యాంత్రికంగా. కాని మా ఆవిడ మాత్రం "చాల్లెండి మీ తెలివి" అన్నట్టు చూసింది నా వైపు.

చెల్లాయి ఉండబట్టలేక అడిగేసింది ధైర్యంగా.

"అయితే ఉద్యోగం మానేసి ఇంట్లో కూర్చుంటావా అన్నయ్యా? మా పోట్లాటలు వినడానికి?"

వెంటనే మరో అస్త్రం ప్రయోగించాను.

"ప్రతి ఆదివారం మధ్యాహ్నం రెండింటికి మీటింగు పెడతాను. మీ గొడవలేమిటో అప్పుడు చెప్పుకోవాలి. నాలుగు గంటలల్లా మీటింగు అయిపోతుంది"

ముగ్గురాడవాళ్ళూ ఆశ్చర్యంతో "ఆఁ" అన్నారు ఒక్కసారిగా.

"ఆఁ లేదు వూఁ లేదు. నేను చెప్పినట్టు జరిగితీరవలసిందే! ఇంట్లో వంట, భోజనాలు, పిల్లలను బడికి పంపడం, నాన్నగారి పూజ- అన్నీ వేళకు జరిగిపోవాలి... ఆఁ .. ఈ రోజు సోమవారం. వచ్చే ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మీటింగు. గుర్తుంచుకోండి" అనేసి గబగబా బయటికి వెళ్ళిపోయాను.

ఆరోజు సాయంకాలం షికారు బయలుదేరేముందు మా ఆవిడ గదిలోకొచ్చి తచ్చాడ్డం ప్రారంభించింది. నేను ఎంతకూ పలకరించకపోవడం చూసి తన మాట మొదలెట్టింది.

"ఏమండీ అత్తగారు నన్ను...."అని దీర్ఘం తీయబోయింది.

మధ్యలోనే ఒక్క ఉరుము ఉరిమాను.

"ఈ రోజు ఆదివారం కాదు."

"ఇవ్వాళ నేను సినిమాకు రాను. మీ రొక్కరే వెళ్ళండి" అని గొణిగింది మూతి ముడుచుకొని.

"నీ ఇష్టం. కాని ఇవ్వాళ నాతో రాకపోయావా, ఇహ జన్మలో సినిమా పేరెత్తకూడదు, అంతే!"

ఆమె మారుమాటాడకుండా వచ్చింది.

మధ్యాహ్నం భోజనాలకు కూర్చున్నప్పుడు "ఒరే! అబ్బాయ్! కాస్త నవ్వయినా చెప్పరా నీ పెళ్ళానికి. అస్తమానం...." అని ప్రారంభించింది మా అమ్మ.

"ఈ రోజు ఆదివారం కాదమ్మా" అని ఆమె మాటలు తుంచేశాను.

"అది కాదురా!.... వంట అయ్యేటప్పటికి"

"అదంతా నాకు తెలీదు. ఆదివారం రెండు గంటలదాకా ఏ గొడవా వినను" అని ఖచ్చితంగా చెప్పేసి చెయ్యి కడుక్కోవడానికి లేచాను.

ఆదివారం రానే వచ్చింది. ఆరోజు ఉదయంనుంచీ మా యింటి వాతావరణమే మారిపోయింది. ఏదో భయం, ఆతురత, కుతూహలం, అందరి ముఖాలలోనూ ద్యోతకమవుతున్నాయి. ఇంటి పనులు మాత్రం చకచకా జరిగిపోతున్నాయి. నేనిదంతా గమనిస్తూనే, ఏమీ ఎరగనట్టు ఉండిపోయాను.

భోజనం కాగానే "రెండు గంటలకు లేపండి" అని అందరికీ వర్తించేటట్టు చెప్పి నా గదిలోకి వెళ్ళి పడుకున్నాను. మా ఆవిడ ఏదో పని వున్నట్టు నాలుగైదు సార్లు గదిలోకి వచ్చి, నన్ను లేపడానికి ధైర్యం చాలక వెళ్ళిపోయింది. నేను మెలుకువగానే వుండి ఇదంతా గమనిస్తున్నాను.

రెండు గంటలకు ఇంకా పది నిమిషాలు ఉందనగానే వచ్చింది మా ఆవిడ.

"ఏమండోయ్! కాఫీ అయింది, లేవండి" అంది నన్ను తట్టి లేపుతూ. నేను లేచి కాఫీ త్రాగి మా తమ్ముణ్ణి కేకేశాను

"ఒరేయ్ బుజ్జీ! ఇటు రారా! కాస్త ఆ జంపకాన ఇక్కడ వెయ్యి. ఒరేయ్ వాసూ! నువ్వు రెండు కుర్చీలు పట్రా- అలాగే నాన్నను కూడా పిలు"

హాలులో మీటింగ్‌కు కావాల్సిన ఏర్పాట్లన్నీ నిమిషాలమీద జరిగిపోయాయి.

"నాన్నా! మీరిటు రండి. ఈ కుర్చీమీద కూర్చోండి" అని నాన్నగారిని కూర్చోబెట్టాను.

ఇంతలో గడియారం రెండుసార్లు మూలిగింది.

"ఆఁ! ఇహ అందరూ రావచ్చు" అని చెప్పి నేను కుర్చీలో కూర్చున్నాను.

తమ్ముళ్ళిద్దరూ చెల్లెళ్ళు ముగ్గురూ జంపకానా మీద కూర్చున్నారు. అమ్మ గుమ్మంలోనూ మా ఆవిడ గోడవారగానూ నిల్చున్నారు.

నేను గొంతు సవరించుకుని మొదలెట్టాను.

"నాన్నా! మనింట్లో వుండేది మొత్తం తొమ్మండుగురం. ఈ హైదరాబాదు వంటి పెద్దనగరంలో నాకొచ్చే 180 రూపాయలతో సంసారం గడవడం కష్టమే అయినా భగవంతుడి దయవల్ల ఎలాగో గడచిపోతున్నది. అలాంటప్పుడు ఇంట్లో వున్న ముగ్గురాడ వాళ్ళూ వూరికే వుండ

లేక ఇలా అస్తమానం. పోట్లాడుకోవడం ఏం బావుంటుంది చెప్పండి. పగలల్లా ఆఫీసులో చచ్చేంత చాకిరీ చేసి సాయంకాలపు యేటప్పటికి అలిసిపోయి, ఈసురోమంటూ ఇల్లు చేరుకునే మగవాళ్ళను, ఇంట్లో అడుగుపెట్టిందే తడవుగా వీళ్ళ పోట్లాటలు విని పరిష్కరించమని వేధిస్తే వాళ్ళ గతేం కాను? చెప్పండి. కాబట్టి ఇవన్నీ బాగా ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చాను. ప్రతి ఆదివారం హౌస్ పార్లమెంటు సమావేశం కావడం. ఇదే ఆ నిర్ణయం. వారాని కొక సారి నూరపై నిమిషాలు వీళ్ళకు ఫ్రీ అన్నమాట. ఆ వ్యవధిలో అందరూ తమ తమ గొడవలను చెప్పిముగించాలి. ఈ రెండు గంటల టైం దాటి పోయిందంటే మళ్ళీ వారం రోజులదాకా ఎవరూ నోరెత్తడానికి వీల్లేదు. ఏమంటారు?"

"ఏమన్నా చేసుకోరా నీఇష్టం." అన్నారు నాన్నగారు నిర్లిప్తంగా.

ఒక సారి అందరి వంకా చూశాను. అందరూ ఏదో నేరం చేసిన వారిలా తలలు వంచుకుని నేల చూపులు చూస్తున్నారు.

"పోయిన సోమవారం నుంచీ నేటి వరకూ మీరు పోగుచేసుకున్న ఫిర్యాదులన్నీ ఇప్పుడు చెప్పండి వింటాను. మొదటి ఛాన్సు నీకు చిట్టీ! త్వరగా చెప్పేయ్." అన్నాను చెల్లాయి నుద్దేశించి.

చిట్టి మాట్లాడలేదు. ఒకసారి అమ్మ వంకా, మరోసారి వదిన వంకా చూసి తల దించుకుంది.

ఆమె మాట్లాడక పోవడం చూసి మళ్ళీ నేనే అన్నాను.

ఎవరి మనసులో ఏముందో అంతా ఇప్పుడే చెప్పేయాలి. మీటింగు అయిపోయిన తరువాత ఎవరూ బాధ పడకూడదు."

ఈ సారికూడా చిట్టి నోరు మెదపలేదు.

ఇదిగో చూడు చిట్టీ. ఒక్కొక్కళ్ళనూ మూడేసి సార్లు అడుగుతాను. ఆ తరువాత ఛాన్సు దొరకదు. ఊఁ.... మొదలెట్టు."

"..... ...."

సరే, ఇదివరకే రెండు సార్లడగడమైంది. ఇహ ఆఖరు సారిగా అడుగుతున్నాను. చెబుతావా చెప్పవా?"

"ఇలా నిలదీసి అడిగితే ఏం చెబుతారన్నయ్యా" బిక్కమొహం వేసుకుని అడిగింది చిట్టి.

"ఇంకెలా అడగాలి? ఊఁ! త్వరగా కానీయి." తొందర పెట్టసాగాను.


ఏం చెప్పాలో తెలీక చివరికి ఏమీ లేదు అనేసింది చిట్టి.

"వెరీగుడ్" అనేసి మా ఆవిడ వైపు తిరిగాను "ఇహ నీవంతు."

"ఏమీ లేదు." ఈ ఒక్కమాట చెప్పేసరికే మొహం చెమట పట్టి, కాళ్ళు వణకసాగాయామెకు.

"ఆఁ: ఏమిటి? ఏమీలేదా? అయితే మరీ మంచిది. అమ్మా! ఇహ నువ్వు మొదలెట్టు" అమ్మవైపు సూటిగా చూసే ధైర్యం లేక కుర్చీ చేతుల మీద గోళ్ళతో గీస్తూ అన్నమాటలివి.

"ఒరే నీకిదేం పోయే కాలం వచ్చిందిరా? నేరం చేసిన వాళ్ళ నడిగినట్టు ఇలా నిలదీసి అడిగితే ఏం చెబుతార్రా?" అంతవరకూ బిగబట్టుకున్న కోపాన్నంతా కక్కేసింది అమ్మ. ఆ కోపాగ్ని వేడికి నా మనసెక్కడ కరిగి



పోతుందోనని భయపడ్డాను.

అలా జరగలేదు.

"ప్రతిరోజూ మీలో మీకు పోట్లాటలెందుకొస్తాయి?

"ఏమో బాబూ! నాకలా చెప్పడం చాతకాదు"

"అంటే చెప్పవలసిందేమీ లేదనేగా అర్థం?"

పో నీ అలాగే అనుకో మహానుభావా! ఇంతకీ నిన్నననేదేమీ లేదులే. నా ఖర్మంకాలి నీలాంటి సుపుత్రుణ్ని కన్నందుకు మా బాగా చేస్తున్నావు... వచ్చేఆదివారం వరకూ జరిగినవన్నీ చిట్టిచేత వ్రాయించి పెడతాలే" ఉక్రోషంతో అంది మా అమ్మ.

"అయితే ఇవాళటికింకేం లేదన్న మాట!"

"లేదు"

నా మీదినుంచి పెద్ద బరువుదిగిపోయినట్లయింది. నాన్నవైపు తిరిగి "నాన్నా! మీరు విన్నారుగా అంతా? ఇహ వచ్చే ఆదివారం దాకా ఇంట్లో ఏ గొడవా వుండదు లెండి" అన్నాను.

అక్కడితో మా తొలి సమావేశం ముగిసింది.

పిల్లలంతా పెద్దగా అరుస్తూ బయటికెళ్ళిపోయారు. అమ్మ, చిట్టి ఇద్దరూ వంటింట్లో కెళ్ళి గుస గుస లాడుకోసాగారు. మా ఆవిడ రుస రుసలాడుతూ వెళ్ళి మంచం మీద పడింది.

ఆ రోజు రాత్రి సినిమాకెళ్ళి వచ్చేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఆ గంభీర వాతావరణం చూసి సందేహిస్తూనే లోపలికి అడుగు పెట్టాను. అయితే భయపడవలసినదేమీ జరగలేదు ఇంట్లో. బాత్ రూంలో కెళ్ళేటప్పటికి వేణ్ణీళ్ళు సిద్ధంగా వున్నాయి.

స్నానం, చేతులూ కడుక్కుని వంటింట్లోకి వచ్చేసరికి భోజనం రెడీ, అది ముగించి గదిలోకి వచ్చేసరికి పక్క సిద్ధం.

ఇన్ని ఏర్పాట్లు నిశ్శబ్దంగా జరిగిపోతూండడం చూసి లోలోపల సంతోషిస్తూ పక్కమీద వాలానో లేదో ధుమ ధుమలాడుతూ గదిలోకి ప్రవేశించింది శ్రీమతి.

"ఇంట్లో ఎవరు ఏమన్నారో స్పష్టంగా



ఫైసాకా సవాల్

సారాపతి హడావుడిగా ఓ బార్‌లో కొచ్చాడు.

"బేరర్ - పెద్దగొడవ జరిగేట్లుంది - ఈలోగానే నాకు విస్కీసీసా పట్టుకురా త్వరగా!" అన్నాడు.

బేరర్ పరుగుతో వెళ్ళి విస్కీ తెచ్చి ఓపెన్ చేసి గ్లాసులో పోశాడు.

"ఇప్పుడు చెప్పండిసార్ - పెద్ద గొడవ జరిగేట్లుంది అన్నారేమిటి?" అడిగాడతను.

"జరిగేట్లుందేమిటి నా మొఖం! ఇప్పుడే జరుగుతుంది; నా జేబులో ఒక్క పైసా కూడా లేదు."

అదీ వాళ్ళముందే ఎలా చెప్పి చావనండీ! ఆఁ : చాల్లేఁడి దొంగనిద్ర. కట్టుకున్న పెళ్ళాం ఏమైపోయినా మీ కక్కర్లేదు.... సాయంకాలం మీరటు వెళ్ళగానే ఇంట్లో వాళ్ళందరూ నా మీద ఒక్కసారిగా విరుచుకు పడ్డారు. మీకు ఏదో మందు పెట్టానట. మిమ్మల్ని లోబరుచుకొని ఇంట్లో వాళ్ళనందర్నీ వెళ్ళగొట్టాలని పన్నాగం పన్నానట. పచ్చగా కళ కళ లాడుతున్న కాపురాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నానట. ఇంకా ఏమిటేమిటో నోటి కొచ్చినట్లల్లా అన్నారు."

వాక్ప్రవాహం ఆగిపోయి కళ్ళలోంచి గంగాప్రవాహం మొదలయింది.

ఆ ప్రవాహంలో పడి కొట్టుకు పోయే వాణ్నేమో గాని, అంతలోనే "అలికి అలుసివ్వకు" అన్న సామెత గుర్తుకొచ్చి నిగ్రహించుకున్నాను.

"వచ్చే ఆదివారందాకా ఎవరిమీదా ఏవిధమైన ఫిర్యాదులూ చెప్పకూడదు. అందులో నీ తప్పేమీ లేకపోతే మీటింగులో నిర్భయంగా చెప్పుకోవచ్చు. ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు." అని చెప్పి ముసుగు తన్ని పడుకున్నాను. ఒకవేళ ఆమె మొహంలోకి చూస్తే మళ్ళీ జావలా అయిపోతానేమోనన్న భయం లోలోపల పీకుతూనేవుంది.

రెండవ ఆదివారం వచ్చింది. మధ్యాహ్నం రెండుగంటలకు మళ్ళీ ఇంట్లో వాళ్ళందరం సమావేశమయ్యాం. అందరి కన్న ముందు అమ్మ ప్రారంభించింది.

"ఇదుగో అబ్బాయ్. నేను వంట చేసేటప్పుడు కావలసిన వస్తువు లందించకపోతే నేనసలు వంటే చేయను."

అమ్మకింత ధైర్యం రావాలంటే ముందే ఆలోచించుకుని పెట్టుకొని వుండాలి కదా "ఏ రోజు నీకోడలు ఎందు కలా చేసిందో ఆలోచించావా అమ్మా?"

"అవున్లే తప్పు చేసింది నీ పెళ్ళాం కాబట్టి అవన్నీ ఆలోచించాలేమో; అలాంటప్పుడు నువ్వెందుకున్నట్లు? ఈ వెధవ మీటింగు ఎందుకు పెట్టినట్టు?"

"అది కాదమ్మా! నీకు కావలసిన వస్తువులు అందించక పోవడానికి కారణమేమిటి అని?"

"నువ్వు చెప్పవే చిట్టీ."

అమ్మ పురమాయింపుతో చిట్టి కాస్త ముందుకు జరిగి.

"ఇవ్వాళ పొద్దున్నే అన్నం తప్పేలా

అందివ్వమని అయిదుసార్లు కేకేసింది అమ్మ" అంది.

ఆడబడుచు మాట్లాడడం మొదలెట్టగానే శ్రీమతి లెక్కలేని కోపమూ వచ్చి మధ్య లోనే అంది:

"నేనప్పుడు బాయిలర్‌లో నీళ్ళునింపుతున్నానండి. అక్కడే చెక్క మీద బోర్లించానని ఎన్ని సార్లరచినా వినిపించుకోకపోతే నేనేం చేయను చెప్పండి? ఇంతకూ చిన్నమ్మాయిని పిలిచి చెప్పాను కూడా, అమ్మతో చెప్పమని"

"అవునన్నయ్యా! వదిన చెప్పగానే నేను వెళ్ళి అమ్మతో చెప్పాను." అంది చిన్న చెల్లెలు.

అందరూ కలసి చివరికి తననే తప్పు పట్టడం సహించలేక పోయింది అమ్మ.

"తనే వచ్చి ఇచ్చివుంటే చేతులరగిపోయేవా అంట? అని కాసేపాగి మళ్ళీ "నీళ్ళు మరిగి పోతున్నాయి, కాసిని చన్నీళ్ళు పోసిరమ్మంటే వున్న నీళ్ళన్నీ పోసి చల్లగా చేసింది. ఆ చన్నీళ్ళు పోసుకుని శిల లేమై పోవాలని?" అంది కోడలి వైపు కొర కొర చూస్తూ.

"అమ్మ చెప్పిందంతా నిజమేనా?" అని అడిగాను మా ఆవిడను.

"అంటే నేనబద్ధాల కోరుననా నీ ఉద్దేశ్యం?" గయ్యిమని లేచింది అమ్మ.

"నువ్వు కాస్త వూరుకోమ్మా. నే నడిగింది నీకోడలిని. దానికి సమాధానం ఆమే చెప్పాలి. ఊఁ! చెప్పు"

"..............."

"అలా నోరు మూసుక్కూర్చుంటే కుదరదు."

"మరీ అంత చల్లారలేదండీ! గోరువెచ్చగా వున్నాయి. నేను అలా ఎందుకు చేస్తానండీ?" మెల్లిగా నోరు విప్పింది.

"ఏంలేదు. నీళ్ళన్నీ చల్లారిపోయి వున్నాయి. నేను చిట్టిని చూడమన్నాను కూడా" అమ్మ సాధింపు.

"అవును. చల్లగానే వున్నాయి" చెల్లెలి సాక్ష్యం.

"పోనీలేరా, దాని కంత గొడవెందుకు?" అన్నారు నాన్న సానుభూతిగా.

"ఇం కెప్పుడూ అలా చేయను లెండి." శ్రీమతి సంజాయిషి.

కళ్ళల్లోంచి గంగా భవాని ప్రత్యక్షమయింది.

అంతటితో ఆనాటి సభ ముగిసింది.

ఇంటికి మూలస్తంభాల్లాంటి ముగ్గురాడవాళ్ళనూ రెచ్చగొట్టాను గదా ఇహ వీళ్ళ మధ్య బ్రతకడమెలాగా అన్న ప్రశ్న బృహదాకారం దాల్చి నిల్చుంది నా ముందు.

తిన్న తిండి వంట పట్టడం లేదు. రాత్రింబవళ్ళు ఇదే చింత.


మా యింటి వాతావరణమే మారిపోయింది హఠాత్తుగా. ఒకరితో మరొకరు మాట్లాడడమే అరుదై పోయింది. ఇంట్లోని పనులన్నీ సైగలతోనే జరిగిపోతున్నాయి.

అదృష్ట వశాత్తూ మధ్యలో రెండు వారాలు క్యాంపుకెళ్ళవలసి వచ్చింది. ఈ దుర్భర వాతావరణంలో నుంచి కొన్నాళ్ళపాటయినా తప్పుకుని హాయిగా వుండవచ్చు కదా అని సంతోషమైందినాకు.

క్యాంపు వెళ్ళి రెండు వారాల తరువాత తిరిగి వచ్చేశాను.

మరో ఆదివారం రానేవచ్చేసింది.

ఆ రోజు సమావేశం అనుకున్న ప్రకారం, అంటే రెండు గంటలకు ప్రారంభమయింది.



ఎలా ప్రారంభించాలా అని బుర్ర గోక్కుంటున్నాను. ఇంతలో అమ్మే మొద లెట్టింది:

"ఇంటియజమాని అయితే మాత్రం నెత్తిమీద కొమ్ము లుంటాయేమిటి? వేళకు సరిగ్గావచ్చి తిండి తినక్కర్లా?" అక్కసుగా అంది.

సెలవు రోజైనా కాస్త ఇంటిగొడవలు పట్టించుకోకపోతే ఎలాగండీ? ఇంట్లో ఏ వస్తువులున్నాయో, ఏవి లేవో కనుక్కుని తెచ్చి పడేస్తే ఇటు చేసే వాళ్ళకీ అనుకూలం, అటు తినేవాళ్ళకూ రుచిగా వుంటుంది" బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించింది మా ఆవిడ.

"అయినా నీకు బొత్తిగా ఏమీతెలియదబ్బాయ్! అసలే ఆమెది నాజూకు శరీరం దానికి తోడు తొలిమాలు కూడా! ఎంత జాగ్రత్తగా చూసుకోవాలి ఏం కథ?"

నా చెవులను నేనేనమ్మ లేకపోయాను. అమ్మేమిటి? అలా మాట్లాడడ మేమిటి?

మొత్తానికి ఆరోజు తాము చెప్పవలసిన మాటలను మరొకరి చేత చెప్పించి అందరూ మంచి వాళ్ళయి పోయారు. టపాకాయల్లా పేల్తున్నాయి మాటలు. నాకు జవాబు చెప్పడానికి కూడా వ్యవధి నివ్వటం లేదెవరూ. ఆ ధాటికితట్టుకో లేక ఉక్కిరి బిక్కిరయి పోయి, నోరు వెళ్ళ బెట్టి కూర్చుండి పోయాను ఒళ్ళంతా చెమట పట్టేసింది.

"ఇవాళ మేమందరం చిక్కడపల్లి గుడి కెళ్ళాలనుకుంటున్నాం. మళ్ళీ చీకటి పడేలోగా వచ్చి వంట చేసుకోవాలి" అంటూ లేచి వెళ్ళిపోయింది. మా ఆవిడ నా జవాబు కెదురు చూడకుండానే. ఆవిడ వెనకాలే అందరూ లేచి వెళ్ళిపోయారు.

నా బుర్రనిండా ఏవేవో ఆలోచనలు పుట్టుకొచ్చాయి. "వీళ్ళందరూ ఎలా ఒకటయ్యారు?"

లేచి పచార్లు చేయ నారంభించాను. నా పచార్లకు హాలు, వరండా, వంటిల్లు, వసారా ఇవేవీ చాలలేదు.

ఎంత ఆలోచించినా జవాబు దొరుక్క లేకపోయాను. చివరికి విసుగుపుట్టి నాన్న గారి ముందు వెళ్ళి నిలబడ్డాను. నాన్న గుర్రుపెడుతున్నారు కుర్చీలోనే.

"నాన్నా! నాన్నా!"

"ఏరా! ఏముంది!" ఉలిక్కిపడి కళ్ళుతెరిచారు నాన్న.

"మరేలేంను. ఇహ [illegible] ఆదివారం సమావేశాన్ని [illegible] న్నాను"

వాసెక్టమీ కాంప్

గవర్నమెంట్ హాస్పిటల్ కలకల్లాడుతోంది. కాంపుకి ప్రారంభోత్సవం చేసిన డి. ఎం. ఓ ని అప్పుడే సాగనంపారు. మీటింగుకి వచ్చిన ఆ వూరి ప్రసిడెంటూ, స్థానిక ఎం. ఎల్. ఎ కాంపు మెడికల్ ఆఫీసర్ వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయారు. సభకు వచ్చిన వూరి పెద్దలంతా తమ దారిన తాము యిళ్ళ మొహం పట్టారు.

"వాసెక్టమీ" చేయించుకునే వారిని చుట్టుప్రక్కల పి. హెచ్. సి వానుల్లోనూ, జీపుల్లోనూ హాస్పిటల్‌కి చేరవేస్తున్నారు. చుట్టు ప్రక్కల వూర్లలో హెల్త్ విజిటర్స్ తమతమ వూర్లలోని వారి పేర్లను ముందుగా నమోదుచేయించి తమ వూరిలో ప్రాముఖ్యతను పెంచుకోవాలని ఎవరి మట్టుకు వారే తాపత్రాయ పడుతున్నారు.

అపరేషన్ థియేటర్లో డాక్టర్లు, నర్సులూ "ఇన్స్ట్రుమెంట్స్" (instruments) సర్దుకునే హడా వుడిలో వున్నారు.

మరొకవైపు అపరేషన్ చేయించుకునే వారికివ్వవలసిన పాలూ, బ్రెడ్ ఏర్పాట్లు కొంతమంది చూస్తున్నారు.

ప్రొమోటర్ల ధాటికి తట్టుకుంటూ వచ్చిన వారి వూరూ పేరూ వ్రాసుకుని కేసులన్ని రిజిస్టర్ చేస్తున్న కృష్ణమూర్తికి తల ఎత్తడానికి కూడా తీరిక లేదు. ఒక్కొక్కరూ తమ తమ వూరూ, పేరూ చెప్పిముందుకు నడుస్తున్నారు.

"నీ పేరు"

"చెప్పనండి". తుపాకీ గుండులా వచ్చిన జవాబుకి అదిరి పడి తల ఎత్తి చూశాడు కృష్ణమూర్తి.

ఎదుట నలభై యేళ్ళ ప్రాయంలో మొరటుగా కన్పించాడా వ్యక్తి.

"నీ పేరేమిటి?" మళ్ళీ రెట్టించాడు కృష్ణమూర్తి.

"చెప్పనన్నా కదండీ. అయ్, మరంతే నండి" నిర్లక్ష్యంగా తల ఎగరేసి అన్నాడు. ఆ వ్యక్తి.

"ఇదెక్కడి గొడవయ్యా! పోనీ నిన్ను ఇక్కడకు తీసుకు వచ్చిన దెవరో చెప్పు"

"ఒకళ్ళు తీసుకు రావాలేంటండి. పిల్లల్లేకుండా ఆపరేషన్ చేస్తుండరని తెలిసొచ్చినా"

"ఏ వూరూ." సహనం కూడ గట్టుకుంటూ అడిగాడు కృష్ణమూర్తి.

"చెప్పనన్నా కదండీ!" విసుక్కున్నాడా వ్యక్తి.

"ఇదెక్కడి గొడవయ్యా! వూరూ, పేరూ చెప్పకపోతే ఏలా?" తల పట్టుకున్నాడు కృష్ణమూర్తి.

"అదేంటండి? వూరూ పేరూ చెబితే మా ఆవిడకు తెలిసిపోదూ! అలా కుదర్దులెండి"

డబ్బుకి ఆశపడి పిల్లలు లేకుండానే ఆపరేషన్ చేయించుకోవాలనుకుంటున్నాడా? ఒక్క క్షణం ఆలోచనలో పడ్డాడు కృష్ణమూర్తి.

"ఎంతమంది పిల్లలు!" నిదానంగా చూస్తూ అడిగాడు కృష్ణమూర్తి.

"ఉన్నారండి నలుగురు" నిర్లక్ష్యంగా అన్నాడా వ్యక్తి.

"మరింకేమయ్యా! అపరేషన్ మహారాజులా చేయించుకోక"

"మరందుకేకదయ్యా! నేనిక్కడకు వచ్చింది" చిరాగ్గా అన్నాడా వ్యక్తి.

"మరి ఊరూ, పేరూ చెప్పడానికేమయ్యా! మేం నోట్ చేసుకోవాలి చెప్పు"

"అబ్బె అలా కుదర్దులెండి. నేను ఆపరేషన్ చేయించుకున్నట్టు మా ఆడదానికి తెలియకూడదులెండి"

ఒక్క వ్యక్తి దగ్గరే క్యూ ఆగిపోయేసరికి మిగిలినవారిలో అసహనం బయలుదేరింది.

"ఏమిటి గొడవ?" కాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షవర్ధన్ టేబుల్ వద్దకు వచ్చాడు.

కుర్చీలోంచిచటుక్కున లేచి నిలుచుని పరిస్థితి వివరించాడు కృష్ణమూర్తి.

"చూడు బాబూ! మేం ఎవరెవరికి చేశామో రికార్డ్ చేసుకుని ప్రభుత్వానికి తెలియజేయాలి. అయినా ఊరూ పేరూ చెప్పకోవడంతో తప్పేమి వుంది?" మెల్లిగా నచ్చజెప్పబోయాడు హర్షవర్ధన్.

"అబ్బే! అలా వీల్లేదండి. నేను ఆపరేషన్ చేయించుకున్నట్లు తెలిస్తే తన జాగ్రత్తలో తానుండదటండీ మరి. ఈ ఈ దెబ్బతో మా ఆడదాని సంగతి తేలిపోవాలి" కళ్ళల్లో ఎర్రజీరలు ఏర్పడ్డాయి

పూర్తిగా అయోమయంలో పడ్డాడు డాక్టర్ హర్షవర్ధన్. 'ఊరూ పేరూ చెప్పకపోతే బైటకు పో!' అన్నమాట నాలుక చివరవరకూ వచ్చింది. కానీ తమాయించుకున్నాడు.

తమ జిల్లాకి రాష్ట్రంలో ప్రథమ స్థానం లభించాలనే పట్టుదలతో వున్నాడు తమ డి.ఎం.ఓ. తమ జిల్లాలో మిగిలిన కాంపులలోకంటే తన కాంపులో ఎక్కువ కేసులు జరగాలనే పట్టుదలతో పదిహేను రోజులుగా నిర్విరామంగా కృషి చేస్తున్నాడు తాను. ఈ పరిస్థితిలో ఏ ఒక్క కేసూ వదులుకోడానికి సిద్ధంగా లేడు తను. అందులోనూ అపరేషన్ కోసం వచ్చిన కేసుని వదులుకోవడమా? వూ హు!

"చూడు బాబూ! ఇదిక్కడి పద్ధతి. నీ వూరూ పేరూ చెప్పడంవల్ల ప్రమాదమేముంది? పైగా నీ అంతట నువ్వు చేయించుకుంటే, నిన్ను చూసైనా బుద్ధి తెచ్చుకుని వాళ్ళంతట వాళ్ళు వచ్చి ఆపరేషన్ చేయించుకుంటారు మిగిలిన వాళ్ళు కూడా" ఓపికగా నచ్చజెప్పబోయాడు హర్షవర్ధన్.

"కుదర్దండి. అలా కుదర్దన్నాను కదండీ! నేనాపరేషన్ చేయించుకున్నట్టు ఏ మాత్రం తెలిసినా మా ఆడది దాని జాగ్రత్తలో తానుంటుందండి. అలా కుదర్దండి. ఆపరేషన్ చేయించుకుని దాని బండారం బైటపెట్టాలండి"

"అంటే?" అయోమయంగా ...

అబ్బూరి రాజకుమారి

గాడు డాక్టరు.

"అదంతే నండి. అయ్ మరంతే కదండీ!"

ఏదో మెరుపు మెరిసినట్లైంది హర్షవర్ధన్‌కి. అంటే...? తాను వాసెక్టమీ చేయించుకున్న తరువాత తన భార్య గర్భవతి అయితే, ఆవిడకు అక్రమ సంబంధం వున్నట్లు నిర్ధారణ చేసుకుంటాడన్న మాట.

మనసులోనే నవ్వుకున్నాడు డాక్టర్. తాను వాసెక్టమీ చేయించుకుని తన భార్యకు శీల పరీక్ష పెడుతున్నాడన్న మాట. బాగానే వుంది.

ఎక్కువ ఆలోచించడానికి సమయం లేదు. ఏదో విధంగా అతన్ని ఒప్పించి ఆపరేషన్ చేయడమే తన ధ్యేయం.

"నీ వివరాలేవీ బైటకు రావయ్యా! రెండో కంటి వాడికి తెలియనీయం. అందరి పేర్లూ నమోదు చేసుకున్న వెంటనే ఈ పుస్తకాన్ని హెడ్డాఫీసుకి పట్నం పంపించి వేస్తాం. ఇక మీ ఆవిడకి విషయం ఎలా తెలుస్తుంది?"

"అలాగాండీ! అయితే మా ఆవిడకీ విషయం తెలియదన్నమాటేగా! మరీ విషయం పెద్ద మనిషి ముందే చెప్పొచ్చుకదండీ! అనవసరంగా, ఇంతసేపిలా నిలబెట్టెయ్యడమేం మర్యాదండీ?"

కృష్ణమూర్తివైపు కోపంగా చూశాడా వ్యక్తి.

'బ్రతుకు జీవుడా!' అనుకుంటూ అతని వూరూ, పేరూ గబగబా వ్రాసుకున్నాడు కృష్ణమూర్తి.

క్యూ ముందుకు సాగిపోతోంది.

ఆరు నెలల తరువాత—

ప్రక్క వూరిలో సీరియస్‌గా వున్న తన స్నేహితుడ్ని చూసి తిరిగి వస్తున్నాడు డాక్టర్ హర్షవర్ధన్.

కారు వూరి లోకి రాకుండానే, వూరి మొదట్లో వున్న గుడిసెలలో ఏదో కలకలం.

కారునీ, కారులో వస్తున్న డాక్టరు గారినీ గుర్తుపట్టి కారు ఆపమన్నట్టుగా రోడ్డు కడ్డంపడి చేతులూపుతున్నారు కొంతమంది మనుష్యులు.

'ఎవరికో ప్రాణం మీదకు వచ్చినట్లుంది' అనుకుంటూ కారు ఆపాడు డాక్టర్.

"ఏమైంది?" విసుగ్గా చూశాడు.

"బాబూ! నారయ్య భార్యను పొడిచేశాడు. కొట్టుకుంటోంది బాబూ! అందులోనూ ఒట్టి మనిషికూడా కాదు. ఒక్కసారి తమరు చూస్తే....?" చేతులు నులుముకుంటున్నాడు ఒక వయసు మళ్ళిన వ్యక్తి.


"ఇక తప్పేదేముంది? కారు దిగి వారిని అనుసరించాడు. గుంపును దాటి లోపలికి వెళ్ళాడు. రక్తపు మడుగులో పడి కొట్టుకుంటోంది ఒక నడివయసులోని స్త్రీ.

నాడి చూద్దామని చేతిని అందుకునేసరికి అంతిమ శ్వాస విడిచిందా అభాగ్యురాలు.

దుర్మార్గుడు. భార్యను నిలువునా ఖూనీ చేశాడు."

"పాపం ఒట్టి మనిషికూడా కాదట్గా!" ఎవరిదో సానుభూతి,

"ఆ! నాలుగో మాసంట. పిల్లల కోడిలా ఎప్పుడూ పిల్లలేనా అని వాడు సతాయిస్తాడేమోననే భయంతో వాడికి



తెలియనీయలేదు. చివరికీ రోజు తెలిసినట్టుంది. తెల్లవారిందగ్గరి నుండీ ఏదో గొడవ పడుతూనే వున్నారా మొగుడూ పెళ్ళాలిద్దరూ" ఎవరో వివరిస్తున్నారు.

"బాగుంది. పిల్లలు పుట్టుకు వస్తున్నారని భార్యను చంపుకుంటారా? కలి కాలం" ఆడవాళ్ళు బుగ్గలు నొక్కుకున్నారు.

"అవునురా! మా ఆవిడను పొడిచి పారేశాను. పరాయి మగాణ్ని మరిగిన ఆడదాన్ని ఏలుకోడానికి మీలా సిగ్గూ, శరంలేని మనిషి కాన్రానేను. ఇన్నాళ్ళూ అదేదో వత్తిత్తు కబుర్లు చెబుతుంటే, నేనో అను మానపు వెధవన్నారు కదరా, ఇప్పుడు చెప్పండి. నేను ఆపరేషన్ చేయించు కున్నాకా, ఇంత కాలానికి దానికి నెల తప్పడమేమి? వాడెవడో తెలిస్తే వాణ్ణి కూడా అడ్డంగా నరికి పారేస్తాను. అందుకే, అందుకేరా, నేను అపరేషను చేయించుకున్నట్లు మీ కెవరికీ తెలియనీయంది."

ఆవేశంలో అరుస్తున్న అతగాడ్ని చూస్తూ అలాగేనిలబడి పోయాడు హర్షవర్ధన్ ఆ వ్యక్తి—

"అయ్! మరధంతే నండి. నేను ఆపరేషన్ చేయించుకున్నట్టు మా ఆడదానికి తెలియకూడదండి. తెలిస్తే, దాని జాగ్రత్తలో అది వుండదండీ మరి?" ఈ దెబ్బతో దాని సంగతితేలిపోవాలండి. ఆ నాడు క్యాంపులో అతనన్న మాటలు చెవుల్లో గింగురు మన్నాయి.

తను వాసెక్టమీ చేయించుకున్న తరువాత భార్యకు నెల తప్పిందని తెలిసి హత్య చేశాడన్న మాట.

ఇక పోస్ట్ మార్టమ్, పోలీసు కేసు అంతా రొటీన్.

మెల్లిగా నిట్టూర్చి, తలవంచుకుని బైటకు వచ్చాడు తన కారు వద్దకు.

డ్రైవింగ్ సీటులో కూర్చుని "ఇగ్నిషన్‌కీ" తిప్పాడు.

గుండె కలుక్కుమంది.

"అవునూ! వాసెక్టమీ చేయించుకున్న తరువాత ఆరునెలల లోపు ఇంకా పిల్లలు పుట్టే అవకాశం వుందనీ, కాబట్టి ఆరు నెలలు జాగ్రత్తగా వుండాలనీ, ఆరోజునే ఆ వ్యక్తికి సూచనలిచ్చాడతను?"


భగవాన్! ఎవరిదినేరం?

ఎవరిదీ పాపం?

O



ఆరుద్ర గళ్ళనుడికట్టు 12




చిరునామా:-

అడ్డం ఆధారాలు

1. కథ మొదలు, 4. బిడ్డను కని తల్లిని అమ్మమ్మను చేసే పిల్లకే కూతురు, 6. నూరు సెంట్ల నేల, 7. వచనానికి మాత్రమే పనికివచ్చే ఇక్షు కాండము? 9. 14 నిలువుకు వేలు విడిచిన బంధువు; చూపడానికి పనికివచ్చేది. 10. ఆనవాయితీ మామూలే, 12. ఎఫ్.ఏ.లు; బి.ఏ.లు; యం.ఏ.లు; వాడుకలో ఈ 'దొర'గారు కపబడతాడు, 15. ఆకలే ఎక్కువ కావడంలో ధైర్యం వస్తుంది, 16. ఇక్కడ డాన్సులు మాత్రమే చేస్తారా? 19. అతడిగానిమిరి, 20. బాబ్బాబు! రక్షించండి ఇది కట్టుకుని, 21. కథ చివరికి

నిలువు

1. బిగ్గరగా కేకవేయం- అనే భాష, 2. మధ్య సున్నాతో జరిగిపోయింది, మొత్తం మీద సంపాదించే, 3. రాలుగాయకు పాడువారు పుడతారు, 4. కొట్టుదురి, చంపుదురి, నరుకుదురి ఇటువంటి ఘోరములు, 5. అనర్హుడు, 8. టక్కు విరోధి, 10. కొమ్ము తిరిగిన పులకరింపు అంటే మాట్లాడటం, 11. కలహపుష్పం, 13. ఈ జలచరం వాలుతుందా? 14. ఉంగరపువేలు, 17. కంజరంలో ప్రేలుడు పదార్థముంది, 18. స్థానికుడు- బాణం కొస.



ఆరుద్ర గళ్ళనుడికట్టు-11 విజేత : పి. మైత్రీమాధుర్య, మలికిపురం.

నిబంధనలు

1 ప్రతి నెలా పూరించిన గళ్ళ నుడికట్టు మా కార్యాలయానికి 20 వ తేదికి చేరాలి.


2 సంచికలో గడిసే వాడాలి. విడికాయితాల పై గళ్ళుగీసి నింపరాదు.

3 గళ్ళ నుడిపై మీ చిరునామా రాయడం మరచకండి.

4 నుడికట్టు పంపే కవరుపై "ఆరుద్ర గళ్ళ నుడి కట్టు" అని విధిగా రాయాలి.



తాగుడు మూతలు -4



ఎమ్మియల్

'వీరవి[బాజి'ని మీరు చూసుండకపోవచ్చు.

పేరు కూడా వినుండకపోవచ్చు.

కాని ఆయన గురించి కాస్త 'ఉప్పందిస్తే'-

"వార్నీ! ఇతను మనూరాడే" అని ఇట్టే పోల్చుకోగలరు.

ఆ యొక్క మనూరాణ్ణి మాత్రం పోల్చి పట్టడానికి మాత్రం కాస్త టైం పడుతుంది. అందుకు కొందరికి జీవితకాలం కూడా చాలకపోవచ్చు. అది మన అదృష్టమ్మీద ఆధారపడి వుంటుంది.

అనగనగా ఓ 'సి' క్లాసు వూరు! సినిమా వాళ్ళ పరిభాషలో బొమ్మ ఆడక పోయినా, అరిగరిగిపోయిన కనబడని వినబడని ప్రింటు ఆడేసినా జనం పెద్దగా పట్టించుకోని వూరు.

ఆ వూళ్ళో-

అలాంటి సినిమాలాడే హాల్లో,- గేటు దగ్గర టికెట్లు చింపే ఉద్యోగం మన హీరోది!!

"అయ్యాల యిప్పటికి పదిసార్లు టిక్కెట్టు కొన్నా! పతీసారీ కీ నాయాలు చింపేత్తన్నాడు. బొమ్మ చూసేదెప్పుడు. కొంపకి చేరేదెప్పుడు." అనుకునే మనుల్ని ఇట్టే పసిగట్టేసేవాడు.

'సినిమాగాడి' బొమ్మ చూస్తాడా- హాల్లో బొమ్మలాటాడ్తాడా అన్నది కూడా వాసన పట్టి సిగ్గేలు.

హాలు గల్లిసేతు అడ్నోళ్ళు బుకింగ్ కాడే ఎందుకుంటున్నాడో- ఆడు బుకింగ్ క్లోజింగ్ చేసేసి అసలు చేసే పనేంటో- ఆడి టైమింగులు మినిట్లతో సహా చెప్పేగల్డు.

కాని, ఎవరికి చెప్పడు

టికెట్లు చింపే వుద్యోగం నించి బుకింగ్ క్లర్కుద్యోగం అక్కణ్ణించి ఆడోళ్ళ బుకింగ్‌కి ప్రమోషనూ ఆ మీస హాలు మేనేజరు గిరీకి పెరిగిపోయి.........

అయ్యా!

ప్రస్తుతం మీ వూళ్లో 'ఏ. సి' హాలు ప్రొప్రయిటరుగా వుంటున్నాడు.

వారి పేరే 'బీరవి[బాజి.'


అతని అసలు పేరేవిటో అంతుపట్టక 'బి. అర్. వి. [బాజీ' అనీ, 'బి. రవి [బాజీ' అని రకరకాలుగా ఉత్తరాలు రాలేవి. హాలు పేరు 'బీరవి[బాజీ' కావటంతో పోస్టలు శాఖకి పెద్దగా యిబ్బంది కలిగేది కాదు.


ఏ.సి. హాల్లో సినిమా ఓ.సి.గా చూసే అవకాశం కలగటంతో- అక్షరాలు అటూ యిటైనా అక్కడికే చేరేసేవారు పోస్టలువారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజి సంగతి చెప్పనే అక్కరలేదు. 'బి-జి' అనే అక్షరాలతో ఏది వినబడినా ఎంత 'బిజీ'గా వున్నా ఆ హాలుకి కనెక్షనిచ్చేసి "కలెక్షన్ బావుందా సార్" అని కుశలం కూడా అడిగేవారు.

"వినబడ్డమే తప్ప - వినబడ్డం లేదు" అనే జోకు అట్నుంచి సాధారణంగా వినిపించేది.

ఆ ముక్క చేతపుచ్చుకుని సకుటుంబ సపరివార సమేతంగా సందేశకి





ఎక్స్ఛేంజి అక్కడికే ఛేంజయేది.

పోలీసు, రెవిన్యూ, మున్సిపాలిటీ, హెల్త్ వెల్త్ శాఖలన్నీ- ఆఫీసుతో రిజిస్టరులో కన్నా హాలు దగ్గర అటెండెన్సుకే "ఐ పస్టంటే ఐ ఫస్ట"నేవి.- పై నించీ ప్యూన్ దాకా!

అదండీ! బీరవి బ్రాజీ పలుకుబడి! ఇంకా మీకు అందకపోతే- ఆయన పేరు సాగదీసి తెలుసుకుని ఆ పైన విషయంలోకి రండండండీ!

బీరు
రమ్ము
విస్కీ
బ్రాందీ
జిన్ను


కలిపినా విడివిడిగా వాడుకున్నా ఆయన మీక్కనబడతాడు. మీరే వాటిని కలిపి వాడేస్తే కళ్ళు మసగేసి వారు మీకు కనబడక పోవచ్చు.

బ్రాజీ పేరు ప్రఖ్యాతులు పెద్దమనిషి కండువా వేసుకుని ఊరి పొలిమేరలు రాష్ట్ర సరిహద్దులు దాటేసి సెంట్రల్లెవల్లోకి ఎదిగిపోయాయి.

ఆఫీసర్లంతటి వాళ్ళు ఆశ్రయిస్తున్నారు కదానీ ఊరివాళ్ళు— వూరి వాళ్ళందరూ కుల మతాతీతంగా అక్కడ చేరుతున్నారు కదాని ఆఫీసర్లు 'బ్రాజీ' చుట్టూ ముసిరేవారు.

అలాగని అతనెప్పుడూ ఎవర్నీ చిన్న చూపు చూడలేదు. తూకానికి తగిన గౌరవం ఇచ్చేవాడు. తనూ గౌరవింపబడేవాడు.

ఆద్దెకి ఇల్లు
కొనుగోలుకు స్వగృహము లేదా ప్లాటు



ఒక వ్యక్తి బదిలీ
ఓ సమ్మె నిలుపుదల
మరో వ్యాపారం మెరుగుదల
యింకో శక్తి పట్టుదల
అన్నీ బ్రాజీ దగ్గర దాఖలయ్యేవి.
గీతని బట్టి చెల్లుబాటయ్యేవి.
అతను మాత్రం హాలొదిలి గేటు దాటే వాడు కాదు.
హాలు బయట లేడిస్ వింగ్ వేపు చిన్న లాను-
పెద్ద క్రోటన్ గుబురు-
అందులో నలుగురు-
పక్కనే రెండు ఫోన్లు-
సమయానుకూలమైన సరంజామా వుండే-
ఎవరైనా బైటపడాల్సిన అవసరం ఏముంది?

"జాతకుడండీ! అందరికీ అలా సాగదు," అనేవాడో అధికారి.

"మరే! డబ్బుండగానే సరికాదు. అనుభవించటం కూడా తెలియాలి," అనేవాడు మరో లక్షాపతి.

"ఫ్రిజిడీరున్నా అయినా వాటరు ముట్టుకోడు. తను సినిమా చూడాలనుకుంటే ఏ.సి. ఆపించేసి ఒక్కడే చూస్తాడు."

"నేనూ అదే అడిగానోసారి. విలాసాల్లో పుట్టలేదు సార్ మనం. కష్టాల్లో పెరిగాం! చివరికి కాష్టం మంటల్లోనే పోతాం అనేవాడు. గొప్ప వేదాంతి, చదువుకోకపోయినా"

"చదువెందుకు సుబ్బారావ్? వేమన్న ఏం చదివాడనీ?"

ఇలాంటి వార్తలు బ్రాజీ గురించి రోజూ వినబడుతుంటాయి.

పెరుగుతున్న సంసారంతోపాటు సాంస్కృతిక, క్రీడారంగాలలో- ప్రజా సేవలో అతను పంచుకునే 'పాలు' స్టేటస్‌ని మరింత పెంచాయి.

ఆ మధ్య వృ.నా. పేర్తోపాటు తనపేరూ కళాప్రపూర్ణ కెక్కింది. "పెద్దనేతాను" అనేవారికి.

"అంతటోడు పద్దనగా లేంది మరకెందుకు మద్దినని నువ్వు పెద్దనుంటావు" అనేది జవాబు.

తేలు కుట్టిన దొంగ మాట్లాడ్డు!

గత రెండేళ్ళుగా బ్రాజీ పేరు హైదరాబాదులో, ఢిల్లీలో తెగమోగిపోయింది.

పార్టీ టికెట్లు కొనిపించటంలో అతనికి ప్రముఖ పాత్ర ఉంది- ట!'

"సమ్మొచ్చా" అన్నాడు ఆశగా- ఓ ఎనభయ్యేళ్ళ వృద్ధ నాయకుడు.

"వొట్టు! పని కాకపోతే పైయోళ్ళు తీసుకున్న పాతికేలూ పొట్లం కట్టించి తెప్పించేస్తాట్ట మొన్న లోకసభెన్నికలకదే జరిగింది" అన్నాడో యువ కిపుడు.

"యువతరం అలా రావాలండీ పాలిటిక్సులోకి" అన్నాడు వృ.నా.- అంటూనే ఎవుడి కంటికి తెలీకుండా లక్ష రూపాయలు బ్రా.జి కిచ్చాడు.

"ముందు పార్టీలో చేర్పుకోటానికి డెబ్బయి అయిదు. టికెట్టుకి పాతిక" అని లెక్క చెప్పాడు బ్రాజీ.

ఫిరాయింపుదారుల జాబితాలో వస్తున్న వృ.నా. అదే పదివేలు అనుకున్నాడు.

అసెంబ్లీ ఎన్నికలకి చివరాకరి లిస్టు అర్థరాత్రి కొచ్చేసింది, అందులోనూ పేరు కనబడక కళ్ళజోడు పవరు పెంచిన వృ.నా. దిగాలుపడ్డాడు.

పేరే కాదు-

పైకి పంపిన పొట్లం కూడా దిగి రాలేదు.

మధ్యంతర ఎన్నికలు రాకపోతాయా అనుకున్నాడు వృ.నా.-

గుండె గొంతుకలో కొట్లాడుతుండగా!

లేడీస్ వింగ్ పక్క చిన్న లాను.

పెద్ద క్రోటన్ గుబురు.

అందులో నలుగురు.

నాలుగొందల చెవులు

ఎన్నికల శీతాతపంలో కూడా ఏ మాటా లొంక్కుండా మినీ ఏ.సి. థియేటరుకి పునాది త్రవ్వించాడు 'బ్రా.జి'.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11, Chikkadapalli, Hyd-20, & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.



JYOTI APR.85 Regd No: H/573.

